A-000344

Vol. II

Book No. (1)

17th March, 1982

(Wednesday)

26 Phalgun, 1903 S. E.

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Business of the House.	1
2.	Oral answers to questions.	2
3.	Condolence Motion at the demise of Dr. G. S. Melkote, former M.L.A.	39
4.	Announcement Re : (1) Pannel of Chairman (2) Members of the B.A.C.	39
5.	Statement by the Chief Minister re : Various cases of Land grabbing by Sri Ibrahim Khan and his associates.	40
6.	Papers laid on the Table.	50
7.	Statutory Resolution.	51
8.	Govt. Bill : The A. P. Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1982.	51

Printed and Published by the Director of Printing Government of Andhra Pradesh at Mamatha Printers, Hyderabad.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : ...

Deputy Speaker : ... Sri A Eswara Reddy

Panel of Chairmen : ... 1. Smt. D. Indira
2. Sri Shivrao Shetkar
3. Sri C. N. Reddy
4. Sri K. Govind Rao
5. Sri V. Sobhanadreeswara Rao
6 Sri B.R. Doraswamy Naidu

Secretary : ... Sri E. Sadasiva Reddy

Joint Secretary : ... Sri D. L. Narasimham

Deputy Secretary : ... Sri M. Ramanadha Sastry

Assistant Secretaries : .. 1. Sri S. Purnananda Sastry
2. Sri Md. Ghouse Khan
3. Sri M. Viswanatham
4. Sri J.V. Ramana Murthy
5. Sri P. Bashaiah
6. Sri A.V.G. Krishna Murthy
7. Sri M.V. Hanumantha Rao
8. Sri K. Seshaiah
9. N. Pattabhirama Rao

Chief Reporter : ... Sri Habeeb Abdul Rahman

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : ...

Deputy Speaker : ... Sri A Eswara Reddy

Panel of Chairmen : ... 1. Smt. D. Indira
2. Sri Shivrao Shetkar
3. Sri C. N. Reddy
4. Sri K. Govind Rao
5. Sri V. Sobhanadreeswara Rao
6. Sri B.R. Doraswamy Naidu

Secretary : ... Sri E. Sadasiva Reddy

Joint Secretary : ... Sri D. L. Narasimham

Deputy Secretary : ... Sri M. Ramanadha Sastry

Assistant Secretaries : .. 1. Sri S. Purnananda Sastry
2. Sri Md. Ghouse Khan
3. Sri M. Viswanatham
4. Sri J.V. Ramana Murthy
5. Sri P. Bashaiah
6. Sri A.V.G. Krishna Murthy
7. Sri M.V. Hanumantha Rao
8. Sri K. Seshaiah
9. N. Pattabhirama Rao

Chief Reporter : ... Sri Habeeb Abdur Rahman

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
PRINCIPAL OFFICERS

Speaker :	...	
Deputy Speaker :	...	Sri A. Eswara Reddy
Panel of Chairmen :	...	1. Smt. D. Indira
		2. Sri Shivrao Shetkar
		3. Sri C. N. Reddy
		4. Sri K. Govind Rao
		5. Sri V. Sobhanadreeswara Rao
		6. Sri B.R. Doraswamy Naidu
Secretary i	...	Sri E. Sadasiva Reddy
Joint Secretary :	...	Sri D. L. Narasimham
Deputy Secretary :	...	Sri M. Ramanadha Sastry
Assistant Secretaries :	..	1. Sri S. Purnananda Sastry
		2. Sri Md. Ghouse Khan
		3. Sri M. Viswanatham
		4. Sri J.V. Ramana Murthy
		5. Sri P. Bashaiah
		6. Sri A.V.G. Krishna Murthy
		7. Sri M.V. Hanumantha Rao
		8. Sri K. Seshaiah
		9. N. Pattabhirama Rao
Chief Reporter :	...	Sri Habeeb Abdul Rahman

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	...	
Deputy Speaker :	...	Sri A. Eswara Reddy
Panel of Chairmen :	..	1. Smt. D. Indira
		2. Sri. Shivrao Shetkar
		3. Sri. C. N. Reddy
		4. Sri K. Govind Rao
		5. Sri V. Sobhanadreeswara Rao
		6. Sri B. R. Doraswamy Naidu.
Secretary :	...	Sri E. Sadasiva Reddy
Joint Secretary :	...	Sri D. L. Narasimham
Deputy Secretary :	...	Sri M. Ramanadha Sastry
Assistant Secretaries :	...	1. Sri S. Purnananda Sastry
		2. Sri Md. Ghouse Khan
		3. Sri M. Viswanatham
		4. Sri J. V. Ramana Murthy
		5. Sri P. Bashaiah
		6. Sri A. V. G. Krishna Murthy
		7. Sri M. V. Hanumantha Rao
		8. Sri K. Seshaiah
		9. Sri N. Pattabhirama Rao
Chief Reporter :	...	Sri Habeeb Abdur Rahman

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

(9)

Speaker : ...

Deputy Speaker : ... Sri A. Eswara Reddy

Panel of Chairmen : ... 1. Smt. D. Indira

2. Sri Shivrao Shetkar

3. Sri C. N. Reddy

4. Sri K. Govind Rao

5. Sri V. Sobhanadreeswara Rao

6 Sri B.R. Doraswamy Naidu

Secretary : ... Sri E. Sadasiva Reddy

Joint Secretary : ... Sri D. L. Narasimham

Deputy Secretary : ... Sri M. Ramanadha Sastry

Assistant Secretaries : .. 1. Sri S. Purnananda Sastry

2. Sri Md. Ghouse Khan

3. Sri M. Viswanatham

4. Sri J.V. Ramana Murthy

5. Sri P. Bashaiah

6. Sri A.V.G. Krishna Murthy

7. Sri M.V. Hanumantha Rao

8. Sri K. Seshaiah

9. N. Pattabhirama Rao

Chief Reporter : ... Sri Habeeb Abdul Rahman

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : ...

Deputy Speaker : ... Sri A. Eswara Reddy

Panel of Chairmen : ... 1. Smt. D. Indira
2. Sri Shivrao Shetkar
3. Sri C. N. Reddy
4. Sri K. Govind Rao
5. Sri V. Sobhanadreeswara Rao
6. Sri B.R. Doraswamy Naidu

Secretary : ... Sri E. Sadasiva Reddy

Joint Secretary : ... Sri D. L. Narasimham

Deputy Secretary : ... Sri M. Ramanadha Sastry

Assistant Secretaries : .. 1. Sri S. Purnananda Sastry
2. Sri Md. Ghouse Khan
3. Sri M. Viswanatham
4. Sri J.V. Ramana Murthy
5. Sri P. Bashaiah
6. Sri A. V. G. Krishna Murthy
7. Sri M. V. Hanumantha Rao
8. Sri K. Seshaiah
9. N. Pattabhirama Rao

Chief Reporter : ... Sri Habeeb Abdul Rahman

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

First Day of the Eleventh Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Wednesday, the 17th March 1982.
The House met at Four of the Clock, in the evening.
(Mr. Deputy Speaker in the Chair)

BUSINESS OF THE HOUSE

శ్రీ జె. చంద్రమౌళి :- ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్. సర్. నూతన మంత్రి వర్గం ఫార్మ్ అయినప్పుడు ఇన్విటేషన్స్ అన్ని పార్టీల వారికి పంపించారా, లేక కాంగ్రెసు పార్టీ వారికి మాత్రమే పంపించారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్రశ్నలు అయిన తరువాత ఆ విషయం తీసుకుందాము.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- అధ్యక్షా, మనపద్ధ ఒక సాంప్రదాయం వుంది. కొత్త చీఫ్ మినిస్టర్ రాంగానే, పాత చీఫ్ మినిస్టర్ గారు ఏ కారణాల వలన రాజీనామా చేశారో హౌస్‌కు చెప్పాలి. ఎటువంటి పరిస్థితులలో, ఏ కారణాల వలన పాత ముఖ్య మంత్రి రాజీనామా చేశారో దేశానికి తెలియాలి. మాకు ఆ విషయం తెలియదు. కొత్త సభానాయకులు సెంచిస్తే బాగుంటుంది అది పార్లమెంటరి ట్రెడిషన్.

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి :- అన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ఈ సభకు నాయకుడు ఎవరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- సభానాయకుడు, మంత్రి మదన్‌మోహన్ గారు.

శ్రీ పి. సుందరయ్య :- గెజిట్ నోటిఫికేషన్ వుందా? ఏ మంత్రి, ఏ శాఖ అన్నది కూడా గెజిట్ నోటిఫికేషన్ అయిందా, లేక సొంత వ్యవహారంగా చేస్తున్నారా?

Mr. Deputy Speaker : The bulletin is issued.

Sri S. Jaipal Reddy : Before the bulletin is issued it cannot be notified to the House. That is my point - whether the special bulletin has been issued; if it has not been issued, it cannot be notified to the House and the House cannot function without a Leader.

శ్రీ గౌతు లచ్చన్న :- ఈ పరిస్థితులలో మీరు ఫ్లోర్‌లో లీడర్ ఆఫ్ ది హౌస్ డిజిగ్నేట్ అని డిక్లేర్ చెయ్యవచ్చనుకుంటాను.

☆ Anastersk before the name indicates confirmation by the Member.

Sri S. Jaipal Reddy : You may declare but the House cannot function with a designate

Mr. Deputy Speaker : With the agenda the bulletin was issued yesterday.

శ్రీ పూల సుబ్బయ్య :- అధ్యక్షా, ఈ విషయం ముందు ఎక్స్‌ప్లార్డినరి గెజిట్ నోటిఫికేషన్ జరగాలి, ఆ తరువాత అసెంబ్లీ ముందుకు రావాలి. అప్పుడు ఎవరు సభానాయకుడు ఎవరు మంత్రి, ఎవరిది ఏ శాఖ అనేది స్పష్టంగా తెలుస్తుంది. అటు వంటి ప్రొడిషన్‌ను విడనాడి, మీరు నాయకుడెవరో, మంత్రి ఎవరో, ఎవరిది ఏ శాఖో తెలియజెయ్యకుండా సదపడం సరి కాదు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- నిన్న బులిటెన్‌తో ఇవ్వడం జరిగింది...

శ్రీ పూల సుబ్బయ్య :- హౌస్‌కు తెలియజెయ్యాలి, కనీసం టేబుల్ పైన ఐనా పెట్టాలి.

శ్రీ పి. సుందరయ్య :- మీకు వచ్చిన నోటిఫికేషన్ చదవండి.

Mr. Dy. Speaker : Yesterday, the bulletin was issued like this: "Members are hereby informed that Sri Madan Mohan, Minister for Health, Medical and Law has been nominated by the Chief Minister as the Leader of the Andhra Pradesh Legislative Assembly.

శ్రీ పూల సుబ్బయ్య :- ఆ తరువాత మంత్రుల పోర్టిపోలియోస్ విషయం...

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- అది తరువాత వస్తుంది.

శ్రీ పి. సుందరయ్య :- నిన్న మీరు సంతకం పెట్టామంటున్నారు...

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- లీడర్ ఆఫ్ది హౌస్ విషయంలో సంతకం పెట్టా నన్నాను...

శ్రీ గొతు లచ్చన్న :- మీ సంతకం అయిపోతే, దానిని గెజిట్ నోటిఫికేషన్‌గా భావించవచ్చా?

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :- కొశ్చన్ అవర్ తరువాత...

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- ఇది చాలా ముఖ్యమైన విషయం, సభా ప్రారంభంలోనే తెలియజెయ్యాలి.

Mr. Dy. Speaker : I will ask the Leader of the House to make a statement

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- మాకు అందజేసిన సభాకార్యక్రమం కాపీ మన శాసనసభ కార్యదర్శి పేరిట- యిచ్చిన దానిలో- ఇన్‌ఫర్‌మేషన్ యిప్పుడే మాకు యిచ్చారు. ఇది ప్రాపర్‌గా గెజిట్ నోటిఫికేషన్ అయిన్నట్లా, కానట్లా? అటు వంటి అవసరం వుందా, లేదా? ఐతే, గెజిట్ నోటిఫికేషన్ ఎప్పుడిచ్చారు?

శ్రీ పి. సుందరయ్య :- మాకు గవర్నర్ నుంచి హౌస్‌ను సమన్ చేస్తున్నట్లు నోటీసు వచ్చింది. మన హౌస్‌లో కొత్త మంత్రివర్గం గురించి, లీడర్ ఆఫ్ ది హౌస్ గురించి ప్రొపర్‌గా తెలియజేయవలసి వుందిగదా. గెజిట్ నోటిఫికేషన్ జరగాలిగదా. అదేమీ లేకుండా, ఇదేదో వారి గృహ సమస్యలాగా చేసుకుంటే యింక శాసనసభ ఏమిటి? ప్రభుత్వమేమిటి? అది మీకు నిన్న యిచ్చారు అంటున్నారు. అది నిన్న మీకు ఎవరి సంతకంతో వచ్చింది? ఎవరైనా సెక్రటరీ సంతకం చేశారా?

Are you going to act without any gazette notification?

Mr. Dy Speaker : Rule position is like this. Leader of the House means- the Chief Minister if he is a Member of the House or a Minister who is a Member of the House and is nominated by the Chief Minister to function as the Leader of the House.

శ్రీ పి. సుందరయ్య :- అది ఇంటిమేట్‌చెయ్యాలా, అక్కర్లేదా, గెజిట్ నోటిఫికేషన్ వుండాలా, అక్కర్లేదా? అది మీకు ఆ విధంగా తెలియజేస్తే, శాసనసభ కార్యదర్శి ద్వారా మీరు మాకు తెలియజెయ్యాలి. అదేమీ లేకుండా మీరు రండి, మేమేదో చేసుకుంటాం అనే ధోరణి సరి కాదు, నోటిఫికేషన్ మాకు ఎందుకు పంపించ లేదు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నిన్న మదనమోహన్ గారిని ఎప్పాయింట్ చేసినట్లుగా నాకు తెలియజేశారు.

శ్రీ పి. సుందరయ్య :- మేము పత్రికలలో చదివిన ప్రకారం- ఫిబ్రవరి 25వ తేదీ ఉదయం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత యిన్ని రోజులు జరిగినా తెలియజెయ్యలేదు. రాత్రికి రాత్రే మంత్రివర్గం ఏర్పడింది, తెల్లారి మేము శాసనసభ సమావేశాన్ని పిలిచాము, మైము లేదు అంటే అది వేరు కాని, 25 ఫిబ్రవరి ప్రమాణస్వీకారం చేశారు, ఇవాళ మార్చి 17. ఇప్పటి వరకు ప్రొపర్‌గా తెలియజెయ్యలేదంటే- శాసనసభ అంటే ఏమైనా గౌరవం వుందా, నిన్న మీకు తెలియజేశారంటే, స్పీకర్ గారంటే ఏమైనా గౌరవం వుందని అనుకోవాలా? తమ యిష్టం వచ్చినట్లుగా చేసుకోవచ్చు అనుకుంటున్నట్లుగా వుంది తప్ప మరేమీ కాదు. స్పీకర్ అంటేనే గౌరవం లేకపోతే, యింక శాసనసభపై వారికేమి గౌరవం వుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- చీఫ్ మినిస్టర్ గారు వస్తారు, గవర్నమెంటు తరపున ఆ విషయాలు వారు తెలియజేస్తారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- వారు వచ్చి చెప్పేవరకు హౌస్ ఎట్లా ఫంక్షన్ అవుతుంది? నేను యింకో విషయం కూడా తమ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంటుందన్నాను. రాజ్యాంగానికి విరుద్ధంగా చీఫ్ మినిస్టర్‌ను నామినేట్ చెయ్యడం జరిగింది. శాసనసభలోని సభ్యుడినే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది రాజ్యాంగంలో వివరించిన విషయం. 84 సంవత్సరాల క్రెడిషన్‌ను కూడా త్రోసిపుచ్చి చెయ్యడం జరిగింది.

Mr. Dy. Speaker : You are putting some other issue.

Sri P. Janardana Reddy : This is most fundamental issue where you have trampled upon the Constitution.

అసెంబ్లీ సాంప్రదాయాలను, రాజ్యాంగాన్ని కూడా ఖాతరు చెయ్యకుండా చీఫ్ మినిస్టర్‌ను నామినేట్ చెయ్యడం సబబైన విషయం కాదు. అలాగే, ఇప్పుడు లీడర్ ఆఫ్ ది హౌస్ విషయం తేల్చకుండా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- నేనీ చర్చను ఎలవ్ చెయ్యడం లేదు, మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని ఇవన్నీ డిస్కస్ చేస్తే ఎట్లా?

శ్రీ పి. జనార్దనరెడ్డి :- రాజ్యాంగానికి విరుద్ధంగా జరిగిందనే పాయింట్ నేను చెబుతున్నాను.

4-10 p. m.

శ్రీ బి. రామారావు :- విధాన సభ కార్యక్రమ నిర్వహణ నియమావళి ప్రకారం రెండవ పేజీలో ఏమని ఉందంటే- సభా నాయకుడు అనగా ముఖ్య మంత్రి ఆ సభ సభ్యుడైన యెడల, అయన సభా నాయకునిగా వ్యవహరించుటకు ముఖ్య మంత్రిచే నిర్దేశించబడిన మంత్రి అని అర్థం. దీనిపై పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎక్కడ ఉందిా

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఇప్పుడే నేను అదే చదివాను.

మూడవ ప్రశ్న :- రివెన్యూ శాఖా మంత్రి :-

(రివెన్యూ శాఖా మంత్రి తమ స్థానంలో నిలిచారు)

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి :- ఒకటి రెండు ప్రశ్నలు ఏమైనాయిా మూడవ ప్రశ్నకు ఎందుకు వెళ్ళారుా

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- భూటాను రాజు గారికి వీడ్కోలు చెప్పడానికి విమానమో హెలికాప్టరో ఇంకా రాలేదని ముఖ్య మంత్రి గారు కొద్ది సేపట్లో వస్తారని నాకు తెలియ చేసారు. ఈ లోపల మూడవ ప్రశ్నకు వెళ్దాం. ఇందులో ఏమి ఉందిా He is on the way.

Sri S. Jaipal Reddy : Has the Chief Minister sought the permission of the Speaker to come late to the House.

Mr. Deputy Speaker : This is an eventuality and I was informed in the House that the Chief Minister is coming 10 minutes late or some thing like that and I am going to the other question. You must also show some accommodation. Now the Minister for Revenue will answer.

ASSIGNMENT OF LANDS IN KARIMNAGAR TOWN AS PER THE DIRECTIONS OF DIST. COLLECTOR

3—

☆8899-(Y)-Q—SarvasriP.Rajam(Narella-sc)and C.N. Reddy:- Will the Minister for Revenue be pleased to state :

(a) whether the Collector is competent to pass orders directing the Joint Collector and other subordinate Revenue Officers to assign Government land to certain persons or institutions :

(b) the extent of the land assigned to various persons or institutions under the orders of the Collector in Karimnagar Town and its surrounding villages along with the names of assignees, and the extent granted ;

(c) the value of the land per hectare in Karimnagar town and in the surrounding villages ; and

(d) the value of such land assessed by the Revenue authorities ?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్దన రెడ్డి) :-

(ఎ) కలెక్టర్‌కు ఉభయ సామాన్యమైన అధికార పరిధి వుంటుంది. అందు వలన జాయింటు కలెక్టరుతో సహా రెవిన్యూ సబార్డినేటు అధికార్లందరి అధికారాలను ఆయన వినియోగించవచ్చును.

(బి) వివరణ సభా సమక్షంలో వుంచడమైంది.

(సి) భూమి విలువ ప్రాంత ప్రాంతానికి మారుతూ వుంటుంది. స్థలం వున్న స్థానంపైనా దాని ప్రయోజనాలపైనా అది ఆధారపడి వుంటుంది.

(డి) నిర్ధారించి వసూలు చేసిన భూమి విలువను తెలిపే వివరణ సభా సమక్షంలో వుంచడమైంది.

Statement placed on the Table of the House with reference to answer to clause (b) of L.A.Q. No. 8899-Y.

Sl. No.	Name of the Institution / Organisation/Society	Sy. No.	Area Allotted	Market value collected	Remarks
1	2	3	4	5	6
1.	Vaninikatam School	1119	1-20	Rs.2000/- P. A.	Sanctioned vide CLR's Specials Lr. No. B4/2699/80, dt. 23.9.80.
2.	Government High School Dhangarwadi.	1119	1-20	—	Transferred to Education Department Proc.No.B2/4051/68, dt. 4.9.70.
3.	House Sites to old encroachers regularised.	1119	13-09	Rs.200/- P.G.	Old encroachment of (25) S.Cs., 5 S.Ts. 94 B.Cs. and 23 others have been regularised by issuing house site pattas, vide Collector Procs. No.B5/9724/79, dt.29.10.79.
4.	D.I.G. Office building and quarters	973	4-20	—	Transfer not effected.
5.	House sites to old encroachers	973	6-02	Rs. 50/- P.G	Sanctioned vide Collectorate Procs. No. B5/10755/79, dt. 29-10-79. Old encroachments of (10) S.Cs., (79) B.Cs. and (7) Others have been regularised by issuing house site pattas.
6.	House sites to S.Cs. & B.Cs.	969 K.K.	5-25	Rs. 50/- P.G.	Sanctioned vide Collectorate Proc. No.B5/3568/80, dt. 11.4.80. The house site pattas to (42) S.Cs., and 24 B.Cs. have been issued
7.	House sites to Class IV Employees	982	7-20	—	Collector Proc. No. B2/6841/69, dt. 16.10.70.

1	2	3	4	5	6
8.	House sites to Ex-Service-men	982	4-12	—	—
9.	House sites to S.Cs. & B.Cs.	982	4-06	Rs. 50/- P.G	Sanctioned vide Collectorate Procs. No. B5/10846/79. The house site pattas to 18 S.Cs., 5 S.Ts 32 B.Cs. and 70 others B.Cs have been distributed.
10.	House sites to S.Cs., B.Cs. and others	1399 & 1423	2-37	Rs. 100/- P.G.	The Government have accorded sanction for conversion of land measuring 2-16 acres through G.O.Ms.No.2933, dt. 4.7.80. The house site pattas to 40 S.Cs., and 36 B.Cs. have been distributed.
11.	Government Hostel for S.Cs	1078	1-00	—	Sanctioned vide Collr. Proc.No. B8/5021/75, dt. 14.10.77.
12.	Indian Medical Association	1078	0-04¼	Rs. 150/- P.G.	Sanctioned vide Collr. Proc.No.B5/11561/78, dt. 29.10.79.
13.	House sites to journalists and others	1078	1-16	Rs. 120/- P.G.	Sanctioned vide Collr. Proc. No B5/3396/79.
14.	Harijans Grave Yard	53	5-20	—	Sanctioned vide Collr. Proc. No.B5/1947/81, dt. 9.3.81.
15.	Writers Association	53	0-05	Rs. 195/- P.G.	Sanctioned vide Collr. Proc. No.B5/9811/79, dt. 29.10.79.
16.	Sardswatha Jyothi Mitra Mandali	53	0-09	Rs. 195/- P.G.	Sanctioned vide Collr. Proc. No. B5/11562/78, dt. 10.12.79.
17.	Freedom Fighters Association	53	0-05	Rs. 195/- P.G.	Sanctioned vide Collr. Proc. No.B5/9812/79, dt. 31.10.79.

1	2	3	4	5	6
18.	Tribal Shopping Centre	53	0-10	—	Transfer not effected.
19	A.P.P.O's Association	53	0-05	—	Patta not issued.
20.	Dr. Ambedkar Club	53	0-06	Rs. 50/- P.G.	Sanctioned vide Collr. Proc. No.B5/ 1355/78, dt. 31.10.79.
21.	Kamala K.G. & Primary School	542	1-00	Rs. 1000/- P.A.	Provisional patta certificate has been issued.
22.	Survey and Land Records Staff Co-operative Housing Society	542	8-00	Rs. 1000/- P A.	-do-
23.	Venus English Medium School	542	1-00	Rs. 1000/- P A	-do-
24.	Anand Marga School	542	0-30	Rs. 1000/- P.A.	-do-
25.	Vedic Vidyalaya	542	0-10	Rs. 1000/- P.A.	-do-
26.	Akhila Brahmana Sangaham	542	0-24	Rs. 1000/- P.A.	-do-
27.	Little Flower School	542	1-00	Rs. 1000/- P.A.	-do-
28.	Bharatiya Vidya Bhavan	542	1-00	Rs. 1000/- P.A.	-do-
29.	Thyaga Raja Lalitha Kala Parishad	1104	0-08	Rs. 60,000/- P.A.	Sanctioned vide Collr. Proc. No.B5/ 9810/79,dt. 28.1.1980 (G.O.Ms.No. 1467, dt. 5.12.79).
30.	Revenue Club	1104	2-00	Rs. 1000/- P.A.	Sanctioned vide Collr. Proc.No. B5/ 11766/80, dt. 29.12.80.
31.	Excise Club	1104	0-15	Rs. 1000/- P.A.	Sanctioned vide Collr. Proc. No. B5/ 11066/80, dt. 29.12.1980.
32.	Income Tax Office	1104	1-00	Rs. 60,000/- P.A.	Sanctioned vide Collr. Proc. No.B5/ 7241/81, dt. 14.8.81.
33.	L I.C. Building	1104	1-00	Rs. 60,000/- P.A.	Sanctioned vide.Collr. Proc. No.B5/ 7224/81. dt. 15.8.81.
34.	A.P. State Financial Corporation	1104	1-00	Rs. 60,000/- P.A.	Provisional Patta Certificate has been issued.

1	2	3	4	5	6
35.	Telephone Exchange building	1104	3-00	Rs. 60,000/- P.A.	Provisional Patta Certificate has been issued.
36.	Millers Association	1104	0-21	Rs. 60,000/- P.A.	Sanctioned vide Collr. Proc No.B5/ 1837/81, dt. 22.7.81 and provisional patta certificate has been issued.
37.	Ramanand Thirtha	1104	1-00	Free of cost	Provisional patta certificate issued.
38.	T.N.G.O's Co-operative House building society	918	14-23	Rs. 1000/- P.A.	Sanctioned vide Collr. Proc. No.B5/ 1329/81, dt 30.6.81.
39.	Revenue Employees Co-operative housing society	1026	11-02	Rs. 1000/- P.A.	Sanctioned vide Collr. Proc. No.B5/ 1330/81, dt.
40.	Dist. Youth Co-ordinate office	1137	1-04	Rs.	Sanctioned vide Collr. Proc. No.B8/ 3022/79, dt. 8.4.79.
41.	Indian Red Cross Society	1137	0-39	Rs. 400/- P A.	Sanctioned vide Collr. Ref. No B8/ 1282/79, dt. 8 4,79.
42.	V.D.O's Co-operative housing Society.	1345	1-01	Rs. 12,000/- P.A.	Sanctioned vide Collr. Proc. No B5/ 1342/81, dt. 14.8.1981.
43.	Navodaya and Film Society	1321	1-11	Rs. 1,000/- P.A.	Provisional patta certificate issued.
44.	Srinivas School	162	0-12	Rs. 1,000/- P.A.	-do-
45.	Dhobi ghat	1017	0-20	Rs. 75/- P.G.	-do-
46.	Dr. Kishan Rao	1017	0-08	Rs. 75/- P.G.	-do-
47.	House sites to Harijans and Weaker Sections	1017	2-29	Rs. 75/- P.G.	Patta certificate issued
48.	T.N.G.O's Co-operative Housing Society	415	16-21	Rs. 1,000/- P.A.	Sanctioned vide Collectorate Proc. No. B5/1329/81, dt. 3.9.1981.
49.	Irrigation Diploma Engineers Association	415	0-05	Rs. 25/- P.G.	Provisional patta certificate has been issued.
50.	Vilas Chawadi	415	0-05	Rs. 25/- P.G.	-do-
51.	Ramalayam Temple	415	0-09	Rs. 25/- P.G.	-do-
52.	Central Primary School	415	0-20	Rs. 25/- P.G.	-do-

1	2	3	4	5	6
53.	Old encroachment (house site)	415	1-04	—	Old encroachment has been regularised.
54.	House Sites (New) to Harijans	415	0-04	—	Patta certificate issued to Sri. G. Narasaiah and Pochaiah who belongs to Harijan community.
55.	Assembly Prayer Hall	1284	0-07	Rs. 140/- P.G.	Proposals submitted.
56.	Radha Swamy Satsang Beas	1284	0-07	Rs. 140/- P.G.	Provisional patta certificate has been issued.
57.	House sites to S.Cs., B.Cs. and others	1284	0-19	Rs.	Patta certificates have been issued.
58.	Devikishan Co-operative housing society	1263	1-13	Rs. 40,000/- P.A.	Sanctioned vide Collr. Proc. No.B5/ 10754/79, dt. 1.10.1980.
59.	Ramalayam	1481	0-18	Rs.	Provisional patta certificate issued.
60.	Sanskrit Patasala	1482	2-05	Rs. 10,000/- P.A.	Sanctioned vide Collr. Proc. No.B5/ 6888/81, dt. 7.7.1981.
61.	Veeranjaneya Temple	970	1-04	Rs. 1,000/- P.A.	Provisional patta certificate issued.
			REKURTHI VILLAGE		
62.	Loyala College	107	25-34	Rs. 1,000/- P.A.	Sanctioned vide Collr. Proc. No.B5/ 5166/81, dt. 30.6.1981 and G.O.Ms. No. 23, dt. 6.1.82.
63.	Survey and Land Records Class IV Employees	164	2-00	Rs. 4,000/- P.A.	Patta certificates issued on payment of market value.
64.	House site to S.Cs & B.Cs	122 & 123	18-00	Rs. free of cost	Patta certificate have been issued.
			SITARAMPOOR VILLAGE		
65.	Gouda Welfare Association	26	1-00	Rs. 1,000/- P.A.	Provisional patta certificate has been issued.

1	2	3	4	5	6
66.	Padmakala Niketan	26	0-10	Rs. 1,000/- P.A.	Provisional patta certificate has been issued.
67.	Banker's Club	26	0-30	Rs. 1,000/- P.A.	-do-
68.	Padmasali Hostel	46	1-19	Rs. 1,000/- P.A.	Provisional patta certificate has been issued.
69.	S.Cs., B.Cs., Housing Cell	46	0-30	—	-do-
70.	S.Ts Hostel	46	0-10	—	-do-
			LAXMIPOOR VILLAGE		
71.	House sites to Karimnagar Rickshaw pullers	42	8-14	—	House site pattas to (52) Rickshaw pullers have been issued on free of cost.
72.	Class IV Employees	42		Rs. 1,000/- P.A	House site pattas to (125) class IVth employees have been issued on market value.
73.	House sites to Harijans of Yaswada, Cherlapur and Hasapur villages	133	15-00	—	House sites patta has been issued to (212) Harijans and other weaker sections, whose houses were submerged in L.M.D. Reservoir.
			BOMMAKAL VILLAGE		
74.	T.N.G.O's House Building Society.	96	20-00	Rs. 1,000/- P.A.	Provisional certificate has been issued.
75.	Advocates co-operative house building society	96	10-00	Rs. 1,000/- P.A.	-do-
76.	Dist. Teachers Co-op. housing Society.	96	8-00	Rs. 1,000/- P.A.	-do-
77.	Women Teachers Co-op. housing society.	96	5-00	Rs. 1,000/- P.A.	Provisional certificate has been issued.

1	2	3	4	5	6
78.	Arshia Model School	96	0-20	Rs. 1,000/- P.A.	Provisional certi icate has been issued.
79.	Holy Angles	96	0-20	Rs. 1,000/- P.A.	-do-
80.	Everest K.G. and Primary School	96	0-20	Rs. 1,000/- P.A.	-do-
81.	Venus I.T.I.	96	0-10	Rs. 1,000/- P.A.	-do-
82.	Nature Cure Health Centre	99	4-09	Rs. 1,000/- P.A.	Sanctioned vide G.10. Ms. No. 869, dt. 3.7.79.
			KARIMNAGAR		
83.	A.P. Industrial Infraustructure Corporation	622	17-01	Rs. 4,000/- P.A	Sanctioned vide G.O. Ms. No, 871, dt. 3.7.79.
			AREPALLI		
84.	Carpenter's Co-operative housing society, Karimnagar.	120	5-00	Rs. 500/- P.A.	Sanctioned by the C L.R. vide Ref. No. C.P.Mis.No. 607/79, dt.26.9.79 (Collr Proc. No. B5/10756/79, dt. 4.11.79).

శ్రీ డి. చిన మల్లయ్య :- ఈ సందర్భములో ఒక విషయం చెప్పవలసి ఉంది. కరీంనగర్‌లో 200 మంది బిసిలకు పట్టా సర్టిఫికేట్లు ఇచ్చి తిరిగి వాటిని రద్దు చేసి వేరే పేరుతో కేటాయించడం జరిగిందా ? ఆ బిసిలకు వేరే చోటనైనా ఇవ్వక పోవడానికి కారణం ఏమిటి ?.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- ప్రశ్నకు సంబంధం లేదు. కాని వారు నాకు వివరాలు ఇస్తే ఇంక్వైరీ చేయిస్తాను.

UNAUTHORISED OCCUPATION OF GOVT. LAND AT ANAKAPALLI BY CERTAIN RICH PERSONS

4-

7821-Q-Sri K. Govinda Rao (Anakapalli) :-Will the Minister for Revenue be pleased to state :

(a) whether an extent of 2 acres of Government land comprised in T. S. No. 813 at Anakapalli, Visakhapatnam district has been unauthorisedly occupied by certain rich persons;

(b) if so, whether they have been evicted ; and

(c) if not, the reasons therefor ?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- (ఎ) అనకాపల్లి పట్టణంలోని టి.ఎన్. నెం. 813లో వున్న ఎక॥ 1-76 సెంట్లులోను శ్రీ డి. వి. పటేల్ 0.49 సెంట్లు, శ్రీ తకసి కన్నారావు 0.11 సెంట్లు భూమిని మాత్రమే ఆక్రమించారు. ఈ భూమి 'ఆనంపురం ఠాణా ఆఫీసు' అను పోరంబోకుగా రిజిస్టరయింది.

(బి) లేదండీ. 1905, భూమి ఆక్రమణ చట్టం క్రింద అనకాపల్లి తహసీల్దారు ప్రొసీడింగులను ఆరంభించినపుడు, ఆక్రమణదారులు ఆ భూమి తమ పట్టా భూమి అని క్లెయిము చేస్తూ విశాఖపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారికి అప్పీలుచేశారు. విశాఖపట్నం ఆర్.డి.ఓ. విచారణ చేసిన తరువాత, ఆ భూమి పోరంబోకని ప్రభుత్వాధీనంలో వుందని కనుగొని వారి అప్పీలును త్రోసిపుచ్చారు. విశాఖపట్నం ఆర్.డి.ఓ. ఉత్తరువులపై ఇద్దరు ఆక్రమణదార్లు హైకోర్టులో రిట్ అర్జీలు దాఖలు చేసి, ఆ రిట్ అర్జీ పరిష్కారమయ్యే వరకు స్టే ఉత్తరువులు పొందారు.

(సి) హైకోర్టు స్టే ఉత్తరువుల దృష్ట్యా, ఆ ఇద్దరు ఆక్రమణదార్లను ఆ భూమి నుండి తొలగించడానికి వీలులేకపోయింది. రిట్ అర్జీలు ఇంకను హైకోర్టులో పెండింగు ఉన్నాయి.

శ్రీ కె. గోవింద రావు :- రివెన్యూ శాఖామాత్యులు సమాధానం చెబుతూ మొత్తము ఎక్స్‌టెంట్ కాకుండా కొంత మాత్రమే ఆక్రమించుకున్నట్లు చెప్పారు. మిగతాది కూడా ఆక్రమించుకోవాలనా? ఆది అట్లా ఉండగా, ఈ భూమి ఎవరిదీ? ఎస్టేటు ఎబాలిషన్ చట్టం అమలు జరిగిన తరువాత ఈ భూములు ప్రభుత్వం చేతులోనికి వచ్చాయా: చెప్పలేదీ.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- సమాధానంలోనే చెప్పాను - ఈ భూమి పోరంబోకు అని ప్రభుత్వ ఆధీనంలో ఉంటని కనుక్కుని అప్పీలు కొట్టివేసారు, తరువాత హైకోర్టుకు వెళ్లారు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- అప్పీలు కొట్టివేసిన తరువాత హైకోర్టు నుంచి ఏ తారీఖున వారు స్టే తెచ్చారు? అప్పీలు కొట్టివేసింది ఎప్పుడు? ఈ గావ్‌లో ప్రభుత్వం ఎందుకు ఆధీనంలోనికి తీసుకోలేదు?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- 1979లోనే స్టే తెచ్చుకున్నారు. తరువాత కమిషనరు గారికి స్టే వెకేట్ చేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. గవర్నమెంటు ప్లీడరుకు రిమైండ్ చేయడం జరిగింది, త్వరలోనే వెకేట్ చేయడానికి ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ కె. గోవింద రావు :- 1979లో స్టే వచ్చింది. మనం 1982లో ఉన్నాం. ప్రభుత్వ ప్లీడరు మన తరపున పని చేస్తున్నాడా, లేక అవతలి వారి తరపున పని చేస్తున్నాడా? స్టే వెకేషన్‌కు ఎందుకు ఇంత ఆలస్యం?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- మనతరపున పని చేస్తారు. కోర్టులో కూడా చేకప్ చేయాలి కదా. వారి ముందు ఇంకా రాలేదు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- ఈ సందర్భములోనె కాదు, చాలా కేసుల్లో భూములు ఆక్రమించుకొన్న సందర్భాలలో ప్రభుత్వ వకీళ్లు సరిగా పని చేయకపోవడం వల్ల కేసులు పోతున్నాయి. వారు శ్రద్ధ తీసుకోవడం లేదు. వెంటనే పరిష్కారం అయేట్టు ప్రభుత్వ వకీళ్లను ఆదేశిస్తారా?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- వారి అభిప్రాయంతో నేనూ ఏకీభవిస్తాను. సంవత్సరాల తరబడి స్టేలు ఉండిపోతున్నాయి. దీనికి ఏ విధంగా చేస్తే బాగుంటుందని రివెన్యూ డిపార్టుమెంటు ద్వారాను లా డిపార్టుమెంటు ద్వారాను సలహా తీసుకుని తొందరగా వ్యవహరించాలనే ఆలోచిస్తున్నాం.

శ్రీ సి. జంగారెడ్డి :- ప్రభుత్వం తరపున కౌంటరు ఫైలు ఎప్పుడుచేస్తారు?

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- డేట్ తెలియదు, కనుక్కుంటాను.

శ్రీ సి. జంగారెడ్డి :- ఫైలు చేయలేదు అనుకోవాలి.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :- 7-4-1980న కౌంటరు వేసారు.

SANCTION OF SUBSIDY FOR SETTING UP OF INDUSTRIES IN KARIMNAGAR DIST.

5-

8048-(L)-Q-Sri D. China Mallaiah (Indurty) :- Will the Minister for Major Industries be pleased to state;

(a) the number of Block setected in Karimnagar district to sanction subsidy for setting up of industries by the Central Government :

(b) the reasons for not including Husnabad, Bheemdevarapalli and Gangadhara Blocks among them ; and

(c) whether the Government will now recommend to the Centre to recognise the said Blocks as Backward Blocks and reconsider the matter?

భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎం. బాగారెడ్డి) :- (ఎ) కరీంనగరు జిల్లాలో ఆరు పంచాయతీ సమితి బ్లాకులు.

(బి) ప్రణాళికా సంఘం నిర్దిష్టరచిన సూచనల ప్రకారం వెనుకబడిన ప్రాంతాలను ఎంపికచేయటం జరిగింది. రాష్ట్రి నగటు కంటె తక్కువ స్థాయిలో, పరిశ్రమల అభివృద్ధికొరకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కలిగివున్నట్లు భావించిన ప్రాంతాలను ప్రణాళికా సంఘం ఆమోదంతో ఎంపిక చేయడం జరిగింది.

(సి) కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో నియమించిన జాతీయ సంఘం పరిశ్రమల స్థాపనకు వెనుకబడిన ప్రాంతాలను గురించి యావత్తు సమస్యను పునఃపరిశీలించింది. వారి నివేదిక కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది. కేంద్ర ప్రభుత్వం ఆ సిఫారసులను ఆమోదించినట్లయితే వెనుకబడిన ప్రాంతాలకు ఇచ్చే ప్రోత్సాహకాల పథకం యావత్తూ మార్చువేయగలదు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను బట్టి కొత్త ప్రాంతాలను చేర్చే విషయం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ డి. చిన మల్లయ్య :- ప్రశ్నలో క్లియర్‌గానే అడిగాను కాని సరైన సమాధానం రాలేదు. అక్కడి వెనుకబడిన తనాన్ని గమనించినట్లు లేదు. హస్నాబాదు గంగాధర, భీమదేవరపల్లి ప్రాంతంలో 1977 నుంచి ఈనాటి వరకు కరువే. శాశ్వత మైన కరువు. ఎస్.సి, ఎస్.టి. బి.సి లు ఎక్కువగా ఉన్న ప్రాంతం. అక్కడ ఏ విధమైన నీటి సౌకర్యం లేదు. అటువంటి ప్రాంతాన్ని వెనుకబడిన ప్రాంతంగా గుర్తించకపోవడం విచారకరం. ఇప్పుడైనా గుర్తించి సబ్సిడీ వచ్చేట్లు చూస్తారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి : 1969లో ఒక వర్కింగ్ గ్రూపును అప్పాయింట్ చేయడం జరిగింది. వారి నివేదిక ప్రకారం మొదట్లో ప్రతి రాష్ట్రంలో ఒక జిల్లాను వెనుకబడిన ప్రాంతముగా తీసుకొని ఇన్‌సెంటివ్స్ యివ్వాలని అనుకొన్నారు. కాని రాష్ట్రిప్రభుత్వము నుంచి వత్తిడి వచ్చినందువల్ల మన రాష్ట్రిములో 14 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. ఆర్థిక సహాయ సౌకర్యముకోసము ఆ 14 జిల్లాలను డిక్లేర్ చేయడం జరిగింది. 1971లో ఒక లిస్టు, 1974లో ఒక లిస్టు వచ్చినదాని ప్రకారము 75 బ్లాకులను వెనుకబడిన ప్రాంతాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు 1980లో కేంద్ర ప్రభుత్వానికి ఒక లెటరు వ్రాయడం జరిగింది. ఈ రాష్ట్రిములో వెనుకబడిన ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు చాలా వున్నాయి. ఈ అవకాశాలను వాటికి కూడ ఎక్స్‌టెండ్ చేయాలని లెటరు వ్రాయడం 4-20 p. m.

(c) when the highest judicial officer Justice Mr. Alladi Kuppu Swamy (Chief Justice) of High Court, Andhra Pradesh was travelling on official duties, is it not obligatory to the Government of A. P. to provide protection during his tour; and

(d) if not, the reasons therefor ?

(ఎ) ముఖ్యమంత్రి (శ్రీ బి. వెంకట్రామ్) : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అనంతపురం జిల్లా పర్యటిస్తున్న సందర్భములో 25-4-81వ తేదీని గుత్తికి 8 మైళ్ళ దూరంలో రామరాజుపల్లిపద్ద వ్యక్తిహత్యకు చెందిన వి. రాజేశ్వరరావు అనే పిచ్చివాడు ఆయన కారుమీద కారు వెనుక వైపునుంచి రాయి దువ్వగా ప్రధాన న్యాయమూర్తికి తలమీద చిన్న గాయం తగిలింది.

(బి) (సి) ఆయన ఆగేచోట్ల సాయుధపోలీసులను ఉంచడమేకాకుండా ఆయన ప్రయాణంచేసే రోడ్లమీద, ఆయన హాజరవుతున్న ప్రదేశములలోని అన్నిచోట్ల భద్రతా ఏర్పాట్లు చేయబడ్డాయి.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. వెంకట్రామయ్య : జ్యుడిషియరి అనేది ప్రభుత్వంలో ప్రధానాంగం. ఒక జ్యుడిషియల్ ఆఫీసర్ వెళ్లినప్పుడు ప్రొటెక్షన్ లేకుండా వుండటంవల్ల ఇది జరిగింది కనుక ఇకముందునుండి అయినా ప్రొటెక్షన్ ఏర్పాటుచేస్తారా ?

శ్రీ బి. వెంకట్రాం : జ్యుడిషియరికి సంబంధించిన ఆఫీసర్, హైకోర్టుజడ్జి అన్న ప్రశ్నకాదు. ఎవరైనా వారు ముందు ప్రోగాం ఇచ్చివున్నట్లయితే తగిన బందోబస్తు ఏర్పాటుచేస్తారు, చేస్తున్నారు అనే మాట చెప్పాను, అదేవిధంగా ఒకవేళ భవిష్యత్తులో ఎవరైన జడ్జి వెడుతున్నప్పుడు ముందుగా తెలియజేస్తే తగిన అన్ని జాగ్రత్తలూ తీసుకుంటామని మనవి చేస్తున్నాను. వెనుకనుండి ఒక పిచ్చివాడు రాయి వేశాడు. ఇది దురదృష్టవశాత్తూ జరిగిన సంఘటన. తగిన ఏర్పాట్లు జరిగాయని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : పిచ్చివాడు రాయి వేశారని ముఖ్యమంత్రిగారు చెప్పారు. పిచ్చివాడని వీరికి ఏట్లా తెలిసింది ?

శ్రీ బి. వెంకట్రాం : జనార్ధనరెడ్డిగారికి పిచ్చివాడు కాదు అన్న సమాచారం తెలిస్తే నాకు అందజేస్తే నేను తెలుసుకుంటాను. నేను దానిపై తప్పకుండా విచారిస్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : పిచ్చివాడు అని తెలియడానికి ఏదో ఒక సోర్స్ వుండాలికదా. నన్ను సర్టిఫికేట్ ఇవ్వమంటే ఏలా ? నేరు రేపు మిమ్మల్ని రాయితో కొట్టి పిచ్చివాడని చెప్పకుంటే సరిపోతుందా ?

శ్రీ చిన మల్లయ్య : ఈ ప్రధాన న్యాయమూర్తిగారు ముందుగా ప్రోగ్రాం ఇచ్చి వెళ్లారా లేదా ? ఇస్తే అన్ని భద్రతా ఏర్పాట్లు చేశారా లేదా ?

శ్రీ బి వెంకట్రాం : పోలీసు గాం ఇచ్చి వెళ్లారు, తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. భవిష్యత్తులో జడ్జీలు ముందుగా తెలియజేస్తే తగిన ఏర్పాట్లు చేస్తారన్నే మాట ఇందు జాగ్రత్తకోసం చెప్పాను.

శ్రీ గౌతు లచ్చన్న : పిచ్చివాడని ఏ విధంగా తెలుసుకున్నారు అని గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డిగారు అడిగారు. ఆ ఇన్ఫర్మేషన్ ఎవరు ఇచ్చారు ?

శ్రీ బి. వెంకట్రాం : దర్యాప్తు చేసినప్పుడు పిచ్చివాడని తెలియడంవల్ల పిచ్చివాడు అని చెప్పాను.

శ్రీ గౌతు లచ్చన్న : ఆ ఇన్ఫర్మేషన్ ఏ డిపార్టుమెంటు ఇచ్చింది ?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : పోలీసువారు విచారించి తెలియచేశారా ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : పిచ్చివాడని తెలిసిన తరువాత పిచ్చాసుపత్రిలో చేర్చారా ?

శ్రీ బి. వెంకట్రాం : పోలీసువారి విచారణ తరువాత పిచ్చివాడని తెలిసింది. పోలీసువారు లూనసి యాక్టుక్రింద ప్రొసీడ్‌కావడం జరిగింది.

చీఫ్ జస్టిస్‌పై ఇలాంటిది జరిగినప్పుడు అశ్రద్ధచేయడంకాని, దాచిపెట్టటంకాని లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న ; పిచ్చివాడని తెలిసిన తరువాత పిచ్చాసుపత్రిలో చేర్చక పోతే ఇంకెవరినైనా కొట్టవచ్చు కదా.

శ్రీ బి. వెంకట్రాం : ఆతనివల్ల దెబ్బలు తగులకుండా తీసుకోవలసిన చర్యలు తీసుకోబడ్డాయి. ఆతని పేరు రాజేశ్వరరావు అని చెప్పాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : లూనసి యాక్టుక్రింద చర్య తీసుకున్నామంటే పిచ్చాసుపత్రిలో చేర్చారా లేదా ?

శ్రీ బి. వెంకట్రాం : లూనసి యాక్టుక్రింద అతనిమీద చర్య తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఫలితం ఏమిటి ?

శ్రీ బి. వెంకట్రాం : ఫలితం–మేటర్ ఈజ్ పెండింగ్.

EX-GRATIA PAYMENT TO THE VICTIMS IN POLICE FIRING AT ALLIPUR

2–

8729—Q.—Sarvasri Ch. Vittal Reddy (Narasapur) and M. Omkar (Narasampet) :– Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that exgratia payment of Rs. 5,000 for the deceased and Rs. 1,000 for the injured persons in the inhuman police firing on 19-4-1981 at Allipur village, Narsapur Taluq Medak District, has been announced on 23-4-1981 ; and

(b) if so, the reasons for not paying the same till now ?

(ఎ) శ్రీ బి. వెంకట్రాం : చనిపోయిన ఇద్దరు వ్యక్తులలో ఒక్కొక్కరికి రూ. 5,000/-ల చొప్పున వారిపై ఆధారపడినవారికి, గాయపడిన నలుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ. 500/-ల చొప్పున ఏక్స్‌గ్రేషియా మొత్తం చెల్లించడమైనది. చనిపోయిన మూడవ వ్యక్తి భూస్వామి కావడంవల్ల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయలేదు.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) : అధ్యక్షా, 23-4-81 నాడు మాజీ ముఖ్యమంత్రిగారు పరిణించినవారికి 5 వేల రూపాయలు యిస్తామని చెప్పారు. గాయపడినవారికి వేయి రూపాయలు యిస్తామని ప్రకటించారు. పెద్దగా పత్రికలలో రావడం జరిగింది. కాని యిప్పటి ముఖ్యమంత్రిగారు గాయపడినవారికి రెండువందల రూపాయలు చేశారు. మరణించినవారికి వేయి రూపాయలు చేశారు. మాజీ ముఖ్యమంత్రిగారి ప్రకటన నిజమా ? లేకపోతే యిప్పుడున్న ముఖ్యమంత్రిగారు ప్రకటన నిజమా వివరాలు చెబుతారా ?

4.40 P.M.

శ్రీ బి. వెంకట్రాం : గౌరవ సభ్యులు నా సమాధానం సరిగా విన్నారో లేదో అర్థం కావడం లేదు. నేను చెప్పింది, చనిపోయిన యిద్దరు వ్యక్తులలో ఒక్కొక్కరికి 5 వేల చొప్పున వారిపై ఆధారపడినవారికి యివ్వడం జరిగింది. కాబట్టి రెండు వేల రూపాయలు అనేది కాదు గాయపడిన వ్యక్తులకు ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున యివ్వడం జరిగిందని చెప్పాను. గౌరవ సభ్యులు, మాజీ ముఖ్యమంత్రిగారు వేయి రూపాయలు ఎనౌన్సు చేశారని చెప్పారు. ఈ విషయమై మా వేపీలో సమాచారం లేదు ఒకవేళ మాజీ ముఖ్యమంత్రిగారు వేయి రూపాయలు ఎనౌన్సుచేసిన సమాచారం కరక్టు అని తెలిస్తే తప్పకుండా యివ్వడం జరుగుతుంది.

శ్రీ యం. ఓంకార్ : ఈ నష్టపరిహారం ఏ తేదీనాడు యిచ్చారు.

SRI B. VENKATRAM : Unfortunately, I do not have the dates with me, Mr. Speaker, Sir.

కావాలంటే తేదీ రేపు వుదయానికి యివ్వగలను.

శ్రీ యం. ఓంకార్ : ఇక్కడ జరిగినటువంటి పెద్ద ఇబ్బంది ఏమిటంటే, చనిపోయింది 19-4-81 నాడు, ఏక్స్‌గ్రేషియా ప్రకటించింది 23-4-81 నాడు. కాని మేము ప్రశ్న వేసింది ఆరు నెలల తరువాత. ఇప్పటివరకు యివ్వలేదు. బహుశా నిన్న మొన్న ఇచ్చారేమో. వారు తేది చెబుతామన్నారు, సంతోషం. కాని

భవిష్యత్తులో అయినా ఏదైనా ఇవ్వాలనుకున్నా సహాయం ప్రకటించిన తరువాత వెనువెంటనే యిప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రాం : గౌరవ సభ్యుల సూచన ప్రభుత్వం మనస్సులో పెట్టుకుంటుంది.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి : గాయపడినవారికి 500 రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇప్పటికీ కూడ యివ్వలేదు. వారేమో యిచ్చినట్లు ప్రకటించారు. ఇప్పటికీ గాయపడినవారికి యివ్వలేదు. సంపూర్ణంగా విచారణ చేసి యిప్పించేదానికి ఆదేశాలు యిస్తారా ?

శ్రీ బి. వెంకట్రాం : 500 రూపాయలు యివ్వనమే గాకుండా యిచ్చారని నాతో చెప్పించినందుకు కూడ తగిన చర్య తీసుకోబడుతుంది-యివ్వకుండా వుంటే-

శ్రీ డి. చినమల్లయ్య : ఎక్స్‌గ్రేషియా విషయం. శ్రీశైలంలో బస్సు బోల్తా పడి సంవత్సరం దాటిపోయినా యింతవరకు ఎక్స్‌గ్రేషియా యివ్వలేదు. దానిని పరిశీలిస్తారా ?

శ్రీ బి. వెంకట్రాం : వేరే ప్రశ్న వేస్తే గౌరవసభ్యులకు తగిన సమాచారం ఇవ్వడం జరుగుతుంది.

ALLOCATION OF FUNDS FOR "LEGAL AID TO THE POOR" PROGRAMME

6—

8917—Q—Sarvasri A. Vengal Reddy (Atmakur) G. Pratapa Reddy (Allagadda), K. Narsimha Reddy, (Bhonger), D. K. Samarasimha Reddy, B. Venkata Reddy, and L. Anjaneyulu :— Will the Minister for Health, Medical and Law be pleased to state :

(a) the total amount that has been allocated to the state under "Legal Aid to the Poor Programme" by the Central Government : and

(b) the extent of amount utilised so far ?

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్‌మోహన్) : ఎ. ఇంతవరకు రాష్ట్రానికి ఎట్టి మొత్తాన్ని కేటాయించలేదు.

బి. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : ఈ లీగల్ ఏడ్ టు పూర్ కార్యక్రమం ఏదైతే చేపట్టబడిందో అది కేంద్ర ప్రభుత్వం ఆదేశం మేరకు స్కీం చేపట్టబడిందా లేకపోతే రాష్ట్ర ప్రభుత్వమే తనంతట తానుగా చేపట్టిందా ? ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఆదేశం మీద చేబడితే నిధులు కేటాయింప చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : కేంద్ర ప్రభుత్వాన్ని మొదట 5 లక్షల రూపాయలు ఇవ్వమని కోరడం జరిగింది. దాని తరువాత అడ్మినిస్ట్రేటివ్ ప్రెసిడెంటు జస్టిస్ భూధరరెడ్డి 19-10-81 నాడు చైర్మన్ ఫర్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ లీగల్ ఏడ్ స్కీమ్ను, న్యూఢిల్లీ వారికి 6 లక్షలే గాకుండా 7 లక్షలు మంజూరు చేయమని కోరడం జరిగింది. అంతే కుండా జస్టిస్ భగవతి, చైర్మన్ ఆఫ్ ది కమిటీ ఫర్ యింప్లిమెంటింగ్ ఆఫ్ లీగల్ ఏడ్ స్కీము వారికి 23 నవంబరు 81 నాడు అదనంగా 5 లక్షలు గాకుండా రెండు లక్షలు యివ్వమని ఆంధ్రప్రదేశ్ స్టేటు లీగల్ ఏడ్ ఫర్ పూర్ తరపున కోరడం జరిగింది, ఇంతవరకు సాంక్షను రాలేదు.

We are waiting their sanction.

శ్రీ గౌతు లచ్చన్న : మంత్రిగారు సెలవిచ్చింది. కేంద్రం యివ్వవలసినటు వంటి సాంప్రదాయం, పద్ధతి, వారు యివ్వలేదు గాబట్టి కేటాయించ లేదు అన్నారు. అది లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వానికి. పేదలకు న్యాయ రక్షణ చేయడానికి నిధులు కేటాయించడానికి ఏమైనా అభ్యంతరం వుంటుందా? కేంద్ర ప్రభుత్వం సిద్ధాంతాలు చెప్పడమేకాని ఆచరణలో పెట్టడం లేదని మంత్రిగారు సెలవిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆచరణలో పెట్టకపోతే రాష్ట్ర ప్రభుత్వం కొంత కేటాయించడానికి అభ్యంతరం ఏమైనా వుందా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : కేంద్ర ప్రభుత్వం ఆచరణలో పెట్టలేదు అని నేను ఎప్పుడూ అనలేదు. సాంక్షను చేయమని కోరడం జరిగింది. ఆచరణలో పెట్టడం లేదని చెప్ప దు. సాంక్షను చేయమని కోరడం జరిగిందని చెప్పాను.

శ్రీ గౌతు లచ్చన్న : ఇంతవరకు ఏమీ చేయలేదని కూడ వారు చెప్పారు, నేను ఆచరణలో పెట్టలేదు అన్నాను. భాష తప్ప యిద్దరి భావం ఒక్కటే. రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా నిధులు కేటాయించేదానికి అభ్యంతరమా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : అటువంటి అభ్యంతరం ఏమీ వుండదు.

శ్రీ బి సీతారామయ్య : ఇంతవరకు రాష్ట్రంలో ఎగ్జిక్యూటివ్ యినస్ట్రక్షన్సు పైన మాత్రం యీ న్యాయ సహాయం పేదలకు జరుగుతుంది. మధ్యప్రదేశ్‌లో చేసినట్లుగా ఒక చట్టం గనుక నిర్దుష్టంగా చేస్తే బీదలకు సహాయం దొరుకుతుంది అని అభిప్రాయపడుతున్నాను. అలాంటి చట్టాన్ని యీ రాష్ట్రములో చేసే ప్రతిపాదన వుందా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : 19 మార్చినాడు సాయంత్రం గం. 4-45 లకు అడ్మినిస్ట్రేటివ్ చైర్మన్ అండ్ అదర్ మెంబర్సు ఆఫ్ లీగల్ ఏడ్ కమిటీ, మేమందరము కూర్చుని తిరిగి రెవ్యూ చేయడం జరుగుతుంది. దానిలో యీ నిర్ణయాలు తీసుకోడానికి అవకాశం వుంటుంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు లీగల్ ఏడ్ యివ్వడానికి యింతవరకు ఏమైనా చర్య తీసుకుందా ? ఎగ్జిక్యూటివ్ యినస్ట్రక్షన్స్

ప్రకారము కొంత యిస్తున్నట్లు చెప్పడం జరిగింది. ఏ రూపములో యిస్తున్నారు. అసలు యింతవరకు ఆలోచన వచ్చిందా లేదా ? క్రొత్తగా ప్రారంభించాలా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : 21-5-1981 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ ఎయిడ్ బోర్డు మీటింగులో బడ్జెటు ఎలకేషను విషయంలో ఒక రెజల్యూషను పాస్ చేసారు. 4.50 p.m.

Resolved that the Government should release the entire sum of Rs. 5 lakhs available in the budget for 1981-82 to the State Board. The Secretary has now released Rs. 20,000 to the High Court and Rs. 10,000 for each district committees. This allocation will be met out of the Rs. 5 lakhs to be released from the year's budget and the amount of Rs. 2,22,875 already drawn and lying to the credit of the State Board in the personal deposit of the Secretary. This allocation is for two months viz., June and July, 1981.

శ్రీ డి. కె, సమరసింహారెడ్డి : ఆరోగ్య శాఖతోబాటు న్యాయ శాఖను చేబట్టిన మంత్రివర్యులు నా ప్రశ్నను సరిగా విని దానికి నా యం చేకూర్చాలని కోరుతున్నాను.

My question is very simple.

Is this at the instance and at the proposal of the State Government? were any steps taken to get the funds allocated from the Centre ?

SRI A. MADAN MOHAN : I have no information whether it was taken at the instance of the State Government. But, as far as the information that is available with me, Yes, this was decided by the State Committee and the 'State' Committee had requested the Central Government to allocate Rs. 5 lakhs in order to implement these programmes.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : ఇంతకుముందు మంత్రిగారు చెప్పినట్లు దీనికి ఒక్క రూపాయి కూడా కేటాయింపు లేకపోయినా ప్రచారం మాత్రం పెద్ద ఎత్తున జరిగింది. అనేక సందర్భాలలో న్యాయ సహాయాన్ని గ్రామాలకు తీసుకొని వెళ్ళాలని దీర్ఘోపన్యాసాలు చేయడం జరిగింది.

Many poor people are eagerly waiting for the implementation of the scheme.

ఆటువంటిదానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని అంటే రాష్ట్ర ప్రభుత్వానికి షేమ్‌ఫుల్. 5 లక్షలు కేటాయిస్తే అది ఏమూలకు వస్తుంది ? ఈనాడు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించుటకు భూమి సేకరిస్తే భూస్వాములు కోర్టులకు పోవడం జరుగుతున్నది, దానిని కోర్టులో పరిష్కరించు కోవాలంటే డబ్బులు కావాలి. కనుక మన రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకొని కనీసం 50 లక్షలు అయినా ఈ పథకం క్రింద కేటాయించడానికి మన ప్రభుత్వం సంసిద్ధతను తెలియ జేస్తుందా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : గవర్నమెంటు వారికి డిఫెన్సు ప్రొవైడ్ చేస్తూ ఉంటుంది. ఎక్కడెక్కడ పేదవారికి లీగల్ ఎయిడ్ అవసరమో అక్కడ ఇవ్వ నికి నిర్ణయం తీసుకొనడం జరిగింది. ఎల్లుండి మీటింగులో ఈ విషయాలన్నింటి మీద నిర్ణయం చేయడం జరుగుతుంది.

శ్రీ పూల సుబ్బయ్య : లీగల్ ఎయిడ్ టు ది పూర్ పోగ్రాం గురించి శ్రీ చల్లా కొండయ్య గారిని నేను మార్కాపురంలో అడిగాను రాష్ట్ర ప్రభుత్వం ఎంత కేటాయింపు చేస్తే అంత మొత్తం సెంట్రల్ గవర్నమెంటు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అది ఇవ్వడంలో ఫెయిల్ అయింది కనుక వారు ఇవ్వలేదని మాకు తెలిసింది. అసలు రాష్ట్ర ప్రభుత్వం లీగల్ ఎయిడ్ టు ది పూర్ పోగ్రాం క్రింద ఏమైనా కేటాయింపు చేసి కేంద్ర ప్రభుత్వానికి తెలియ జేసిందా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలు కేటాయించి కేంద్ర ప్రభుత్వం 5 లక్షలు కేటాయించాలని భగవతి గారికి శ్రీ మాధవరెడ్డి గారు ఉత్తరం వ్రాయడం జరిగింది.

శ్రీ సి. జంగారెడ్డి : తెల్లవారితే ప్రధానమంత్రి గారి 20 సూత్రాల గురించి చెబుతారు కదా. అది ఇందులో చేర్చలేదా ? అందుకే దీనికి డబ్బు రాలేదా ?

జవాబు లేదు.

శ్రీ కె. నరసింహారెడ్డి : దీనికోసం డబ్బు ఉన్నా లేకపోయినా ప్రతిచోటా గవర్నమెంటు ప్లీడర్సు ఉంటారు. ఈనాడు గవర్నమెంటు భూములను ఎసైన్ చేస్తే చాలామంది భూస్వాములు కోర్టులకు పోతున్నారు. అందుచేత ఆ గవర్నమెంటు ప్లీడర్సు ద్వారా అయినా గవర్నమెంటుకు వ్యతిరేకంగా వచ్చే కేసులను ప్రొసెక్యూట్ చేయడానికి ఏమి చేస్తున్నారు ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ప్రొసెక్యూట్ చేయడమే కాదు ప్రొసెక్టు కూడా చేస్తున్నాము.

GOING OF QUALIFIED DOCTORS ABROAD FOR PECUNIARY BENEFITS

7—

9058 Q—Smt. M. Swarajyam (Tungaturty) Sri M. Omkar, (Narsampet) Sri N. Raghava Reddy (Nakrekal) and Smt. G. Dhana Suryavathi (Nidumolu) will the Minister for Health, Medical and Law be pleased to state :

(a) Whether it is a fact that the qualified doctors from our state are going abroad for pecuniary benefits;

b) If so, how many doctors so far have gone aborad from our State and working there with country-wise break up ;

(c) Out of them how many are Government Doctors;

(d) whether it is also a fact that the Government Doctors without resigning their jobs and obtaining lien on loss of pay are going abroad; and

(e) If so, the steps taken to prevent such practice?

(ఎ) అవునండీ.

(బి) 122 మంది 1979 సంవత్సరము నుండి ఇప్పటివరకూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ విదేశాలకు వెళ్ళి వివిధ దేశాలలో పనిచేస్తున్న డాక్టర్ల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

1.	ఇరాను	62
2.	అల్జీరియా	11
3.	సౌదీ అరేబియా	2
4.	బెల్జియము	1
5.	ఇంగ్లండు	5
6.	లిబియ	8
7.	శ్రీలంక	2
8.	బర్మా	1
9.	ఇరాక్	10
10.	సిరియన్ రిపబ్లిక్	1
11,	అమెరికా	5
12.	జాంబియా	3
13.	మస్కట్	1
14.	బంగ్లాదేశ్	1
15.	థాయ్‌లాండ్	1
16.	ట్రినిడాడ్, టోబాగో	1
17.	ఈమన్	1
18.	నైజీరియా	6

(సి) పై సమాచారం ప్రభుత్వ డాక్టర్లకు మాత్రమే సంబంధించినది.

(డి) అవునండీ.

(ఇ) భారత ప్రభుత్వ విదేశీ నియామక విభాగం ద్వారా తమ ఉద్యోగపు రశీదులను పొందిన డాక్టర్లు మాత్రమే విదేశాలలో ఉద్యోగాలు చేపట్టేందుకు అనుమతి పొందుతున్నారు.

తమ ప్రభుత్వం నుండి అధికారిక అనుమతి పొందకుండా విదేశాలకు వెళ్తున్న డాక్టర్లకు అనధికృత గైరు హాజరుగా పరిగణించడం జరుగుతుంది. ఒక విచారణాధికారిని నియమించడం ద్వారా వారిపై క్రమశిక్షణా చర్య తీసుకొనబడుతున్నది.

శ్రీ ఎమ్. ఓంకార్ : సెలవు అనేది ఏమైనా జబ్బు వస్తే, శుభకార్యం వస్తే వాడుకుంటారు: కాని డబ్బు సంపాదించడానికి సెలవు తీసుకొనడమనేది ఏ నైతిక సూత్రం ప్రకారం చూసినా న్యాయం కాదు కదా? ఈనాడు రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కనుక పోయిన డాక్టర్సును వెంటనే రెండు మాసాలలో వాపస్ తీసుకొనేట్లు చేస్తారా? భవిష్యత్తులో ఆ విధంగా సెలవు మీద పోకుండా నిషేధించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ఎగ్జిస్టింగు రూల్సు ప్రకారం ఆ విధంగా చేసే అధికారం ప్రభుత్వానికి లేదు. స్టడీ లీవ్ మీద, సూపర్ స్పెషయాలిటీస్‌లో అనుభవం కోసం వెళతామంటే రాష్ట్ర ప్రభుత్వం కాని కేంద్ర ప్రభుత్వం కాని వారికి అనుమతి ఇస్తుంది. అక్కడికి పోయినవారికి ఉపాధి కల్పించుకొనడానికి అనుమతించడం జరిగింది. ఈనాడు డాక్టర్సు లేరని కాదు. చాలామంది డాక్టర్సు తయారవుతున్నారు. వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది. ఈ 122 మందే తక్కువగా ఉన్నారు అనే పరిస్థితి మాత్రం ఈ రాష్ట్రంలో లేదు.

5-00 p.m.

శ్రీ బి. మచీంద్రరావు : ఇన్ సర్వీస్ డాక్టర్లను ఏవిధంగా విదేశాలకు పంపిస్తున్నారు? సీనియర్సుని పంపిస్తున్నారా? జూనియర్సుని పంపిస్తున్నారా? ఇట్లా పంపడంలో కొంతమందికి అక్రమం జరిగిందని వచ్చింది? అసలు వీరిని ఏవిధంగా పంపిస్తున్నారు?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ఒక పద్ధతి ప్రకారంగానే వారిని పంపడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వంలో రిజిస్టరు చేసుకుంటారు. కొంతమందిని కేంద్ర ప్రభుత్వం ద్వారా పంపడం జరుగుతుంది. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి ఎవరినైనా పంపడం కూడా జరుగుతూ ఉంటుంది.

శ్రీ ఎన్. చంద్రమౌళి : మంత్రిగారు జవాబుతో విదేశాలలో ఉన్నవారిని కొద్దిగానే ఉన్నట్లు చెప్పారు. వారు కాక ఇంకా మొజాంబిక్‌లో కూడా అనేకమంది డాక్టర్లు ఉన్నట్లు తెలుస్తున్నది. అంతేగాక డాక్టర్లు విదేశాలనుండి తిరిగి వచ్చిన తరువాత గూడా వారికి ఇక్కడ సోఫిస్టికేటెడ్ ఎక్విప్‌మెంటు ఆయా డిపార్టుమెంట్సులో అందుబాటులో లేని కారణం చేత వారు విదేశాలకు తిరిగి వెడుతున్నారు. దానికి మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ఇంకా అనేకమంది డాక్టర్లు వుండవచ్చు. నేను కేవలము ప్రభుత్వంలో పనిచేస్తూ విదేశాలకు వెళ్ళిన డాక్టర్ల విషయం మాత్రమే చెప్పాను. మిగతా వారు ప్రయివేటు వారు అయి వుండవచ్చు. సోఫిస్టికేటెడ్ మెషినరి అంటే కోట్లు ఖర్చు పెట్టి తీసుకురావడం సాధ్యం కాదు కాని ఉన్న వనరులనుబట్టి మనం ఎక్విప్‌మెంటు కొంటాము.

శ్రీమతి బి. ధనసూర్యావతి : ఒక డాక్టరుకి విదేశాలకు వెళ్ళేవారికి ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతుంది.

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ప్రభుత్వము వారిపై ఒక్క పైసా కూడా ఖర్చు చేయదు.

శ్రీ ఎం. ఓంకార్ : గౌరవ సభ్యులు అడిగినది ఏమిటంటే ఒక వ్యక్తి ఎం.బి.బి.ఎస్. కోర్సు పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏంత ఖర్చు పెడుతుంది అని. ఎంతో పెద్ద మొత్తం ఖర్చు పెట్టిన తరువాత ఆ వ్యక్తి ఉత్తీర్ణుడై విదేశాలకు పోయి వారి మేధాశక్తిని ఇతరులకు అమ్ముకునే పరిస్థితి ఎందుకు కల్పిస్తున్నారు అని?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ఒక్కొక్కసారి ప్రభుత్వము వారికి ఉద్యోగాలు ఇవ్వలేక పోవడంచేతను, లేక ఇంకా ఎక్కువ సంపాదించాలనే ఆశతోను, మరింత నైపుణ్యము సంపాదించాలనో పోవడం జరుగుతుంది. కాని పంపించాలనే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉండటం కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : మన రాష్ట్రమే కాదు. యావత్తు భారతదేశం కూడా ఉంది. ఈ ప్రశ్నకు చాలా టెక్నికల్‌గా సమాధానం చెప్పి మంత్రిగారు దాట వేస్తున్నారు. ఈ బ్రెయిన్ డ్రెయిన్ అనే దానికి సమాధానం ఏమిటి? ఇక్కడ మన ప్రజల అవసరాలు తీర్చకుండా వారు విదేశాలకు వెళ్ళిపోవడానికి కారణం ఏమిటి? దానిని అరికట్టేదానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నిస్తుందా, వారిని ఇక్కడ ప్రభుత్వం ఆకర్షించడానికి ప్రయత్నమేమైనా చేస్తుందా?

శ్రీ ఎ. మదన్‌మోహన్ : ఈ బ్రెయిన్ డ్రెయిన్ గురించి మాకు కూడా అదే బాధ ఉన్నది. అయితే రాజ్యాంగం దృష్ట్యా మనం ఎవరిని ఆపడానికి వీలులేదు గౌరవసభ్యులకు కూడా తెలుసు.

SRI CH. RAJESWARA RAO : It is again technical.

SRI A. MADAN MOHAN: What is non-technical, I would like to be enlightened by the hon. Member, so that the Government can attack.

SRI CH. RAJESWARA RAO : I submit to the Hon. Minister to justify what he has spoken.

SRI A. MADAN MOHAN : It is only a statement of fact. It does not pertain to any solution of the problem.

శ్రీ ఎన్ రామవరెడ్డి : డాక్టర్లు స్పెషలైజేషన్ చేయడం కొరకు వెడుతున్నారు అంటున్నారు, చాలామంది అరబ్ దేశాలకు వెళుతున్నారు. అక్కడ స్పెషలైజేషను ఏమీ ఉండదు. తరువాత మనం నిరోధించడానికి రూల్సు ఒప్పుకోవు అంటున్నారు. రూల్సు చేసేది ప్రభుత్వమే కదా? పర్మిషన్ లేకుండా కొంతమంది పోయారు. విచారణ జరిపిస్తున్నాము అన్నారు. ఏమి విచారణ జరిపారు. ఎంతమంది మీద చర్య తీసుకొన్నారు.

శ్రీ ఎ. మదన్‌మోహన్ : రాజేశ్వరరావు గారు బ్రెయిన్ డ్రెయిను ఎట్లా ఆపుతాము అన్నారు అది సెపరేటు ప్రశ్న — —

శ్రీ భవనం వెంకట్రామ్ : ఇప్పటివరకు ఈ ప్రశ్నకు సంబంధించిన ప్రశ్నలు సమాధానాలు విన్నాను. ఈ ప్రశ్నలు ఉపప్రశ్నలను బట్టి చూరు రెండు విషయాలలో ఆందోళన పడుతున్నట్లు కనబడుతోంది. ఒక మెడికల్ స్టూడెంట్‌కి దాదాపు లక్ష రూపాయల వరకు ప్రభుత్వము ఖర్చు పెడుతున్నదని అనుకుంటాను. అయితే ఇంత ఖర్చు పెట్టిన తరువాత మన దేశంనుంచి వారు ఇతర దేశాలకు పోకుండా ఆపే అవకాశం ఏమైనా ఉన్నదా అని ఒక ఆలోచన మాకు కూడా ఉన్నది. తరువాత ఓంకారు గారు వేసిన ప్రశ్నలో ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తూనే శలవు తీసుకుని అక్కడ వారు మరల సంపాదన చేసుకుంటూ ఉంటే కనీసం వారు ఇక్కడ ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్ళేటట్లు అయినా చేయకూడదా అని వారు చెప్పినట్లు అర్థము అవుతోంది. వారు చెప్పినట్లుగా ప్రభుత్వ డాక్టరుగా ఉంటూ విదేశాలకు వెళ్ళి అక్కడ ఉద్యోగం చేసుకుంటూ లాభం పొందడం సరి అయినది కాదు. దానిని అరికట్టడానికి ఏమి చేస్తే బాగుంటుంది అనే విషయం ప్రభుత్వం సమగ్రంగా పరిశీలన చేయవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం అభిప్రాయ పడుతోంది. ప్రభుత్వం ఇంత ఖర్చు పెట్టి కూడా మన దేశంలోనే డాక్టర్లు కరువు అయి ఉంటే వారు ఇతర దేశాలకు పోవడం ఏమిటి అని వారు పడే ఆందోళనతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే డాక్టర్లు మీరు మాకు ఉద్యోగాలు ఇవ్వలేక పోతున్నారు అని సాకు చెబుతున్నారు. దానికన్నా అక్కడ మనము యిచ్చేదానికన్నా యెక్కువ ఆదాయం వస్తుందనే ఉద్దేశ్యంతో వారు వెడుతున్నారు. అయితే మనము కాన్‌స్టిట్యూషనల్‌గా వారికి విద్య గరపే దానికి బాధ్యత ఉంది కాబట్టి విద్య గరపుతున్నాము, మరి వారు బయటికి పోయి సంపాదించుకొనే దానిని ఆపగలమా? లేదా? అనే విషయం వైద్య శాఖా మంత్రిగారు టెక్నికల్ డివిజన్ ఉందని రాజేశ్వరరావు గారికి చెప్పినారు. ఇది తప్పకుండా సమగ్రంగా ఆలోచించవలసిన విషయం. ఈ విషయాన్ని సమగ్రంగా ఆలోచించి ఒక సరియైన నిర్ణయానికి రావడానికి ప్రభుత్వం ఉద్యుక్తమైనదనే మాట మనవి చేస్తున్నాను. కనుక యీ ప్రశ్న ఉప ప్రశ్నల పరంపర యిక ఆపితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

TRANSFER OF CERTAIN Z.P. ROADS IN ADILABAD DISTRICT TO R & B. DEPARTMENT

8—

☆9014—Q—Sri T. Amar Singh (Boath. St.) :— Will the Minister for Roads and Buildings be pleased to state;

(a) Whether it is a fact that it has been proposed to transfar the Zilla Parished Roads from Hasnapur to Gadiguda via. Naranur, from Sonala to Itchade via. Bazarhatnur, from Itchoda to Mutnur via. Sirikonda in Adilabad District to R&D Department;

(b) Whether the Government accepted for the said proposal;

(c) If so, whether any G.O. is isssued in this regard; and

(d) if not, the reasons therefor ?

MINISTER FOR ROADS & BUILDINGS (Sri M. Manik Rao)

(a) The folling two roads only were proposed for transfer.

1. Hasnapur to Gadiguda
2. Itchoda to Sonala.

(b) No Sir.

(c) Does not arise in view of the reply to question (b).

(d) Due to paucity of funds.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : మంత్రులు తెలుగులో సమాధానం యిస్తడానికి అభ్యంతరం యేమిటి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అభ్యంతరం లేదు, కాని భాష విషయం ట్రాన్సిషన్ పీరియడ్ ఉంది. వారు సమాధానం తెలుగులో చెప్పగల్గితే చెప్పించడ మే. మన మాణిక్యరావుగారు కాని, జగన్నాధరావు గారు కాని చెప్పిందేమిటంటే యింగ్లీషులో చదువుతాము, యేదైనా సమాధానం చెబితే దానిని తెలుగులో చెప్పేదానికి ప్రయత్నం చేస్తామని, యింగ్లీషులో అయితే సులభంగా చెప్పడానికి వీలవుతుందని సభకు యెప్పుడో చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి ; మాకు తెలుగులో ట్రాన్స్‌లేషన్ యిప్పించండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఇది ట్రాన్స్‌లేషన్ యెట్లా జరుగుతుంది ? ఓవర్ నైట్ మార్పులు రావాలంటే కష్టం.

If the Minister wants to answer in any language, he can do.

శ్రీ భవనం వెంకట్రాం : గౌరవ సభ్యులకు ఒక విషయం మనవి చేయ దలుచుకొన్నాను. మాణిక్యరావు గారు తెలుగులో చదవాలంటే, ఆయన యిక్కడ ఉరుదులో చదువుకునా రు. ఆయన తనకు తెలుగులో వ్రాయడం కాని, చదవడం కాని రాదని చెప్పి యేమన్నారంటే, యిక్కడ ప్రశ్న మాత్రం ఇంగ్లీషులో చదివి మరల సమాధానాలు తెలుగులో చెబుతానని అన్నారు. వారు ఒకవేళ ఇంగ్లీషులో చదివి తెలుగులో చదవలేకపోతే యింగ్లీషులో ఉన్నటువంటి దానికి తెలుగులో తర్జుమా చేయ డానికి అభ్యంతరం ఉండదని. వారు ఆ విధంగా చెబితే గౌరవ సభ్యులు అపార్థం చేసుకోకుండా ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఏ మంత్రికి అయితే తెలుగు రాదో ఆ మంత్రిగారు ఇంగ్లీషులో చదివింది ట్రాన్స్‌లేషన్ తెలుగులో యిప్పించండి. మాకు తెలుగులో తెలుసుకొనే హక్కు లేదా ? మాకు యింకొక భాష తెలియదు. అందువల్ల జవాబు తెలుగులో యిప్పించండి.

శ్రీ కె. బాపిరాజు : ఇప్పుడు రెడ్డిగారు "మాకు ఇంకొక భాష తెలియదు. జవాబు తెలుగులో యిప్పించండి" అని అన్నారు. వారు మాట్లాడేది తెలుగే మరీ అధ్వాన్నంగా భయంకరంగా ఉంది. కనుక వారు దయచేసి అంత స్ట్రెయిన్ చేయవద్దు అని చెబుతున్నాను.

చాలామంది సభ్యులు లేచినారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : చాలామంది సభ్యులు ఒకేసారి యిష్టం వచ్చినట్లు మాట్లాడటం బాగా లేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : నేను అనేదేమిటంటే యీ భాష మనకు యిప్పుడు ఒక పార్ట్ ఆఫ్ మెహికల్, లెజిస్లేచర్ సెక్రటేరియట్ ట్రాన్స్‌లేట్ చేసి యివ్వవచ్చును.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : మేము కోరినది యేమి అయింది ? మాకు తెలుగులో తెలుసుకునే హక్కు లేదా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : తప్పకుండా ఉంది. భాష విషయంలో ట్రాన్సిషన్ పీరియడ్ ఉంది. అది ఆచరణలో వచ్చేప్పటికి కొద్ది రోజులు పట్టవచ్చును.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : యీ సమస్య యిక్కడ తెలుగులో జరిగితే కాని తీరదు. ఈ సమస్య తీరేవరకు యిటువంటి ప్రశ్న ఉదయిస్తూనే ఉంటుంది. అయితే మన ప్రశ్నలకు సమాధానాలు అన్నిటినీ తెలుగులో అచ్చువేసి సభ్యులందరికి రూల్స్ కమిటీలో వచ్చినట్లుగా ఒక రోజు ముందు అధ్యయనం చేస్తే యీ తెలుగు రాని మంత్రులకు సభ్యులకు అర్థం చేసుకొని ఆలోచించుకోవడానికి అవకాశం ఉంటుంది కనుక దీనిని తొందరగా అమలుపరుస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ వడ్డె రంగారావు : దీనిని గురించి చాలాకాలం చర్చ జరుగుతూనే ఉంది. దీని ఘాట అట్లా ఉంచండి. ఒక గౌరవసభ్యుడు ప్రాంతీయ భాష మాట్లాడేటప్పుడు /ఓరయితే అని/ అన్నది యింకొక సభ్యుడు ఆక్షేపణ చేయడం యీ సభకు స్వాంప్రదాయం కాదు. దీనిని విత్‌డ్రా చేయించాలి. మన ఆంధ్రప్రదేశ్‌లో 16 ప్రాంతాలలో 16 రకాలుగా మాట్లాడుతారు. తెలుగు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా మాట్లాడుతారు ఈస్ట్ గోదావరి వారు ఒకరంగాను, రాయలసీమ వారు ఒకరకంగాను తెలంగాణా వారు ఒకరకంగాను తెలుగు మాట్లాడుతారు. వారు ఓరయితే అనే మాటను ఆక్షేపించి ఆయనను అపహాస్యం చేయడం ధర్మం కాదు.

శ్రీ పి. సుందరయ్య : కొంతమంది మన సభ్యులు కాని, మంత్రులు కాని, వారికి తెలుగులో వ్రాయడం కాని చదవడం కాని అలవాటు లేకపోవచ్చును. కాని సభ్యులు తెలుగులో అడిగినప్పుడు కొంత డబ్బు అధనంగా అయినా ఖర్చు పెట్టి గవర్నమెంటు ఆ డిపార్టుమెంటులో ట్రాన్స్‌లేటర్స్‌ను పెట్టి ఆ మంత్రిగారు చదవవలసిన సమాధానం ఇంగ్లీషులో పంపించేబదులు తెలుగులోనే అచ్చువేసి ఆ కన్సర్నెడ్

సభ్యునికి యిస్తే యీ గొడవ లేకుండా పోతుంది. ఆ పని చేయడానికి పెద్ద ఖర్చు కాదు. ఆ రకంగా చేస్తారని అనుకుంటున్నాను. దీనిమీద యింక యెక్కువ తర్జన భరన లేకుండా యికముందు కాలెటన్షన్ కాని స్టేట్‌మెంట్ కాని యేదయినా కాని ఆ విధంగా యేర్పాట్లు చేసేటట్లు చూడాలి.

శ్రీ ఎం. మాణిక్యరావు :గౌరవసభ్యులకు, ముఖ్యంగా సుందరయ్య గారికి చెప్పేదేమిటంటే నాకు 6 భాషలు వస్తాయి. ఆ కాలంలో 1946-47లో మేము బడికి పోయి తెలుగు నేర్చుకోవాలంటే ... ...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : నేను కేవలం యీ మంత్రిగారినే అడగడం లేదు. అందరిని అడుగుతున్నాను.

శ్రీ ఎం. మాణిక్యరావు : ఇప్పటికి నేను కనీసం 9, 10 భాషలు హేండిల్ చేస్తున్నాను. సమాధానం కాని, కాలెటన్షన్ కాని యేదైనా కాని కొంతమంది సభ్యులు అడిగితే యింగ్లీషులో ఉన్నది తెలుగులో ట్రాన్స్‌లేషన్ చేయించి పంపిస్తున్నాను. కాని కొన్ని కాపీలు మాత్రమే వస్తున్నాయనేది తెలిపింది. ఇప్పటినుంచి 24 గంటలముందే ఒక్కొక్క సభ్యునికి రెండేసి కాపీలు పంపిస్తాను. అంటే వారు అవి పగలు చదువుకోవచ్చును, రాత్రిళ్ళు చదువుకోవచ్చును. ఒకవేళ వాటిని మరచి వస్తే యిక్కడ టేబుల్ మీద సప్లయి చేయిస్తానని మనవి చేస్తున్నాను.

Interruptions

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మేమేదో ప్రామిస్ చేయడినట్లు 2-3 కాపీలు తెలుగు పంపుతామని అంటున్నారు. తమరు మాకు ప్రొటెక్షన్ యివ్వాలి. తమరు మంత్రిగారిని మందలింపు చేయాలి. ఇది చాలా టూ మచ్. **5-20 p.m.**

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : తెలుగు రాని మంత్రిగారు వుంటే ప్రక్కన వుండే యింకొక మంత్రి గారితో తెలుగులో సమాధానము చెప్పిస్తే సరిపోతుందా ?

శ్రీ పి. జనార్ధన రెడ్డి : తమరు డిస్కస్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : వెంటనే అనువాదము చేసి కాపీ యివ్వాలంటే కష్టము కలుగవచ్చు. అంతవే యింకో మంత్రిగారి చేత సమాధానము చెప్పిస్తాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : టీక్ హై,

శ్రీ పి. సుందరయ్య : ఏ శాసనసభ్యుడైనా మంత్రిగారిని తెలుగులో సమాధానము అడిగినపుడు, ఆ భాషలో అయన ప్రముఖుడు కాకపోవచ్చు. చతవచేడని నేను అనను. తెలుగులో అనువాదము చేసి, ఆ స్టేట్‌మెంట్‌ను చదివినా చదవక పోయినా, ఆ కాపీని సంబంధించిన శాసనసభ నికి అందజేస్తానని మంత్రి గారు అన్నారు. అది చాలు. యింకో మంత్రిగారి చేత చెప్పించవలసిన అవసరము లేదు. సాంప్ర

దాయము ప్రకారము శాసనసభలో తెలుగులో సమాధాన మివ్వడమనేది ముఖ్యమంత్రి గారు, మరి మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. తమరు కూడా చెప్పారు. దీనిపై చర్చ వద్దు.

శ్రీ సి. జంగారెడ్డి : రెండు కాపీలు యిస్తాము పగలూ రాత్రి చదువుకోవచ్చని అన్నారు. అయితే అవి వేరు వేరు జవాబులుంటాయా ?

నో రిప్లయి

శ్రీ బి. రామారావు : గతములో స్పీకరు గారు రూలింగ్ ఇచ్చారు. ఇక మీదట తెలుగులో యివ్వండని చెప్పారు. ఆ రూలింగ్‌ను పాటించా ని, ముఖ్య మంత్రిగారు. లీడర్ ఆఫ్ ది హౌస్ ఒప్పుకున్నారు. తెలుగు భాషను అధికార భాషగా చేస్తున్న పుడు అమలు జరుగుతాయని ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ చేస్తే బాగుంటుంది.

ముఖ్యమంత్రి (శ్రీ బి. వెంకట్రాం) : ఈ విషయంపై తర్కం అనవసరమని భావిస్తున్నాను. గతములో మన ముఖ్యమంత్రి గారు, మంత్రులు అంతా కూడా సమా ధానము తెలుగులో చెబుతారనే మాట చెప్పాము. అదేకంగా అందరు మంత్రులు చెప్పాలంటే కొన్ని ఇబ్బందులున్నాయి. ఉదాహరణకు వెంకటస్వామిగారు తెలుగులో సమాధానము చెప్పటానికి ప్రయత్నము చేయడం తమరికి తెలుసు. మాణిక్యరావు గారు వారు తెలుగులో చదవడం రానేది మనకు తెలుసు. కాని వారు ఇంగ్లీషులో చదివి తెలుగులో సమాధానము చెబుతామని అంటున్నారు. అందులో ఇబ్బంది ఏముంది ? సుంచరయ్య గారు అన్నట్లు ప్రశ్నకు వెంటనే ఇంగ్లీషుతో పాటు తెలుగులో అనువాదము యిస్తడమనేది చేయాలనే ఆదేశాలు ఇద్దాం. ఈ శాసనసభలో చాలా తక్కువ అవసరము అయ్యే పరిస్థితిలో తప్ప. తెలుగులో అన్ని కార్యక్రమాలు తీసుకోవాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. మాణిక్‌రావు : అమర్‌సింగ్ గారు అదిలాబాదు జిల్లాలోని హసన్ పూర్ నుండి గడిగూడ వయా నారాసూర్ పోవు రోడ్డును, సోనాల నుండి ఇచోడ వయా బజరహత్‌నూర్ మరియు ఇచోడ నుండి ముత్‌సూర్ వయా సిరికొండ పోవు రోడ్డును జెడ్.పి. నుండి ఆర్ ఎండ్ బి. కి మార్చాలనే ప్రపోజల్ వుందాయని అడి గారు. హసనాపూర్ నుండి గడిగూడ రోడ్డు 32.80 కి.మీ. సోనాల నుండి ఇచోడ వరకు వున్న రోడ్డు పొడవు 18 కి.మి. వుంది. దీనికి రఫ్‌గా 50 లక్షలు, ఖర్చు అవు తుంది. మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్డుగా చేయాలంటే 70 లక్షలు అవుతుంది. ప్రస్తుతము ప్రభుత్వము దగర ఫండ్సు లేవు. అందువల్ల గౌరవ సభ్యులకు ఆలోచన చేయలేదని జవాబు ప్రాశాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. అమర్‌సింగ్ ; ఏజెన్సీ ఏరియాలో వున్న ఈ మూడు రోడ్లు లేక గిరిజనులకు కమ్యూనికేషన్స్ లేక వారి అభివృద్ధికి పాటుపడలేక పోతున్నాము. ప్రత్యేకంగా ఈ మూడు రోడ్లను ఆర్. ఎండ్ బి. కి తీసుకోడానికి ప్రభుత్వస్తారా

శ్రీ ఎం. మాణిక్‌రావు : గౌరవ సభ్యులు వేసిన ప్రశ్నను నేను చూసిన తరువాత, సి. ఇ. నేను, కలెక్టరీ, కలిసి అదిలాబాదు, భద్రాచలం, విశాఖపట్టణంలోని ఏజెన్సీలోని ట్రయిబల్ ఏరియాలోని రోడ్లను పూర్తిచేయుటకు డబ్బు ఖర్చుపెట్టే పరిస్థితిలో ప్రభుత్వము లేదనే ఆలోచనచేసి. ఇలాంటి ఏజెన్సీ ప్రాంతాలలోవున్న ఇంకా ఇతర రోడ్లనుకూడా ఆలోచనకు తీసుకొని, ఒక మాష్టరు స్కీముతోటి ముఖ్యమంత్రి గారితో, ఫయినాన్స్ డిపార్టుమెంటుతో చర్చించాలని వుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం డబ్బు యివ్వాలి. ఇవి రూరల్ ఏజెన్సీ ఏరియాలు కాబట్టి, కాని కేంద్ర ప్రభుత్వము యివ్వడం లేదు. 50 పర్సెంట్ డబ్బు ఈ రోడ్లకు 2-3 సంవత్సరాలలో మొత్తము అదిలాబాదు జిల్లాలో వున్న ఏజెన్సీ ప్రాంతాలకు ఇతర ఏజెన్సీ ప్రాంతాల రోడ్లకు ఖర్చుచేయుటకు ప్రయత్నిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు : జెడ్.పి. రోడ్లను ఆర్. అండ్ బి.కి తీసుకొనే సమస్య ఇది. గత 7-8 సంవత్సరాలలో అనేక రోడ్లను * రాష్ట్రములో అన్ని జిల్లాలనుండి జెడ్.పి. ఆధ్వర్యమునుండి ఆర్. అండ్. బి.కి మార్చారు. ఈ విధంగా 99 పర్సెంట్ మార్చడం జరిగింది. 7-8 సంవత్సరాలనుండి మెయింటెనెన్స్ చేయడం లేదు. మెటల్ రోడ్డుచేసే కార్యక్రమానికి ఎప్పుడూ డబ్బులేదని చెప్పడంతప్ప, ఇంప్రూ చేయడం లేదు. పేవర్లో వస్తున్నది. ఇది అపహాస్యంగా వుంది. బాగుగా పరిశీలన చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. మాణిక్‌రావు : నా అనుభవము ఏమిటంటే ఈ రోడ్లు 1974-75లో ఒక నిర్మాణముగాని, ఒక పద్ధతిగాని లేనప్పుడు, ప్రశ్న, కౌంటర్ ప్రశ్న రావచ్చు. ఈరోజు మొత్తము రోడ్లు టేకవ్‌చేస్తే 9,800 కి.మీ. అవుతుంది. ఇపుడు బాగుచేసే పరిస్థితిలో లేము. ఫయినాన్సియల్ స్టిగ్రింజెన్సీ ఏర్పడింది. డిస్ట్రిక్ రోడ్సు మేజర్‌గా తీసుకుంటే 22,342 కి.మీ. అవుతుంది ఇపుడు సరిపడే డబ్బు లేదు. జెడ్.పి. రోడ్లను ఇపుడు తీసుకొన్నచో చేసే పరిస్థితిలో లేము. కాని అక్కడక్కడా 25 వర్సెంటు అయినా పనిచేస్తున్నాము. జెడ్.పి.లో కొన్ని రోడ్ల ఫార్మేషనే లేదు. స్థలము అక్వయిర్ చేయుటకే డబ్బు చాలటం లేదు. మేజర్ డిస్ట్రిక్ రోడ్సుగా స్టాండర్డ్ కావాలంటే 152 కోట్లు కావలెనని ప్రభుత్వం అనుకొంటున్నది. డబ్బు పరిస్థితినిబట్టి చూస్తామని మనవి చేస్తున్నాను.

CONSTITUTION OF CORPORATIONS FOR GUNTUR ETC. MUNICIPALITIES

9—

9038-(Q) Q—Sri L. Eswara Rao (Guntur) :— Will the Minister for Municipal Administration be pleased to state :

(a) Whether there is any proposal to constitute corporations for Guntur, Vijayawada, Warangal and Kurnool Municipalities ;

(b) if so, when ; and

(c) if not, the reasons therefor ?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రిణీ శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : 1981 జూన్ ఆరోతేదీ నుండి విజయవాడ మునిసిపాలిటీని మునిసిపలు కార్పొరేషనుగా ఏర్పాటు చేయడం జరిగింది. గుంటూరు, వరంగల్లు, కర్నూలు మునిసిపాలిటీలను కార్పొరేషన్లుగా మార్చడానికి సంబంధించి ఇటువంటి మార్పిడికోసం ప్రత్యేకంగా ఒక చట్టాన్ని చేసే బదులుగా ప్రభుత్వం ఒక ప్రకటన జారీచేయడంద్వారా ఏ మునిసిపాలిటీనైనా కార్పొరేషనుగా మార్చడానికై వీలుకల్పించేటట్లు ఒక సమగ్రమైన బిల్లును గురించి ప్రభుత్వము చురుగ్గా పరిశీలిస్తున్నది. ఆ బిల్లు ఒకసారి ఆమోదం పొందిన తరువాత, రాష్ట్రమందలి మరికొన్ని మునిసిపాలిటీలను కార్పొరేషన్లుగా మార్చడానికి వీలుపడుతుంది.

5-30 p.m.

శ్రీ బి. రామారావు : ఇది మునిసిపాలిటీలను నగర పాలక సంస్థలుగా చేసే విషయం. అయితే, పంచాయితీలను మునిసిపాలిటీగా మార్చే ప్రతిపాదనలుకూడా ఏమైనా పరిశీలనలో వున్నాయా; వుంటే అవి ఎప్పటిలోగా అవుతాయి ?

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : దానికి వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ జె. చందమౌళి : ఇప్పుడున్న మునిసిపాలిటీలను కార్పొరేషన్లుగా చేయడానికి పరిశీలన చేస్తున్నామంటున్నారు. అలే, గైడ్‌లైన్స్ లేకుండా ఇప్పుడున్న మునిసిపాలిటీలను కార్పొరేషన్లుగాచేస్తే ఎడ్జెనెంటుగా వుంటే పల్లెటూర్లు కలుషితం అవుతాయి. ఆ విషయం పరిశీలించాలి.

శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి : కాంప్రెహెన్సివ్ బిల్లు వచ్చినప్పుడు అది చూద్దాం.

Geographical extent of the population of town and cities, their income and the avenues for improvement of its resources and secondly vicinity of the port, potentialities and urbanisation and improvement of trade all these things and many more will be there and they will be taken into consideration.

SUBSIDY TO INDUSTRIALISTS OF BACKWARD AREAS

10—

8897-(B)-Q-Sri M Omkar (Narasapur); will the Minister for Small Scale Industries be pleased to state :

(a) whether it is a fact that the Industries Department has called for applications from the Small Scale Industrialists of the backward areas in the State for Registration of application for 15% Central Subsidy during 1980 ;

(b) the number of applications received from the Industrialists of the backward areas in the State ;

(c) whether they have been considered for the grant Subsidy : and

(d) if not, the reasons for not processing them so far ?

పెద్ద తరహా పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి : అవునండీ. సబ్సిడీ కొరకు సకాలంలో దరఖాస్తులను అందజేయని చిన్నతరహా పారిశ్రామిక వేత్తలనుండి దరఖాస్తులను కోరడమైనది.

బి. కేంద్ర సబ్సిడీకి సంబంధించి 618 దరఖాస్తులు అందినవి.

సి. డి. కేసులు పరిశీలనలో ఉన్నాయి. త్వరలో ఖరారు చేయబడతాయి.

శ్రీ ఎం ఓంకార్ : 618 దరఖాస్తులు 1980 నుంచీ యిప్పటివరకూ ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఈ రోజువరకూ పరిశీలన పూర్తికాలేదు. రెండు సంవత్సరాల తరువాత కూడా పరిశీలన పూర్తికాకపోవడం అన్యాయం. ఇప్పటికయినా, ఒక నెలో, రెండు నెలలో కాల పరిమితి పెట్టి యీ పరిశీలన పూర్తిచేసి, వారికి సహాయం చేస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి : ఓంకార్‌గారు చెప్పినట్లుగా యిందులో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమే. 250 లక్షలు ఇండస్ట్రీస్‌కొరకు సబ్సిడిగా మనం కేంద్ర ప్రభుత్వంనుండి పొందుతున్నాం. ఈ అప్లికేషన్సు అన్ని కలెక్ట్‌చేసి, ఇవి ఎంత వరకు కరెక్టుగా వున్నాయి, మెషినరీ కొన్నారా, లేదా ; యీ ఫ్యాక్టరీస్ నడుస్తున్నాయా, లేదా ; అనే విషయాలు వెరిఫై చేసుకోవడం జరిగింది. ఇంక ఇప్పుడు జాప్యం జరగదు.

శ్రీ ఎం. ఓంకార్ : ఆయా దరఖాస్తుదారుల పరిస్థితులన్నింటినీ పరిగణన లోనికి తీసుకుని పరిశీలించే నిమిత్తం అయినప్పటికీ, దానికి ఏమయినా కొంత టైమ్ లిమిట్ వుండాలి. వీళ్లతరువాత సాగదియ్యడం ఎవరికీ క్షేమం కాదు. ఇది కేంద్ర ప్రభుత్వంనుండి రాబట్టుకోవలసిన సబ్సిడీ. ఇప్పుడు దరఖాస్తులు పెట్టిన వారి సబ్సిడీ నిమిత్తం ఎంత వుంటుంది ; వాటన్నింటిని ఎంత టైమ్‌లోపల పూర్తిచేస్తారు ;

శ్రీ ఎం. బాగారెడ్డి : ఇది చిన్న తరహా పరిశ్రమలకు సంబంధించిన సబ్సిడీ. ఈ సబ్సిడీ 100 పర్సెంటు కేంద్ర ప్రభుత్వం యివ్వడం జరుగుతున్నది. నార్మల్‌గా ఎవరయితే అప్లికేషన్ పెడతారో-ఆ ఎప్లికెంట్స్ రెండు సంవత్సరాలలో ఇండస్ట్రీస్ రిజిస్టర్‌చేసి ఎప్లికేషన్ పెట్టాలి. ఆ విధంగా పెట్టినా, మేం సమయంలో దరఖాస్తులు ఇవ్వలేదు, మరికొంత అవకాశం ఇవ్వమన్నారు. జిల్లా స్థాయిలోను, రాష్ట్రస్థాయి లోను కమిటీలుంటాయి. వీరికికూడా అవకాశమివ్వాలని రాష్ట్రస్థాయి కమిటీలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయిదు లక్షలకు లోపల ఇన్వెస్ట్‌మెంట్ అయితే జిల్లాస్థాయిలోను, ఆ పైన వుంటే రాష్ట్రస్థాయిలోను కమిటీలు నిర్ణయం తీసుకుంటాయి. ఆ విధంగానే జరిగింది. ఇవి నార్మల్‌గా వచ్చిన దరఖాస్తుల విషయం కాదు. డిలే అయిన కేసులు. అవన్నీ తెప్పించి పరిశీలిస్తున్నాం. కొంత ఫైనాన్షియల్ ఇబ్బంది

కూడా వుంది. కేంద్ర ప్రభుత్వం మనకిది రిఎంబర్స్ చేస్తుంది. మనం మన బడ్జెట్‌నుండి మొదట చెల్లించుకోవాలి. ఆ తరువాత వారు రిఎంబర్స్ చేస్తారు. ఏదిహేను రోజుల క్రిందట కేంద్రానికి మన ఆఫీసర్‌ను ఫిలిపించడం జరిగింది. ఏ పిల్‌లో రిలీజ్ చేస్తామని వారు చెప్పడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : మంత్రిగారు తమ సమాధానంలో డబ్బు కొరతవల్ల అన్నారు. మా అనుభవంలో – మా జిల్లాకు '80లో వచ్చిన అయిదు లక్షలు ఒక మిల్లు ఎస్టాబ్లిష్ చేసిన ఒక పెద్ద ఇండస్ట్రియలిస్టుకే పోయింది. ఇంక చిన్నవారికిచ్చేం దుకు ఏమీ మిగల్లేదు వచ్చిన డబ్బంతా ఒక్క ఎస్టికెంటుకి పోయింది అలాగాక, పంపకంలో సగం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వారికి అని కేటాయిస్తేతప్ప లాభంలేదు. లేకపోతే, ఇ్క్కడిదాకా అనేకసార్లు తిరిగి, పైరవీ చేసుకున్నా చివరకు మొత్తం అంతా ఒక్కరికే పోయే ప్రమాదముంది. ఆ విధంగా చేస్తారా ?

శ్రీ ఏం. బాగారెడ్డి : నేను మనవి చేశాను నార్మల్‌గా వచ్చిన దరఖాస్తు లన్నింటికీ యిచ్చేయడం జరిగింది. ఆ డేట్ తరువాత వచ్చిన వాటి గురించి కన్సిడర్ చేస్తున్నామని చెప్పాను. గత 80-81లో వచ్చిన దరఖాస్తులన్నింటికీ యిచ్చేశాము. ఈ సమస్య '79లో ఆ డేట్‌లోపల ఎపరయితే పెట్టుకోలేదో వారికి సంబంధించి.

L.A. Qs POSTPONED FROM 15-2-1982 —21

LIFT IRRIGATION SCHEMES UNDER NAGARJUNA SAGAR LEFT CANAL

6158-Q. Sarvasri N. Raghava Reddy (Nakrekal) and A. Lakshminarayana (Miryalguda) : will the Chief Minister be pleased to state:

(a) whether the Government will take over the lift irrigation schemes under Nagarjuna Sagar left canal established under cooperative sector according to the agreement made between the former Hyderabad and Madras Governments ;

(b) the steps proposed to be taken by the Government to acquire the presem 36 thousand acres of land out of the one lakh acres of land and to provide irrigation facilities to the remaining land;

(c) when the said schemes will be taken up by the Government ; and

(d) the action taken by the Government on the statement made by the then Major Irrigation Minister (that the Government are considering to take up the societies during the budget meetings of the year 1979-80 ?

ముఖ్యమంత్రి శ్రీ బి వెంకట్రామ్ :

(ఎ) ఈ విషయం ప్రభుత్వం తీవ్ర పరిశీలనలో ఉన్నది.

(బి) నాగార్జునసాగర్ ఎడమ కాలువల క్రింద 72/4 మైలువరకు సహకార రంగంలో 38,000 ఎకరాల భూమి స్థిరీకరణకుగాని తోడిపోత నీటి పారుదల పథకములు చేబట్టుటకు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. మిగిలిన భూమి విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషను తోడిపోత నీటిపారుదల పథకములను చేపట్టుచున్నది.

(సి) (డి) 18 తోడిపోత నీటిపారుదల సహకార సంఘాలను చేబట్టినపుడు ఆ సంఘముల బ్యాంకు అప్పులు, విద్యుచ్ఛక్తి బకాయిల తిరిగి చెల్లింపుల సంబంధంగా ఉత్పన్నమయ్యే ఆర్థిక బాధ్యతలను, వివరాలను తయారు చేయడానికిగాను, నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ ప్రధాన కార్యదర్శి, పూర్వపు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ కార్యదర్శి గారలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషను మేనేజింగు డైరెక్టరు చైర్మను సహకార సంఘాల రిజస్ట్రారు, బ్యాంకు ప్రతినిధులతో సమావేశములు ఏర్పాటుచేశారు. ప్రభుత్వం ఈ పథకాలను చేబట్టి, అమలు చేసే విషయంలో ఒక నిర్ణయానికి రావటానికై, పై వివరాలు తయారు చేయబడుతున్నాయి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి: 38 వేల ఎకరాలలో, సహకార రంగములో, యీ తోడిపోతల పథకం ప్రారంభించారని గౌ. మంత్రిగారు చెప్పారు. సహకార రంగములో ప్రారంభించినవన్నీ మూతబడ్డాయి. ప్రభుత్వం వాటిని తరువాత సీజన్‌లో స్వాధీనం చేసుకుంటే బాగుంటుందని మేము చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా, సుధాకరరావుగారు మంత్రిగా వుండగా కోరాము. కొద్ది రోజుల్లో వాటిని మేం చేపడతామని వారప్పుడు హామీ యిచ్చారు. ఆ ఓప్పందం ప్రకారం లెక్కలు చూడడానికి ఏళ్ళు పడుతూవుంటే, యీలోగా పంటలు నష్టపోతున్నారు రైతులు. అందువలన, వచ్చే సీజన్‌లోగా యీ సొసైటీలన్నింటినీ స్వాధీనం చేసుకుంటారా? లేకపోతే, కనీసం మీ లెక్కలు చూడడం పూర్తిఅయ్యేంతవరకు, యీ కరెంటు బిల్లులు, అప్పులకొరకు జప్తులు లేకుండా, మొత్తం వాటికి ఏ ఆటంకమూ లేకుండా నడపడానికి అవసరమైన చర్యలైనా తీసుకుంటారా? 5-40 P. M.

శ్రీ బి. వెంకట్రామ్: ఈ విషయం ఇంతకుముందు కూడా గౌ. సభ్యులు ప్రస్తావించినప్పుడు నేను వివరం తటస్థించింది ఈ విషయమై సమగ్రమైన పరిశీలన చెయ్యవలసిన అవసరంకూడా వుంది. ఈ శాసనసభ సమావేశం ముగిసేలోగా ఎవరైతే దీనిలో ఇన్‌వాల్వ్ అయి వున్నారో, ఆ శాసనసభ్యులను, అధికారులనుకూడా నేను పిలిచి చర్చచేసి, తగిన నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను. జూన్‌లోగా ఇరిగేషన్ ఫెసిలిటిస్ యివ్వడానికి డిపార్ట్‌మెంటల్ యాక్షన్ తీసుకుంటామని కూడా నేను మనవి చేస్తున్నాను.

—25

RECOGNITION OF ANDHRA PRADESH CLASS-IV EMPLOYEES UNION (P.W.D. ENGINEERING)

8040-(N) Q. Sarvasri Poola Subbaiah, Ch. Rajeswara Rao, Ch. Vittal Reddy, and D. Chinna Mallaiah: Will the Chief Minister be pleased to state:

(a) Whether it is a fact that Andhra Pradesh Class-IV Employees Union (P. W. D. Engineering) formed in year 1965 has been representing for its recognition;

(b) Whether it is also a fact that the Minister for Major Irrigation has declared the Union as recognised at an Annual Conference held on 3.6.1978;

(c) The reasons for not implementing the orders to recognise the Union; and

(d) Will the Government issue orders for its recognition atleast now?

ముఖ్యమంత్రి బి. వెంకట్రాం :

(ఎ) అవునండీ.

(బి) సంఘ అభ్యర్థన పరిశీలించబడగలదని హామీ ఇవ్వబడింది.

(సి) (డి) ఇంజనీరు-ఇన్-చీఫ్‌తో సంప్రదిస్తూ ఈ విషయం పరిశీలించబడుతున్నది.

శ్రీ పూల సుబ్బయ్య: యూనియన్ ప్రారంభించబడింది 1968లో. సంఘాన్ని గుర్తిస్తున్నట్లుగా మంత్రిగారు 3-6-78న చెప్పారు. ఇప్పుడు, యింకా యీ విషయం పరిశీలించబడుతున్నదని ముఖ్యమంత్రిగారు చెప్పడం అన్యాయం. అసోసియేషన్ అనేది ఫండమెంటల్ రైట్. ప్రభుత్వం దానిని ఎందుకని గమనించడం లేదు?

శ్రీ బి వెంకట్రాం : ఇది ఇంతపరకూ ఎందుకని పరిశీలనలో వున్నదో తప్పక పరిశీలన చేస్తాను.

శ్రీ పూల సుబ్బయ్య : అది ఫండమెంటల్ రైటు. వారంతా కలిసి యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు. మినిష్టర్ ఫర్ మేజర్ ఇరిగేషన్ '78 లోనే దానిని గుర్తిస్తున్నట్లుగా డిక్లేర్ చేశారు. దానిని అమలుజరుపడానికి ఏమిటి అడ్డం వస్తున్నది? ఆ కారణాలు చెబుతారా?

శ్రీ బి. వెంకట్రాం : ఇక్కడ నాకున్న సమాచారాన్నిబట్టి చూస్తే ఇంజినీర్ ఇన్ చీఫ్ నుండి సమాధానం రాలేదు. బోర్డ్ ఆఫ్ ఇంజినీర్సుకు. అందువల్ల ఆలస్యం అయిందనీ మాట చెబుతున్నారు. తప్పకుండా పరిశీలన చేస్తాను. ఈ విషయంలో తప్పకుండా వివరాలు తెలుసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య : ప్రశ్నలో బికి సమాధానంగా అవునని చెప్పారు. ఇంక అడ్డు వచ్చింది ఏమిటి? మళ్లీ ఇంజినీర్ ఇన్ చీఫ్‌ను అడగాలా? ఇంకా ఎవరెవరి అభిప్రాయాలు తెలుసుకోవాలనడమేమిటి? మంత్రిగారు చెప్పిన తరువాత, యింకా అభిప్రాయ సేకరణ ఏమిటి? యాన్యువల్ కాన్ఫరెన్స్‌లో మంత్రిగారు ప్రకటన చేశారూ అని అంటే-వారు అందరినీ సంప్రదించిన తరువాతనే ప్రకటన చేస్తారుగదా. మరల అభిప్రాయసేకరణ అనవసరం. కాబట్టి, చయర్మన్ ఆ యూని

యన్‌ను రికగ్నయిజ్ చేశామని మంత్రిగారు ప్రకటిస్తే భావ్యంగా వుంటుంది. అలా చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రాం : నాలుగేళ్లు అగిన సుబ్బయ్యగారు నాలుగు రోజులు ఆగలేరా ?

CONDOLENCE MOTION

At the Demise of Dr. G.S. Melkote, former M.L.A.

MR. DY. SPEAKER :—"This House places on record its deep sense of sorrow at the demise of Dr. G.S. Melkote, former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Late Dr. G. S. Melkote (Gopal Subbukrishna Melkote) was 81 when he died in Osmania General Hospital on 10th March, 1982. He was the last surviving front ranker of the east while Hyderabad State Congress and a Leader of Liberation struggle. Sri Melkote was born in Berhampur (now in the Orissa State), obtained degree in Medicine from the Osmania Medical College and set up practice in Hyderabad city. He participated in" Salt Satyagraha in 1930 and "No rent compaign" in Karnataka in 1931. He was imprisoned for his political activities in 1938, 1939 1942 and from 1947 to '48. He was in charge of the Action Committee of Hyderabad Freedom Struggle during 1947-48; a member of the Working Committee of Hyderabad State Congress between 1949-52 and also a Leader of Congress Seva Dal.

He was President of Hyderabad State Branch of INTUC from 1949 to 1952; All India General Secretary (1957–58) and president from 1964–65. He was elected to the first Hyderabad Legislative Assembly in 1952 and served as Minister for Finance, Public Works and Labour, in Dr. Burgula Ramakrishna Rao's Ministry. From 1957 to 1977 he was a member of Lok Sabha. He was President of Nutan Vidya Samithi which runs the New Science College and of Karnataka Sikshana Samithi which runs Nrupatunga High School and Sarak Kanyasala High School for girls and a Junior College.

During his last few years he developed ardent interest in Yoga. He promoted research in Yoga. He founded the Pathanjali Yoga Institute in Hyderabad. He was a member of Yoga Research Institute of Banaras Hindu University.

May his soul rest in peace.

The Motion was adopted Nem Con.

(The Members stood silence for two minutes).

ANNOUNCEMENTS.

1) RE—Panel of Chairman.

MR. DY. SPEAKER :– I am to announce to the House that I have nominated the following members to the panel of Chairman for Eleventh Session.

1. Smt. D. Indira.
2. Sri Shi Rao Shettkar.
3. Sri C. N. Reddy.
4. Sri K. Govinda Rao.
5. Sri V. Sobhanadreeswara Rao.
6. Sri B. R. Doraiswamy Naidu.

2) Re-nomination of Members to Business Advisory Committee.

MR. DY. SPEAKER :– Under Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh legislative Assembly, I nominate the following Members to be on the Business Advisory Committee for Eleventh Session :

1. Acting Speaker..Chairman.
2. Sri A. Madan Mohan, Leader of the House.
3. Sri K. Prabhakara Rao, Minister for Finance.
4. Sri M. Manik Rao, Minister for Roads & Buildings.
5. Sri Ch. Ram Bhupal Reddy, Minister for Panchayati Raj
6. Sri B.T.L.N. Choudary, Government chief whip.
7. Sri P. Sundarayya.
8. Sri G. Lachanna.
9. Sri Ch. Rajeswara Rao.
10. Sri S. Jaipal Reddy.

I am also to announce that Sri B. Venkatram, Chief Minister; Shri M. Venkaiah Naidu and Sri Sultan Salahuddin Owaisi are special invitees to the Committee.

STATEMENT BY THE CHIEF MINISTER

Re : Various cases of Land grabbing by Sri Ibrahim Khan and his associates.

5-50 P, M.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి : తమకు జ్ఞప్తి ఉండే ఉంటుంది. గత శాసనసభ సమావేశంలో ఆఖరు రోజున హోంమంత్రిగారు సభకు ఒక హామీ ఇచ్చారు. ఇబ్రహీం ఖాను వ్యవహారంపై ఈ సమావేశంలో మొట్టమొదటి రోజున అధికారికంగా ఒక ప్రకటన చేస్తామని చెప్పి ఉన్నారు. ఈ రోజున ఎట్టి ప్రకటన చేయలేదు. వారుకూడా ఇక్కడ లేరు. ఎజెండాలో ఆ విషయం లేదు. ఇది అధిక్షేపణీయమైన విషయం.

శ్రీ బి. వెంకట్రాం : గత సమావేశంలో హోంమంత్రిగారు ఇబ్రహీంఖాను విషయంలో ఒక ప్రకటన చేస్తామని చెప్పినమాట వాస్తవమే. ఈ రోజున వారు ఇక్కడ లేకపోయినప్పటికి లా అండ్ ఆర్డరు క్రింద నాకుకూడా సంబంధం ఉంది కనుక నేను సమాధానం తెలియచేస్తున్నాను. ఇంగ్లీషులో తయారై వచ్చిన ఈ సమా

ధానాన్ని తెలుగులోనికి ట్రాన్స్‌లేట్‌చేసి చెప్పడంలో జాప్యమైతే సభ్యులు అన్యథా భావించరని అనుకుంటాను. లాండ్ గ్రాబింగ్‌కు సంబంధించి పోలీసువారు సవివరంగా ఇన్వెస్టిగేట్ చేసిన తరువాత ఇబ్రహీం ఖాను, మరిద్దరు లాండ్ గ్రాబింగ్‌కు సంబంధించి చేసిన కార్యకలాపాలు పరిశీలనచేసిన తరువాత డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఈ క్రింది విధంగా రికమెండ్ చేసారు. ఇబ్రహీం ఖానును ఆయనతో ఎసోసియేట్ అయిన ఇద్దరు వ్యక్తులను ఎన్.ఎస్.ఏ క్రింద డిటైన్ చేయడం మంచిదని తరువాత ఒక స్పెషల్ కమిషనరును కాని ట్రిబ్యునల్‌నుకాని వేసి వచ్చిన కంప్లయింట్స్, ఎలిగేషన్సు అన్నింటిపైన ప్రవేటు వారిని కాని గవర్నమెంటువి కాని లోకల్ బాడీస్‌కు సంబంధించికాని జరిగిన లాండ్ గ్రాబింగ్‌కు సంబంధించిన అన్ని విషయాలపైన దర్యాప్తు చేయడం అవసరమని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు సూచన చేయడం జరిగింది. ప్రభుత్వం అందుకు సంబంధించిన వివరాలను పరిశీలన చేసిన తరువాత డి.జి.పి ఇచ్చిన రికమెండేషన్సుతో ఏకీభవించడం జరిగింది. ఆ నిర్ణయాను సారం కమిషనర్ ఆఫ్ సిటీ పోలీసు మహమ్మద్ ఇబ్రహీం ఖానును ఆయన ఎసోసియేట్స్ అయిన రయాసుద్దీన్ సిద్దికి, నజీబ్‌బిన్ మజీద్‌ను ఎస్.ఎస్.ఏ క్రింద డిటైన్ చేయడం జరిగింది అని మనవి చేస్తున్నాను. కమిషన్ ఆఫ్ ఇంక్వైరీ యాక్ట్ క్రింద సుశీల్‌కుమార్, ఐ.ఏ.ఎస్ గారిని స్పెషల్ కమిషనరుగా వేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన అన్ని కంప్లయింట్స్‌మీద వారు ప్రోబ్‌చేసి ఒక వివరణాత్మకమైన రిపోర్టును ప్రభుత్వానికి పంపవలసిందిగా ఆదేశించడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి: ఈరోజు శాసనసభా సమావేశం ఉంటే నిన్ననే వారిని అరెస్టుచేయడం జరిగింది. శాసనసభ అంటే అంత మాత్రమైనా భయం ఉన్నందుకు సంతోషం.

శ్రీ బి వెంకట్రాం: భయంకంటె హృదయపూర్వకమైన గౌరవం ఉంది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి: అంతకుముందే ఎసిబి రిపోర్టు సబ్‌మిట్‌చేసారు. గత సమావేశంలో సిఐడి రిపోర్టును సభా సమక్షంలో పెట్టాలని కోరడం జరిగింది. ఇప్పుడే పెట్టలేము, పరిశీలించిన తరువాత పెట్టగలుగుతామని చెప్పడం జరిగింది. ఇప్పుడు పరిశీలన పూర్తి ఐనది. డిజిపి రికమెండేషను ప్రకారం ఇంక్వైరీకూడా పెట్టారు. ఇప్పుడు ఎసిబి ప్రిలిమినరీ రిపోర్టు సభా సమక్షంలో పెట్టడానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నారు? ఎన్.ఎస్.ఏ క్రింద అరెస్టుచేసి ఏదో పెన్సేషనల్ చర్య తీసుకున్నామని ప్రభుత్వం సంతృప్తి పడుతున్నట్లు ఉంది. **Arrest under N. S. A. is not the same as prosecution – much less conviction.** ఎన్.ఎస్.ఏ క్రింద అరెస్టు ఐనంతమాత్రంచేత పని పూర్తికాదు. వారిని ప్రాసిక్యూట్ చేయడానికి ఏమి చర్య తీసుకుంటున్నారు? ఎసిబి రిపోర్టు వివరాలు సభా సమక్షంలో పెడతారా?

శ్రీ ఎం. ఓంకార్ : క్రొత్త ముఖ్యమంత్రి రాగానే ఈ మాత్రమైనా చర్య తీసుకున్నందుకు అభినందిస్తున్నాను. **Something is better than nothing.**

శ్రీ ఎ వాసుదేవరావు : ముందు ముందు ఇంకా మంచి వార్తలు వింటారు.

6-00 P. M.

శ్రీ ఎం. ఓంకార్ : మంచిది, మాకూ వినాలనే కుతూహలం ఉంది. కాని ఈ యాక్షన్ జరిగిన తీరు మాకున్న భయ సందేహాలను తెలియచేయవలసి ఉంది. ఆకస్మికంగా రాత్రి చేసారు. చేయకుండా ఉండడంకంటే చేయడం మంచిదే. అంత వరకు సమర్థిస్తున్నాను నేను ఒక మిమొరాండం ఇస్తాను. మొత్తం 27 ఎలిగేషన్సుతో కూడిన తీవ్రమైన విషయం ఇది. మాకు దొరికిన సమాచారంబట్టి ఏదో ఒకటి రెండు కోట్ల వ్యవహారం అనుకుంటే ఇప్పుడు చూస్తే దానికి ఒకటి రెండు సున్నాలు చేర్చవలసి వస్తుందేమో అనిపిస్తున్నది. సిటీ సివిల్ కోర్టు పైలులో ఒ.ఎస్. 45/ 1970లో ఆయన్ను ప్రాసిక్యూట్ చేయాని చెప్పడం జరిగింది. ఆధారం ఏమిటంటే శ్రీమతి హబీదున్నిస్సా, రెవెన్యూ కోర్టు మెంబరు సయ్యద్‌అలీ గారి భార కంప్లయింటుమీద కోర్టు విచారించి కోర్టు చెప్పడం జరిగింది. రికార్డు టాంపర్ చేయడంవంటి తీవ్రమైన మోసాలు చేసాడని చెప్పి డిక్రిఇస్తూ క్రిమినల్‌గా ప్రాసీడ్ కావాలని అన్నారు. ఇంత వరకు దానిపై ఎట్టి చర్య లేదు. దానినికూడా పంపిస్తున్నాను.

ఇంతవరకు ఇంత తీవ్రమైన కేసులపైన చర్య తీసుకొనకుండా గమ్మున ప్రభుత్వం కూర్చొనివున్నది అంటే ఎక్కడికక్కడ హుష్ ఆఫ్ చేయడానికి ప్రయత్నము చేస్తున్నారా అనే అనుమానము మాకు కలుగుతున్నది. ఏదో హడావుడిగా వానిని నాసా క్రింద బుక్‌చేస్తే ఆందోళన తగ్గుతుందని అనుకొంటున్నారు. కాని ఆందోళన ఒక్కటే కాదు. ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. రిటైర్డ్ మిలిటరీ కమాండర్స్ మొదలైన ఉన్నతాధికారులను మోసముచేసిన మహామహుడు ఆయన. వారిని రక్షించేవారు కూడ అంత పెద్ద మోతాదులో అర్హత కల్గిన ఉన్నతాధికారులు వాని వెనుక వున్నారు. ఇది చాల తీవ్రమైన విషయము. సిబిసిఐడి ఎంక్వయిరీ కొన్ని కేసులపరకే పరిమితమై వున్నాయి. అన్ని కేసులమీద విచారణ తీసుకొనలేదని పోయినసారి చెప్పాము. అన్ని కేసులమీద విచారణ జరుగుతున్నట్లు ఈరోజు ముఖ్యమంత్రిగారు చేసిన స్టేటుమెంటులో కూడ చెప్పలేదు.

The setting up of a Special Commissioner or Tribunal to probe and enquire into all complaints and allegations made in regard to land grab eigher from private land owners or from Government or local bodies.

అని అన్నారు. ఇది జ్యుడిషియల్ ద్వారా కాదు జరగవలసినది. ఇంతవరకు ముఖ్యమైన కేసులను ఖచ్చితముగా సిబిసిఐడికి కాని అంతకంటె ఉన్నతమైన శాఖ ఏదైనా వుంటే దానికి గాని యివ్వడం జరగాలి. ఇన్‌కమ్‌టాక్స్ రెయిడ్‌లో చాలా ఆక్షేపణకరమైన పత్రాలు, స్మగ్లింగ్‌కి సంబంధించి ఆస్తి కాజేసిన పత్రాలు ఎన్నో వున్నాయి. క్రిమినల్ సైడ్‌న ప్రాసీడ్ కావడానికి చాల అవకాశాలు వున్నాయి. యావజ్జీవ కారా

గార శిక్షకు తగ్గకుండా శిక్ష పడేదానికి కావలసిన నేరాలు వారిపైన వున్నాయి. స్పెషల్ కమీషన్‌ను ఎంక్వయిరీ కమీషన్‌గా ఏర్పాటుచేస్తుందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కన్నీటి తుడుపుగా ఉపయోగించే ప్రయత్నముగా వుంచనే భయ సందేహాలను వ్యక్తపరుస్తున్నాను. అందుపల్ల సమర్థవంతంగా ఎంక్వయిరీ జరగ డానికి సిబిఐ కి గాని, మరొక ఉన్నత సంస్థకుగాని అప్పగించి, పూర్తిఅయిన కేసుల విషయంలో చర్య తీసుకునేదానికి ప్రొసీడ్‌కావడం మంచిదని మా అభిప్రాయము.

శ్రీ గౌతు లచ్చన్న : ఒక ప్రక్క డిటెయిన్ చేస్తూ ఎంక్వయిరీ కమీషన్ వేశామన్నారు. ప్రైమా ఫేసీ విచారణలో కొన్ని నేరాలు ఋజువైనట్లుగా కన్పిస్తు న్నది. దానిమీద ప్రాసిక్యూషన్ ప్రారంభించి, ఋజువు కాని వాటిపైన విచారణ జరుపుతూ వుంటే సరిపోతుంది. ఇప్పుడు డిటెన్యూగా వున్నాడు. హైకోర్టుకో రిట్ ఫైల్ చేసి విడుదల కావటానికి ప్రయత్నము చేసుకొంటాడు. డిటెన్షన్ ఋజువైతే తప్ప హైకోర్టు కన్ఫర్మేషన్ వుండదు. ఋజువు కాని కేసులు వుంటే వాటిపైన ఎంక్వయిరీ జరిపించి, ఋజువైన వాటిపైన ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడము అవ సరము. దానికి ముఖ్యమంత్రి గారు చర్య తీసుకొంటారా ?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : పాయింట్ 4 లో

In regard to setting up of a Special Commission, orders have been issued appointing Sri Sushil Kumar, I.A.S, as special Commissioner under the Commission of Enquiries Act to prove all these complaints and submit a detailed report to the Government.

స్పెషల్ కమీషన్‌ని ఏర్పాటు చేసి ఎంక్వయిరీ చేయిస్తామని చెప్పడముతో ప్రైమాఫీసీ కేసు ఎస్టాబ్లిష్ అయినదని స్పష్టముగా తెలుస్తున్నది అస్థిని దుర్వినియోగము చేసి నంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినారు అని ఋజువైన తర్వాత, ఒక గౌరవ పద్ధతిలో నాసాక్రింద అరెస్ట్ చేసి జైలుకో పెట్టి విచారణ చేయడము కంటె ఋజు వైన కేసులకో అయినా వెంటనే ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడం అవసరము మిగతా వాటిని సంబంధించి క్రిమినల్ చర్య తీసుకొనడానికి మొదలుపెట్టాలి. కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ అనే పద్ధతిలో చాలాకాలము పొడిగించటము మంచిది కాదు. క్రిమినల్‌గా ట్రీట్ చేసి వెంటనే చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు : ఇబ్రహింఖాన్‌ని నాసా క్రింద అరెస్ట్ చేశా మన్నారు. అతనిమీద అనేక కంప్లెయింట్స్ సైఫాబాద్, రామచంద్రాపురం, ముషీ రాబాద్, సైదాబాద్ పోలీసు స్టేషన్సులో ఫైల్ చేయబడి వున్నాయి. వాటిని అన్నింటిని పోలీసులు విత్‌డ్రా చేసినట్లు మాకు తెలుస్తున్నది ఈ పోలీసు స్టేషన్సులలో వున్న కంప్లెయింట్స్‌ని పోలీసు డిపార్టుమెంటు వారు ఎందుకు విత్‌డ్రా చేశారనేది తెలుసుకొని దానికి బాధ్యులైన పోలీసు అధికారుల మీద గట్టి చర్య తీసుకొనే విషయాన్ని శ్రీ రావణ్‌కుమార్‌గారు పరిశీలించాలని కోరుతున్నాను.

شری سلطان صلاح الدین اویسی ۔ جناب اسپیکر اس سلسلے میں یہ کہنا چاہتا ہوں کہ ان کو این۔ ایس ۔ اے کے تحت گرفتار کرنے کی کیا ضرورت تھی۔ اگر آپ سمجھتے ہیں کہ ان پر الزامات ہیں تو مقدمہ چلائیے ۔ این۔ ایس۔ اے کے تحت پکڑنے سے کوئی چیز حاصل نہیں ہوگی۔ اب جب کہ پورے واقعات آپ کو معلوم ہو چکے ہیں تو ان پر مقدمہ چلائیے۔ گذشتہ چار روز سے حیدرآباد کے اخبارات میں ان کے بیانات آرہے ہیں وہ سابقہ چیف منسٹر صاحب کے متعلق ہیں ان کا کہنا ہے کہ وہ میرے پاس آکر پیسے مانگے لیکن میں نے جھولی میں پیسے ڈالنے سے انکار کر دیا۔ یہ بیانات اخبار "خون ناب" میں شائع ہو رہے ہیں ۔ میں چاہونگا کہ ان باتوں کی بھی انکوائری ہونا چاہیئے۔ اتنا بڑا کام کوئی آدمی نہیں کر سکتا جب تک کہ اس کے پیچھے کوئی پولیٹیکل سپوٹ نہ ہو ۔ آپ اصل آدمی پر ہاتھ ڈالئے جو پولیٹیکل لوگ ان کی سپوٹ کر رہے ہیں ان کو بھی پکڑیئے۔ ورنہ ایسے معاملوں میں یہ ہوتا ہے کہ پولیٹیکل لوگ کچھ آدمیوں کو سامنے رکھ کر کام نکال لیتے ہیں۔ یہ لوگ خود تو مزے میں رہتے ہیں لیکن دوسرے لوگ پھنس جاتے ہیں۔ یہ بھی کہا گیا کہ ان کے پاس سے ایک فائیل حاصل کی گئی جس میں ان پولیٹیکل لوگوں کے نام ہیں جن کو پیسہ دیا گیا۔ اس لیے میں یہ کہونگا کہ کوئی ایک آدمی اتنا بڑا کام نہیں کر سکتا جب تک کہ اس کو پولیٹیکل سپوٹ حاصل نہ ہو۔ این۔ ایس۔ اے کے تحت پکڑنا کوئی ٹھیک سی بات نہیں ہے ۔

శ్రీ పి. జనార్ధనరెడ్డి : ఈ స్పెషల్ కమీషన్ దేనిమీద ఎంక్వయిరీ చేస్తారనేది స్పష్టముగా లేదు. ఒవైసీ గారు చెబుతూ దీనివెనుక పొలిటికల్ ఎలిమెంట్స్ వున్నాయి. ఎక్స్ చీఫ్ మినిష్టరు బృందము దీనివెనుక వుందని స్పష్టముగా చెప్పారు. రాజకీయ నాయకులుకూడ ఈ ఎంక్వయిరీలోకి రాగలుగుతారా అనేది కూడ సమాధానము చెప్పాలి.

రెండవది ఆయన మీద క్రిమినల్ కేసులు కోర్టులో పెండింగు వున్నాయి. కోర్టులలో లేని కేసులను మాత్రమే విచారణా కమీషన్ తీసుకుంటుందా అనే విషయం కూడా తెలియచేయాలి. ఇతనివల్ల పాత బృందం లాభపడింది. కొత్త బృందం కూడా లాభపడటానికి చూస్తే దేశం నష్టపడుతుంది. కమీషనర్ చిన్నవాడు. చీఫ్ జస్టిస్ లాంటి పెద్ద మనిషిని వేసి విచారణ చేయిస్తే దర్యాప్తు సరిగా జరుగుతుంది కాని ఇటువంటి చిన్న మనుష్యులతో జరగదని మనవి చేస్తున్నాను. 6-10 p.m.

శ్రీ బి. రామారావు : అధ్యక్షా, ఈరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతుండగా నిన్ననే వాటిని నేషనల్ సెక్యూరిటీ యాక్టు క్రింద అరెస్టు చేయడం చూస్తే ఏదో ఆలోచన పెట్టుకొని చేయడం జరిగిందా అన్న అనుమానం కలుగుతున్నది. 8-3-82వ తేదీని జంట నగరాల వెల్ఫేర్ అసోసియేషన్ వారు ముఖ్యమంత్రి గారికి ఒక మెమొరాండం ఇచ్చి, శాసనసభ్యులకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా కాపీలు పంపారు. బహుశా అది మీ దృష్టికి కూడా వచ్చి ఉండుండకుండున్నాను. నాకు వచ్చిన కాపీని పత్రికల వారికి ఇచ్చాను. నేషనల్ సెక్యూరిటీ యాక్టు క్రింద చర్య తీసుకున్నంత మాత్రాన సరిపోయే పరిస్థితి కాదు. పేదలకు నంబందించిన ధనాన్ని బోగస్ సొసైటీ పేరుతో రసీదులు ఇచ్చి సంపాదించాడు. ఇతనిపై చాలా కేసులు వున్నాయి. గత అసెంబ్లీకి కూడా ఈ విషయం వచ్చింది. ఇతనిపై పూర్తి దర్యాప్తు జరగాలంటే ఇది సరిపోదు. భూముల కొన్నవారు, వారి పేరుపై రిజిష్టర్డ్ డాక్యుమెంట్స్ వున్నవారు ఎక్కడకూ వెళ్ళలేని పరిస్థితిలో వున్నారు. మునిసిపాలిటీ పర్మిషన్ లేకుండా అనాధరైజ్డ్ కన్స్ట్రక్షన్స్ జరుగుతున్నాయి. జంట నగరాల స్పెషల్ ఆఫీసర్ నిలుపుదల చేసిన వాటిని కూడా కొనసాగిస్తున్న వాటిలో రాజకీయ నాయకుల ప్రమేయం వుందని సలాహుద్దీన్ ఒవేసి గారు చెప్పారు. దీనిపై సరైన దర్యాప్తు జరపాలి. నేషనల్ సెక్యూరిటీ యాక్టు క్రింద అరెస్టు చేసినంత మాత్రాన సరిపోదు. సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోకపోతే జంట నగరాలలోని చాలామంది తమ డబ్బు కోల్పోయే ప్రమాదం వుంది కనుక అతనిపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. రంగారావు : అధ్యక్షా, నేను వివరాలలోకి పోదలుచుకోలేదు, ప్రభుత్వం తీసుకున్న చర్య ఎంతవరకు సరైనదనే విషయం గురించి మాత్రమే మనం చేస్తాను. జాతీయభద్రతా చట్టం క్రింద అరెస్టు చేయడం అంటే అతనిని గౌరవించడమా? అతనిని క్రిమినల్ యాక్టు క్రింద అరెస్టు చేయాలి. జాతీయనాయకులను చేసినట్లు జాతీయభద్రతా చట్టం క్రింద చర్యలు తీసుకోవడం సరైనది కాదు. కనుక

ఇతనిపై గట్టి చర్యలు తీసుకొని సరైన దర్యాప్తు జరిపించకపోతే రాష్ట్రం చాలా నష్టపడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకట్రామయ్య : ముఖ్యమంత్రి గారు నాసా క్రింద అరెస్టు చేశామని చెప్పారు. నాసా క్రింద అరెస్టు చేసిన తర్వాత ఆర్టికల్ 226 క్రింద సిటిజన్ రెడ్ ఫ్రంది ఆఫ్ మాండమస్‌కు కాని, లేదు హెబియస్ కార్పస్ క్రింద కాని జ్యూరిస్డిక్షన్ హైకోర్టుకు వెడుతుంది. అక్కడ నిర్ణయం చేసిన తర్వాత సబ్జెక్టు సాటిస్ఫ్యాక్షన్‌లో లోపం వున్నప్పుడు అన్నీ కొట్టేస్తారు. అలాంటప్పుడు కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్టు క్రింద మనం ఏమి సాధించదలుచుకున్నామో అర్థం కావడం లేదు. ఈ రెండూ కాంటిడిక్టరీగా వున్నాయి. దీనిలో పనిష్‌మెంటు లేకుండా తప్పించుకోటానికి అవకాశం వుంది. కనుక ఈ రెంటి అంతరార్థం ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. జంగారెడ్డి : జాతీయనాయకులను అరెస్టు చేసినట్లుగా ఈయనను నాసా క్రింద అరెస్టు చేయటం ఏమిటి ? నాలుగు పోలీసు స్టేషన్స్‌లో ఇతనిపై కేసులు వున్నాయి. వాటిపై చార్జిషీటు పెడితే బాగుంటుంది. కమీషనర్ రిపోర్టు ఈ మంత్రి వర్గం వుండగానే వస్తుందో రాదో తెలియదు. ఈ మంత్రివర్గం వుండగానే రిపోర్టు వచ్చేట్లు చూసి పోలీసు స్టేషన్స్‌లో వున్న కేసులపై చార్జిషీటు ఇప్పవలసిందిగా కోరుతున్నారు.

శ్రీ డి. సత్యనారాయణ : అధ్యక్షా, ఇబ్రహీంఖాన్ లాంటివారు రాష్ట్రంలో చాలామంది వున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అక్రమ వ్యాపారం చేస్తున్న దుష్టశక్తులను అరికట్టటానికి, నిర్మూలించటానికి ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. కోర్టునుండి తప్పించుకొనే అవకాశాలు వుంటే అందుకు అవకాశం లేకుండా చట్టాన్ని సవరించవలసి కూడా వుంది. విశాఖపట్టణంలో కూడా 50 ఎకరాల ప్రభుత్వ భూమిలో అర్ధరాత్రికి అర్ధ రాత్రి పాకలు వేసి డబ్బులు వసూలు చేసుకున్న కేసులు వున్నాయి. నాసా కానివ్వండి, మీసా కానివ్వండి, చట్టాన్నుండి తప్పించుకోకుండా వుండటానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని శిక్ష పడేట్లుగా అవసరమైతే చట్టాన్ని సవరించి అయినా గట్టి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, నాకు జ్ఞాపకం వున్నంతవరకూ గత సమావేశంలో ప్రభుత్వ భూములను అన్యాయంగా ఆక్రమించుకున్న పెద్ద మనుష్యులపై చర్య తీసుకోటానికి ఇప్పుడున్న చట్టం వల్ల లాభం లేకుండా వుంది. కోర్టులు బెయిల్ ఇవ్వడం, స్టేలు ఇవ్వడం జరుగుతున్నది కనుక మేము ప్రత్యేకంగా చట్టం తీసుకురాబోతున్నామని అయ్యపురెడ్డి గారో మరొకరో చెప్పినట్లు వున్నారు. అటువంటి తప్పుడు పనులు చేసినవారు కోర్టుకు వెళ్ళినా బయటకు రావడానికి వీలులేకుండా చట్టం తీసుకురావటానికి ఆలోచిస్తామని చెప్పారు. అది ఏమి చేశారో తెలియదు. ప్రాసిక్యూట్ చేసినా ఉపయోగంగా వుంటుందనుకోవటం లేదు నాసా కూడా అనవసరమే. ముందుగా అటువంటి వ్యక్తుల ఆస్తులను జప్తు చేసి కోర్టులో రుజువు చేసేవరకూ

వారి ఆస్థి వారి స్వాధీనంలో లేకుండా చేయాలి. ఆస్థి అతని స్వాధీనంలో వుంచే డబ్బుతో తప్పించుకునే అవకాశం వుంది. ఇబ్రహింఖాన్ కావచ్చు, మరో రావు కావచ్చు, రెడ్డి కావచ్చు, శాస్త్రి కావచ్చు. ఎవరైనానరే ఇటువంటి తప్పుడు పనులు చేస్తే కోర్టులో బెయిలు ఇవ్వకుండా, వారి ఆస్థిని వారు ఉపయోగించుకోకుండా వుండటానికి తగిన చట్టం తీసుకురాకపోతే ప్రయోజనం వుండదు. శాసనసభ్యులు, నాయకులుగా వున్నవారు ఒక పెద్ద మనిషి ఈ విధంగా చేశాడని బహిరంగంగా చెప్పారు. వారు ధైర్యంగా చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను. అలా చెప్పిన నాయకులను, శాసనసభా నాయకులను వారి గ్యాంగు వారు హత్య చేయకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోకపోతే ఇక శాసనసభలో కూడా చర్చించడానికి వీలులేని పరిస్థితులు ఏర్పడతాయి కనుక పోలీసు డిపార్టుమెంటు కనీసం ఈ విషయంలో నైనా శాసనసభ్యులకు తగిన రక్షణ కల్పించేట్లు చర్యలు తీసుకోవాలి.

ఈ శాసనసభ వేదికలో తప్పులను బయటపెట్టినవారికి ఏ అపాయం రాకుండా 6-20 P.M.
చూడాలి. అట్లా చేసినవారిపైన యిదివరలో అనేకసార్లు అనేక సంఘటనలు జరిగాయి. వాటి వివరాల్లోకి పోవటం లేదు ఈ విషయములో ప్రభుత్వము తగు జాగ్రత్తలు తీసుకోడానికి ఆలోచన చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రాం : అధ్యక్షా, గౌరవసభ్యులు అందరు చెప్పినటువంటి విషయాలు అన్నింటిని కూడ నేను సాకల్యంగా వినటం జరిగింది. ప్రభుత్వానిది గాని స్థానిక సంస్థలది గాని ప్రైవేటువారిది గాని ఎవరిది అయినా కూడ దురాక్రమణ చేసే ల్యాండు గ్రాబింగ్ రాకెటింగును అరికట్టాలనే దాని విషయములో ఇప్పటివరకు మాట్లాడినటువంటి గౌరవ సభ్యులందరికి ఒకే అభిప్రాయం వున్నందుకు, వారు, ప్రభుత్వానికి వున్న అభిప్రాయంతో ఏకీభవిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వాస్తవానికి యింత జాప్యం ఎందుకు అయించనే మాట అన్నారు. ఆ మాటకు నేను సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. నా దృష్టికి రాగానే యిది జరిగిందనీ మాటను మనవి చేస్తున్నాను. అయితే గౌరవసభ్యులు యిలాంటి అక్రమాలు చేసే వారిని ఏవిధంగా కూడ క్షమించరాదని అలాంటి అక్రమాల భారినుండి సామాన్య ప్రజానీకాన్ని తప్పించాలని ముఖ్యంగా పేద ప్రజానీకాన్ని తప్పించాలని, యింటి స్థలాలకు వీధులు నోచుకోలేని పరిస్థితిలో వున్నప్పుడు అన్యాయం జరుపుతూ యిట్టా రాకెటుగా తయారై ముఖ్యంగా పట్టణాల్లో యా విధంగా స్థలాలు ఆక్రమించుకొని పెద్ద వ్యాపారం చేస్తున్నారని వారు ఎంత ఆవేదన పడుతున్నారో నేను అంతే ఆవేదన పడుతున్నాను. ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన తరువాత మొట్ట మొదటగా చెప్పిన విషయం ఏది అన్నది గౌరవ సభ్యులకు జ్ఞాపకం చేస్తున్నాను ఒకవైపు 40 గజాలు స్థలం వుండటానికి లేకుండా గుడిశె కట్టుకోడానికి స్థలం లేకుండా, చిన్న ఉద్యోగాలు చేసేవారికి స్థలం కొనుక్కోడానికి స్థలం కేటాయింపబడకుండా వున్న పరిస్థితులలో వున్నటువంటి స్థలాన్ని పలుకుబడి వున్నందువల్ల లేక స్థానికంగా అధిక వత్తిడులు తీసుకురాగల పరిస్థితులు వుండడం వల్ల గాని యిరకంగా దురాక్రమణ చేసుకొని దాని ద్వారా లక్షలు, కోట్లు సంపాదించేవారిని ప్రభు

త్వం ఎప్పుడు కూడ క్షమించదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ విషయములో ప్రభుత్వము ఎప్పుడు కూడ ఒక వ్యక్తి - ఏ వ్యక్తి అయినాసరే - యిలా చేశాడని రుజువు చేస్తే తక్షణమే చర్య తీసుకోడానికి ప్రభుత్వం ఉద్యుక్తమై వుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు ఒవైసి గారు మాట్లాడినప్పుడు ఉర్దూలో మాట్లాడినారు, నాకు అర్థం అయినంతవరకు వారు చెప్పిందేమంటే, ఒక ఉర్దూ పత్రికలో నలుగురు యిలాంటి వారిమీద సమాచారం వచ్చిందని, వారి మీద చర్య తీసుకుంటారా లేదా అని అడిగినట్లు నేను అర్థం చేసుకున్నాను. నేను అర్థం చేసుకున్నట్లు అదే అయితే, ఆ వుర్దూ పత్రికను నేను తెప్పించుకుంటాను, చూస్తాను. ఒక ఓషయం మనవి చేస్తున్నాను. అందులో వుండే వివరాలను సక్రమంగా సమగ్రంగా విచారణ చేయకుండా ప్రభుత్వం చర్య తీసుకోవడం మంచిది కాదు. కొంత మంది కార్పణ్యంతో ఒకరిని యిబ్బంది పెట్టే దృష్టితో కేవలం ఎలిగేషన్సు చేసే పరిస్థితి వుంటుంది. నిజంగా వారు ఆ పని చేశారని రుజువు అయితే తక్షణమే ప్రభుత్వం చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఇంకా వారి వద్ద సమాచారం వుంటే యిస్తే కూడ - వారు ఎంత పెద్దవారు అయినా చిన్నవారు అయినా - ప్రభుత్వానికి యీ విషయములో విచక్షణ లేదని మనవి చేస్తున్నాను. అయితే నాసాక్రింద ఎందుకు పెట్టారనే మాట వచ్చింది, యీ స్పెషల్ కమీషనరును ఎందుకు వేశారనే మాట వచ్చింది. సభ్యులు చట్టం తెలిసినవారు చాలామంది ఉన్నారు. అయితే ఒక విషయం మాత్రం మనవి చేస్తున్నాను. కొన్ని విషయాలలో తక్షణమే యితరత్రా ఏ పరిస్థితులకు దారి తీయకుండా వుండేందుకు కొన్ని చర్యలు తీసుకోవలసి వస్తుంది. ఒక యాక్టు క్రింద చర్య తీసుకుంటే మరొక యాక్టు క్రింద ప్రాసిక్యూట్ చేయడానికి లేనే ఆంక్ష లేదనేది గౌరవ సభ్యులకు అర్థం అవుతుంది, తెలిసి వుంటుంది. స్పెషల్ కమీషనరుగా ఒక వ్యక్తిని వేయడానికి కారణం ఏమంటే ఒక వ్యక్తి అనేక తప్పులు చేశాడన్నప్పుడు కొన్ని ఎలిగేషన్సు వున్నప్పుడు ప్రాసిక్యూట్ చేయడానికి తగినంత ఆధారం వుండేందుకు కట్టుదిట్టంగా స్పిన్ చేసుకోడానికి అవకాశం కలుగాలి. ఫ్యాక్చువల్ డిటేల్సు కావాలి. వాటి అన్నింటిని సమగ్ర రూపములో పెడితే తప్ప ప్రాసిక్యూషను చేయించిన కోర్టు ముందు నిలబడు - సరైన విధంగా రుజువు చేస్తే తప్ప అనేది గౌరవ సభ్యులకు తెలుసు. కాబట్టి కేవలం ఒక ఎలిగేషను మీద యాక్టు చేయడం గాని, తగిన సమాచారం ధగ్గర పెట్టుకోకుండా ప్రాసిక్యూషను చేయడం గాని పటిష్టకరమైనటువంటి చర్య కాదనే దానితో గౌరవ సభ్యులు ఏకీభవిస్తారు. ఎందుకు యీ కమీషనరును వేశామంటే అతను చేసిన పనులు అనేకం వున్నవనేది ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఇంకా సమాచారం వుందని గౌరవ సభ్యులు చెప్పారు. యింకా వుండవచ్చు. అయితే ఏమేమి చేశారు ఎవరెవరు దానివల్ల ఎఫెక్ట్ అయినారు, ఎలాంటి ప్రాసిక్యూషనులో యిరుక్కున్నారు ఆ ప్రాసిక్యూషను డిటేల్సు ఏమిటి అనే సమగ్ర స్వరూపము తీసుకురాకపోతే ఆ ప్రాసిక్యూషన్ సక్సెస్‌ఫుల్ కాచనేది గౌరవ సభ్యులకు తెలుసు. అలాంటి ల్యాండు గ్రాబర్స్ మీద, రాకెటీర్స్ మీద తీసుకునే చర్యలకు యిది నాంది అనేది గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. సుందరయ్య గారు చెబుతూ డబ్బును పెట్టి తప్పించుకోకుండా వారి

ప్రాపర్టీస్‌ను ఫ్రీజ్ చేయకూడదా అనే సలహా యిచ్చినట్లు అర్థం అవుతుంది. అంతే గాదు, అలాంటి పెద్ద మనుష్యులు ఎంత దూరం అయినా పోతారు, ఎలిగేషన్స్ చెప్పేవారికి రక్షణ యివ్వాలని వారు అన్నారు. అలాంటి మనుష్యుల బారినుండి రక్షించడానికి తప్పకుండా లా అండ్ ఆర్డరు పటిష్టంగా మేంటేన్ చేస్తూ ప్రజలను దోచుకునే మిడిల్ మెన్ ఆక్టోపస్‌ను అరికడుతూ, ప్రజలను కాపాడటానికి ప్రభుత్వ ముతో తోడ్పడేవారికి ప్రభుత్వం రక్షణ యిస్తుందని మనవి చేస్తున్నాను. ప్రజలు అనేక రకాల బాధలు అనుభవిస్తూ దిన దిన గండం నూరేళ్ల ఆయుస్సులాగా వుంటున్న విషయం తెలుసు. ఒక వ్యక్తి కష్టపడి తన డబ్బు పెట్టుకొని స్థలం కొనుక్కుంటే మరునటి రోజు మరొకడు వచ్చి యిది నాది నీది కాదు అని దాష్టీకం చేసి డబ్బు తీసుకున్న సంఘటనలు వున్న విషయం నాకు తెలుసు. కాబట్టి అలాంటి విషయాలలో ప్రభుత్వం ఏవిధంగాను నిర్లక్ష్యం చేయదని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులకు యింకొక విషయం చెప్పాలి. ఇంతకుముందు యిలాంటి చట్టం తీసుకురావాలని చెప్పాకనే మాటను చెప్పారు. వారు ఏమి చెప్పారో తప్పకుండా పరిశీలన చేస్తాను. అంతేగాదు. నాకున్న సమాచారమును బట్టి మహారాష్ట్రలో అలాంటి ఆర్డినెన్సును యిస్యూ చేశారని వింటున్నాను. ఆ వివరాలు తెప్పించుకొని అలాంటి లాండు గ్రాబర్స్ ఆటను కట్టించడానికి తగిన చర్య తీసుకోడానికి ప్రభుత్వం వెనుకాడదు. పటిష్టమైన చర్య తీసుకోవడములో ప్రభుత్వము వెనుకాడదని మనవి చేస్తున్నాను.

శ్రీ రామారావు గారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. వారిని నాసా 6-30 P.M.
క్రింద ఎందుకు అరెస్టు చేశారో అర్థం కావటం లేదు. ఇందులో ఏమి ఉందోనని అన్నారు. అందులో ఏమీ లేదు. అరెస్టు చేయకనికి వారిని అరెస్టు చేయలేదని, వారిని అరెస్టు చేయాలని - దాని క్రింద 24 గంటలలో దానిని అమలు చేయటం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ చర్యలో ఏ రకమైన పొరపాటు ఉద్దేశం లేదని కూడా మనవి చేస్తున్నాను. ఇటువంటి వారు ఇట్లాగ చేస్తారనే విషయం రుజువు అయితే ప్రభుత్వం నిర్లక్ష్యం, అలక్ష్యం చేయదని మనవి చేస్తున్నాను. **The information given by the Hon Member is noted down by me. It will be checked up.**

శ్రీ జి. లచ్చన్న : ముఖ్యమంత్రి గారు విచారణ ఇచ్చారు. ఆయన చేసిన నేరాలలో కొన్ని కోర్టులకు వెళ్ళాయి. ఇంకా కొన్ని పరిశీలన జరిగాయి. అవి కోర్టుకు వెళ్ళడానికి తగిన అవకాశాలు లేవని ముఖ్యమంత్రి గారు భావిస్తున్నారా?

శ్రీ వి. వెంకట్రామ్ : అలాగ భావించడం లేదు. ఆరోపణలు చేయబడ్డాయి. అవి కోర్టులో కూడ వెళ్లే విధంగా తగిన ఆధారాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ వివరాలు కావాలి, అవి తెలుసుకొని సరైన పద్ధతిలో దాఖలుచేసి ప్రాసిక్యూషను చేయాలనే విషయం మీకు కూడా తెలుసు. ఆ విధంగా సమగ్రమైన పరిశీలన చేయాలనే ఆదుర్దా ప్రభుత్వానికి ఉంది. ఆ తర్వాత తగిన చర్య తీసుకోవాలని కూడా ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి : శ్రీ ఒవైసీ గారి మాటను ముఖ్యమంత్రిగారు తప్పుగా అర్థం చేసుకున్నారు. 4 రోజుల క్రితం ఖూనెనాబ్ అనే ఉర్దూ పత్రికలో ఇబ్రహీం ఖాన్ ఒక స్టేట్‌మెంటు చేశాడు. మాజీ మంత్రులు నన్ను లంచాలు అడిగారని, లంచాలు పుచ్చుకొనడానికి ప్రయత్నం చేశారని, లంచాలు తీసుకున్నారని, నన్ను ఇబ్బంది పెట్టారని ఆ పత్రికలో వ్రాసారు. ఆ పత్రిక తెప్పించుకొని చూడండి. మీరు ఈ కమిషనరును ఎప్పాయింటు చేశారు. ఆయన చాలా చిన్న వ్యక్తి.

شری سلطان صلاح الدین اویسی :۔ جناب اسپیکر صاحب میرا ایک اچھا سجیشن ہے صرف اس کیس کے تعلق سے انکوائری کرنا مناسب نہیں بلکہ شہر حیدرآباد میں جتنے بھی زمینات پر ناجائز قبضے کر لیے گئے ہیں ان کے متعلق بھی انکوائری ہونا چاہیے شہر میں کتنے ہی بیواؤں کی زمینات پر قبضہ کر لیا گیا اگر انکوائری کیجائے تو معلوم ہوگا کہ کتنے لوگ پریشان ہیں انکوائری کے بعد ایک ابراہیم خان ہی نہیں بلکہ کئی ابراہیم خان نکلینگے ۔

శ్రీ బి. వెంకట్రామ్ : అధ్యక్షా శ్రీ జనార్ధనరెడ్డి గారు ఒవైసీ గారు ఇచ్చిన ఉపన్యాసాన్ని వివరించి చెప్పినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. నేను సరిగా అర్థం చేసుకోలేకపోయాను. ఆ వివరాలు తెప్పించుకొని ట్రాన్స్‌లేట్ చేయించుకొని చూస్తాను. తక్షణమే ఒక చర్య తీసుకోవాలని ప్రభుత్వం చాలా అదుర్దా ఉందని మనవి చేస్తున్నాను. బహుశా ఈ శాసనసభ సమావేశం ముగిసేలోగా వీలైతే ప్రకటించే అవకాశం కలుగాలని ఆశిస్తున్నాను. ఇటువంటి వివరాలు సేకరించడం, అన్యాయం జరిగినటువంటి వారికి న్యాయం జరగడానికి ప్రయత్నం చేయడం - దీనికి ఏమి చేస్తే మంచిదనే విషయం ప్రభుత్వం యొక్క యాక్టివ్ కన్సిడరేషనులో ఉందని మనవి చేస్తున్నాను. అది తుది స్వరూపం తీసుకున్న తరువాత శాసనసభ సమావేశం ముగిసేలోగా మనవి చేస్తానని మనవి చేస్తున్నాను.

PAPERS LAID ON THE TABLE

SRI A. MADANMOHAN (Deputising the Minister for Municipal Administration Smt. B. Sarojini Pulla Reddy.) :

1. Sir, I bag to lay on the Table a copy of the Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 1982 (Andhra Pradesh Ordinance No. 6 of 1982) as required under sub clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

2. Sir, I beg to lay on the Table a copy of the Hyderabad Metropolitan water Supply and Sewerage Ordinance, 1982 (Andhra Pradesh Ordinance No, 7 of 1982) as required under. sub-clause(a) of Clause (2) of Article 213 of the Constitution of India-

Mr. Deputy Speker : Papers la d.

STATUTORY RESOLUTION

శ్రీ ఎమ్. ఓంకార్ : 1982వ సంవత్సరం జనవరి 7వ తేదీన గవర్నరు జారీ చేసిన 1982 సం. ఆంధ్ర ప్రదేశ పంచాయితీ సమితుల మరియు జిల్లా పరిషత్తుల (సవరణ) (ఆర్డినెన్సు) (1982 సంవత్సరపు) నెం. ఆంధ్ర ప్రదేశ్ ఆర్డినెన్సు) ను ఈ సభ నిరాకరించు చున్నది.

Mr. Deputy Speaker : Motion moved.

GOVERNMENT BIEL

THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS (AMENDMENT) BILL, 1982.

Sri Ch. Rambhupal Reddy : Sir, I beg to move that :

"The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1982 be taken into consideration."

Mr. Deputy Speaker : Motion moved.

(Sri V. Sobhanadreeshwara Rao in the chair)

శ్రీ ఎమ్. ఓంకార్ : అధ్యక్షా, ఇక్కడ మొట్టమొదటిసారిగా తెలియజేయవలసిన విషయం ఏమిటంటే ఈ ఆర్డినెన్సులని చీటికిమాటికి తీసుకొనిరావడం శాసన సభకు ఉన్నటువంటి గౌరవాన్ని కాని దాని యొక్క వ్యక్తిత్వాన్నికాని చట్టరీత్యా దానికి ఉన్నటువంటి హుందాతనాన్ని మీరు కాలరాస్తున్నారని మేము పదేపదే చెప్పవలసి వస్తున్నది. ఈనాడు మన శాసన సభలో 21 బిల్లులు ఉన్నాయి. అందులో 1978లో ప్రవేశపెట్టినవి 3 బిల్లులు ఉన్నాయి.

Andhra Pradesh (Andhra Area) Estates Abolition and Convertion into Ryothwari (Amendment) Bill

ఆది రైతాంగానికి సంబంధించినది.

Indian Electricity Bill

ఇది కూడా 1978లో పెట్టారు. ఇది చాలా ముఖ్యమైనది.

Andhra Pradesh Exise (Amendment) Bill, Andhra Pradesh Public Premises Evication of Unauthorised Occupants (Amendment) Bill and Andhra Pradesh Medical Practitioners Registration Bill

ఇది కూడా 1978లో పెట్టారు. అది ఈరోజు వరకు శాసనసభలో పాస్ చేయించుకోలేదు. 1979వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన బిల్లులు రెండు పాస్ కాకుండా అలాగే ఉన్నాయి. **Hyderabad Municipal Corporation and Andhra Pradesh Local Authorities Loans Bill** ఇంతవరకు అది పాస్ కాలేదు. 1989లో 4 బిల్లులు ప్రవేశపెట్టారు. అవి చాలా ముఖ్యమైనవి. **Andhra Pradesh General Sales tax (Amendment) Bil Andhra Pradesh Godavari Barrage Cess Bilt**

ఈ నాలుగు బిల్లులు ఈరోజు వరకు పాస్ కాలేదు. ఇవి ఇలా ఉండగా 1981లో 12 బిల్లులు ప్రవేశపెట్టారు. అవి ఇంతవరకు పాస్ కాలేదు. తేల్చుకోలేదు. అవి

1. A.P. General Sales Tax (Second Amendment) Bill, 1981
2. A.P. Lokayukta and Upa Lokayukta Bill, 1981
3. A.P. Record of Rights in Land (Amendment) Bill, 1981
4. A P. Muncipal laws (Second Amendment) Bill, 1981
5. A.P. Taxation Offences (Inapplicability of limitation) Bill, 1981
6. A.P. Intermediate Education (Amendment) Bill, 1981
7. A.P. Public Property (Prevention of Distruction and Loss) Bill, 1981
8. A.P. Marraiges Validation (Repeal) Bill, 1981
9. A.P. Places of Public Resort (Extension and Amendment) Bill. 1981
10. A.P. Natural Calamities (Relief and Rehabilitatien) Bill, 1981
11. A.P. Cooperative Societies (Second Amendment) Bill, 1981
12. A.P. Prohibition of Cow Slaughter and Animal Preservation (Amendment) Bill, 1981.

ఇవి అన్నీ కూడ అంటే మొత్తం 21 బిల్లులు 1971 మొదలుకొని ఈరోజు దాకా మీరు శాసనసభలో ప్రవేశపెట్టారు. పాస్ చేయించుకోడానికి రవ్వంతకూడా మీరు శ్రమ తీసుకోలేదు. ఏమిటి దీని అభిప్రాయము : మీకు శాసనసభ కూర్చోడానికి సైము లేకపోయిందా : లేక చర్చించడానికి సైము లేకపోయిందా : అంటే దీనిని బట్టి అర్థము అవుతున్నది ఏమిటంటే చట్టబద్ధముగా ప్రజా తంత్రయుతముగా శాసనసభలో ప్రవేశపెట్టి సభ్యుల యొక్క అభిప్రాయాలను తీసుకొని ఆ విధంగా శాసనసభ యొక్క గౌరవాన్ని కాపాడుతూ పాస్ చేయించుకొనే సత్సాంప్రదాయము మీ వంట బడడం లేదు. హడావుడిగా ఆర్డినెన్సులు పెట్టడం వెంబడే అది పాస్ కాకపోతే లాప్సు అవుతుంది కాబట్టి అందుకోసం ఏదో ఒకటి చేయించి అది బలవంతంగా మామీద రుద్దితే ప్రతిపక్షాలలో ఉన్నవారము మైనారిటీ, మెజారిటీ మీ పక్షంలో ఉన్నారు. మీరు చేతులెత్తి పాస్ చేయించుకుంటూ ఉన్నారు. అంతకన్న అప్రజాస్వామిక పద్ధతి మరొకటి లేదు అని తీవ్రముగా ఖండిస్తున్నాను. అందుకోసం

ఈ ఆర్డినెన్సుని త్రోసిపుచ్చాలని కూడా కోరుతున్నాను. ఇప్పటికైనా మీరు ఈ 21 బిల్లులను పాస్ చేయడానికి ఒక స్పెషల్ సమావేశాన్ని పెట్టండి. 20 రోజులో, నెల రోజులో పెట్టండి. కాని 1978 నుంచి పెండింగులో ఉన్న బిల్లులు ఉంచుకోవడం అంటే మీకు సిగ్గుచేటు మాకు అవమానకరం. ఎంతకాలం ఈ విధంగా అనిశ్చిత స్థితి కొనసాగుతుంది? ఇక్కడ ప్రభుత్వము ఒకటి ఉంది. శాసనసభ ఒకటి ఉంది. అన్నీ ఉన్నా ఏ కారణం చేత ఈ బిల్లులు పాస్ కావడం లేదు? ఏమైనా టెక్నికల్ కారణాలు ఉన్నాయా? అంతేకాదు. మరికొన్ని బిల్లులు కౌన్సిలులో పాస్ అయినవి, శాసనసభకు రిఫర్ అయినవి. వాటిని కూడా ఈరోజు వరకు మనం పాస్ చేయ లేదు. అవికూడా 1978 నుంచి ఈరోజు దాకా మూలుగుతున్నాయి. ఏ ఆధారము మీదమీరు దీనిని సమర్థించు చున్నారు. అసలు ఈ ఆర్డినెన్సులు ప్రవేశపెట్టే మొత్తం వైఖరి చాలా తప్పు. బిల్లులు పాస్ చేయడానికి కావలసిన సక్రమమైన మార్గాలు లేకుండా దొడ్డిదారిన రావడం అనేది అప్రజాస్వామిక మైనది. మీ చేతిలో చట్టము ఉందా లేదా చట్టరీత్యా మీకు ఆర్డినెన్సు తయారుచేసే అధికారం మీకు ఉందా లేదా అనేది కాదు మేము క్వశ్చన్ చేసేది. దానిని మీరు ఉపయోగించే తీరు తెన్నులు చాల అప్రజాస్వామికంగా ఉన్నాయి. మీరు ఆ చట్టాన్ని ఉపయోగించి అసలు చట్టప్రకారం కూడా ఈ శాసనసభకు ఉన్న అధికారాన్ని గౌరవాన్ని వమ్ము చేస్తున్నారని పదేపదే మేము హెచ్చరిస్తున్నాము. మరొకసారి హెచ్చరిక చేస్తున్నాము. ఇలాంటిది జరగకూడదని మనవి చేస్తున్నాము. ఇక రెండవది, ఒక వైపున నేను ఈ ఆర్డినెన్సుని త్రోసి పుచ్చాలనేది చెబుతూనే ఇక బిల్లులో ఉన్న విషయాలకు వద్దాము. ఈ బిల్లులో మీరు తీసుకువచ్చిన సవరణలో క్లాజు రెండులో తీసుకువచ్చిన సవరణ ఏ ఉద్దేశముతో తీసుకువచ్చారు? ఏమైనా కాస్తో కూస్తో రాజకీయ ఆలోచన ఉన్నటువంటి వారు సమర్థించుకోడానికి వీలైనటువంటిదేనా? ఒక సమితికో లేక జిల్లా పరిషత్తుకో చైర్మన్‌గా ఎన్నుకోబడ్డప్పుడు.....

Sri Ch Parasurama Naidu : Sir, when Sri Omkar has moving the Statutory Resolution, he should not speak on the merits. It is properiety. He should confine to the resolution only and when the Bill is moved, we can go into the merits.

Chairman : The Bill is already moved and it is taken up for consideration.

Sri Ch. Parasurama Naidu : Sir, he should confine himself to the technical aspect and should not tresspass into the discussion on merits of the Bill.

Mr. Chairman : The Minister has already moved the Bill for consideration and Mr. Omkar is speaking now on the Bill itself.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట్) : ఒక చిన్న కన్‌ఫ్యూజన్ వచ్చింది. ఇంతవరకు మనకు ఉన్న సాంప్రదాయము ఏమిటంటే ఆర్డినెన్సును బిల్లును రెంటినీ కలిపే చర్చ సాగించాలి. నేమ చేస్తున్నది అదే పని. అందుకోసము ఏమిటంటే

మన అనుభవజ్ఞులు అయినటువంటి పరశురామనాయుడు గారు ఒక దానిని చెబుతున్నారు. నేను మొదటిభాగము మాట్లాడేశాను. ఆర్డినెన్సు గురించి చెప్పాను. దానిని ప్రోసిపుచ్చాలి అన్నాను. ఇప్పుడు బిల్లు యొక్క విషయాలలోనికి వస్తున్నాను. ఇప్పుడు బిల్లు విషయంలోకి వచ్చేటప్పటికి క్లాజు టు లో చేర్తున్నటువంటి సవరణ ఏమిటంటే శాసనసభ సభ్యులు కాని పార్లమెంటు సభ్యులు గాని సమితి లోను జిల్లా పరిషత్తులోను అధ్యక్షులుగా ఎన్నుకోబడినట్లయితే వారు రాజీనామా ఇవ్వడానికి. అనర్హత పొందకుండా ఉండటానికి గడువు ఒక సంవత్సరం దాకా పెంచుకున్నారు. ఈ చట్టాన్ని మనం ఆమోదిస్తున్నప్పుడు అప్పుడు ఏమి చెప్పారంటే మొదటిసారి చిత్తు అయినప్పుడు, శాసనసభ సభ్యుడు గాని, పార్లమెంటు సభ్యుడు గాని ఇటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడకూడదు, నిలబడ దలుచుకుంటే రాజీనామా ఇచ్చి నిలబడాలి అన్నారు. ఆ తరువాత దీనిని మళ్ల రెండవ సారి మళ్ళి హవుసుకి సమర్పిస్తూ నిలబడవచ్చు గాని ఏదైనా గెలిచిన తర్వాత 15 రోజుల లోపల ఒకటి ఉంచుకోవాలి, ఇంకో దానికి రాజీనామా ఇవ్వాలి అన్నారు. ఆ తరువాత 15 రోజులు సరిపోదు ఆరు నెలలు అని పెట్టుకున్నారు. ఇప్పుడు సంవత్సరము అంటున్నారు. దీని తరువాత మళ్ళి ఏన్ని సంవత్సరాలు అంటారో. ఇవి అన్నీ కూడా ఏదైనా ఒక సిద్ధాంతాన్ని ఒక సూత్రాన్ని ప్రాతిపదికగా చేసుకుని ఈ సవరణ తెస్తున్నారా, లేదు. ఖచ్చితముగా కనబడుతూ ఉంది. వీటిలో ఒక సూత్రము లేదు. ఒక సిద్ధాంతము లేదు. ఇదల్లా ఒకటే. అది ఏమిటంటే పదవుల కోసం పోట్లాడుకునే మీ నాయకుల జుట్టు ముడివేసుకుని పెట్టుకుంటానికి ఏ త్రాడు ఉపయోగముగా ఉంటుందో ఆ త్రాడు మాత్రము మీరు వేసుకుంటున్నారు. అంతకు తప్ప మీకు చట్టముగాని, ఏదైనా ఒక సూత్రముగాని లేదు. ఈనాడు ఉన్న వాస్తవ స్థితి ఏమిటి? నిజంగా శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను జిల్లా పరిషత్తులోను మీరు ఎక్స్-అఫీషియో మెంబర్సు అని చేర్చి వాటియొక్క మెజారిటీని తాసుమారు చేస్తున్నారు. ఖమ్మం జిల్లా యొక్క అనుభవం కన్నా నగ్నమైన మీకు మరొకటి లేదు. ఎందుకండి మీకు ఆ దుర్గతి పట్టింది? ఏం: శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు వోటు హక్కు లేకుండా సమితులలో జిల్లా పరిషత్తుల లోను కూర్చుని తరువాత స్టాండింగు కమిటీలలో కూర్చుని ఇతర సలహా సంఘాలలో కూర్చుని తమ అభిప్రాయాలు చెప్పవచ్చు కదా. ఎందుకు. ఇందులో వారికి వోటు హక్కు? దేనికి ఉపయోగించారు మీరు ఆ వోటు హక్కుని? అది మీయొక్క స్వార్థపూరితమైన రాజకీయ ప్రయోజనాలకు ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడానికి మాత్రం ఉపయోగించారు. అట్లాగే ఈనాడు సమితులు, జిల్లా పరిషత్తులు ఏ విధంగా తయారయ్యాయి? సమితులు మాదిరిగా తయారయాయి. ఎం.ఎల్.ఏ.కి సమితి అధ్యక్షుడుకి తగాదా? ఎం.ఎల్.ఎ.కి పార్లమెంటు సభ్యుడికి జిల్లా పరిషత్తు చైర్మన్‌కి తగాదాలు. ఇవి అన్నీ చాలా అధ్వాన్నంగా తయారవుతున్నాయి. ఇప్పటికి మనం చూస్తున్నాము. ఇందిరాగాంధి గారు అధికారం లోనికి వచ్చి రెండు సంవత్సరాలు కాకముందే రెండు రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఆంధ్రప్రదేశ్‌లా ఉన్నటు వంటి రెండు మంత్రి వర్గాలను కూలగొట్టి పారేసింది. ఇప్పుడు ఈ మూడవ

మంత్రివర్గం కూడా మూడుకాళ్ల ముచ్చటలాగే పడిపోయేలా ఉంది. ఇటువంటి అక్రమ పద్ధతులను క్రిందిదాకా స్థానిక సంస్థలదాకా సాగనీడం మంచిదికాదు. రెండు పదవులకి ఒకే వ్యక్తి అనవసరం. శాసన సభ్యుడుగా ఉన్నవాడు సమితులలో గాని జిల్లా పరిషత్తులలో గాని ఉండడం అనవసరం. పోటి చేసేటప్పుడు రాజీనామా ఇవ్వకున్న ప్పటికి గెలిచిన తరువాత అయినా రాజీనామా ఇవ్వాలి. రాజీనామా ఇవ్వడానికి సంవ త్సరం అవసరంలేదు. పోటి జరిగిన తరువాత వెనువెంటనే మీరు ఫలితాన్ని ప్రకటి స్తున్నారు. ఫలానావ్యక్తి గెలిచాడు అని. గెలిచిన తరువాత తాను ఆపదవిలో ఉండాలా లేదా అని నిర్ణయం చేసుకోడానికి 15 రోజులకన్న ఎక్కువ గడువు అవసరం లేదు. చట్టరీత్యా మీరు సమర్థించుకోవచ్చుకాని అంత పైము అవసరంలేదు. ప్రజాస్వామ్య సూత్రాలరీత్యా సమర్థించుకోడానికి వీలు లేనటువంటి అక్రమచర్య ఇది. ఇప్పటికైనా నేను కోరేది ఏమిటంటే మీరు 15 రోజులకన్నా ఎక్కువ ఉంచడానికి వీలు లేదు. ఈ సవరణని మీరు ఉపసంహరించుకోవాలి. ఖచ్చితముగా రెండు పదవులలో ఒక వ్యక్తి ఉంచడానికి వీలు లేదు. అదే విధంగా శాసన సభా సభ్యులు అయినా పార్లమెంటు సభ్యులు అయినా సమితిలోగాని జిల్లా పరిషత్తులో గాని ఓటు హక్కు ఉండవలసిన పనిలేదు. ఈ రకంగా మీరు మార్పు చేయాలని కోరుతున్నాను.

అదే సమయంలో యీ నాడు పంచాయితీరాజ్ పని చేస్తున్న తీరు చూస్తే అధికారం కోసమేకాని అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచే స్థితిలో లేకుండా పోతున్నది. వారు 100 కి 90 సమితులు, జిల్లాపరిషత్తులు గెలుచుకున్నారు. కాని ఈ నాడు అవి యెట్లా తయారయినాయి అంటే సివిల్ సప్లయిస్ పంపకం దగ్గర తగాదాలు, కరువు పనుల దగ్గర తగాదాలు, కంట్రాక్టర్లను యిష్టం వచ్చినట్లు పెట్టుకోవడం, కంట్రాక్టులు సమితులలో పదవులలో ఉన్నవారు పంచుకోవడం జరుగుతోంది. పనులు లేకుండా బిల్లులు యెత్తుకుంటున్నారు. డబ్బు అంతా తినడానికే ఉపయోగపడుతోంది. రోడ్స్ పని తీసుకున్నా, యిరిగేషన్ వర్క్ తీసుకున్నా యే పని తీసుకున్నా అతి నగ్నంగా జరుగుతోంది. సిగ్గుతో తలవంచు కోవలసిన పరిస్థితి వస్తోంది. ఇదివరకు వారు మంచి నీటి బావుల కోసం యిచ్చిన డబ్బు జేబులు నింపుకోవడానికే ఉపయోగ పడుతోంది. అందువల్ల సమితులు వచ్చిన తర్వాత అభివృద్ధి యేమిటంటే పదవులలో ఉన్నవారి మిత్రులు జేబులు నింపుకోవడానికే ఉపయోగపడుతోంది. నిజానికి ప్రజా స్వామ్యాన్ని వికేంద్రీకరణ జరిపిన ఫలితంగా గ్రామసీమలలోని ప్రజలకు అన్ని సౌక ర్యాలు కలుగజేయడం జరగడం లేదు. మంత్రిగారు దీనిని దృష్టిలో ఉంచుకొని చేయాలని మనవిచేస్తున్నాను. ఏమైనా ఈ బిల్లులో క్లాజ్ 2ను ఉపసంహరించుకోవాలి. అదే రకంగా శాసన సభ్యులకుకాని, పార్లమెంటు సభ్యులకుకాని, సమితులలోకాని జిల్లా పరిషత్తులలోకాని ఓటు హక్కు లేకుండా ఉండాలని ఆసవరణ తీసుకురావాలని, కోరుతూ ఈ అర్డినెన్స్ ప్రోసిపుచ్చాలని మరల కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. పరశరామనాయుడు : (పార్వతీపురం) అధ్యక్షా, యీ బిల్లులో చాలా ఒప్పులు ఉన్నప్పటికి ఒకటి మాత్రం సరియైనదని చెప్పడానికి నాకు అవకాశం చాలదు. ఒప్పులు యెక్కువగానే ఉన్నాయి. శాసనసభ్యులు అనేక కార్యక్రమాలలో

ఉండి ముఖ్యంగా శాసన సభా కార్యక్రమాలలో ఉన్న కాలంలో సమితులు, శాసన పరిషత్తులు వారికి అనువైన కాలాన్ని నిర్ణయించి సభకు పెట్టడం వల్ల వారు హాజరు కాలేని పరిస్థితి ఉండి తీరుతుంది. ఎం. ఎల్. ఏ. సమితి ప్రసిడెంట్ యిాయన లేని కాలంలో మీటింగులు పిలవడానికి వీలు ఉంది. కాబట్టి శాసన సభ్యులు వరుసగా మూడు మీటింగులకు హాజరు కాలేకపోయిన వారు సభ్యత్వం కోల్పోరు అనే విషయం చాలా ఉచితమైంది. అంతేకాకుండా ప్రమిమినిష్టర్ అండ్ సి. ఎం. యిద్దరూ కూడా సమితికి, జిల్లాపరిషత్తుకు హాజరు కాలేని పరిస్థితి ఉంటుంది. అయితే వారి సభ్యత్వం పోవాలంటే చాలా చికాకు అయిన విషయం ఈ రోజులలో **the most insecure post in the whole world is the post of a Minister.**

ఎప్పుడు యే క్షణంలో పోతుందో, ఉంటుందో యెవరు చెప్పగలరు ? **It is at the pleasure of the Chief Minister or the Prime Minister.**

అందువల్ల యిటువంటి సూచనలు ఉండడం అన్నది మంచిదే. అంతేకాకుండా రెండు మీటింగుల మధ్య ఒక మీటింగుకు సభ్యునికి నోటీసు అందక ఈ మీటింగులకు హాజరు కాలేనప్పుడు ఈ రెండు మీటింగులు ముండుమీటింగు తర్వాతమీటింగు నెక్సెసీవ్ మీటింగ్ క్రింద చూడడానికి యేర్పాటు చేశారు. అది బాగానే ఉంది. అయితే ముఖ్యమైన విషయం ఈ 6మాసాలకాలం సంవత్సరానికి పొడిగించడం అంతమంచిదని నాకు అనిపించ లేదు. అది సిద్ధాంతానికి విరుద్ధంగాకనపడుతోంది. ఒకప్పుడు ఈ యాక్ట్ చేసేటప్పుడు శాసన సభ్యుడు సమితి ప్రసిడెంటుగా, జిల్లాపరిషత్తు చైర్మన్‌గా ఉండి రెండు పోస్టులకు ఉండవచ్చునని మనము నిర్ణయం చేసినాము. అప్పుడు నేనుకూడా ఉన్నాను. ఒక మనిషికి రెండు పదవులు యేమిటి ఈ ఆశ యేమిటి అనే సిద్ధాంతాన్ని తీసుకొని వచ్చినారు. ఆ సిద్ధాంతాన్ని అంగీకరించిన 15 రోజులలో శాసన సభ్యునిగా ఉండవచ్చునా, లేక సమితి ప్రసిడెంటుగా ఉండవచ్చునా లేక జిల్లాపరిషత్తు చైర్మన్‌గా ఉండవచ్చునా అనే దానికి ఆయనకు 15 రోజుల కాలం సరిపోవచ్చును, అనే నిర్ణయం చేసుకున్నారు. ఆ తర్వాత అంజయ్యగారు మనందరం కూడా 6 మాసాల కాలం ఉండాలని ఆ పదవిని జాగ్రత్తగా పరీక్షచేసి, అనుభవించి దానిలో కష్టసుఖాలు తెలుసుకొని మంచియేమిటో, చెడ్డయేమిటో చూసుకొని అప్పుడు ఈ ఎం.ఎల్.ఏ. పదవి విడిచిపెట్టవచ్చును లేక జిల్లాపరిషత్తు చైర్మన్ పదవి విడిచి పెట్టవచ్చునని బహుశ **the Legislature in its wisdom has accepted that principle.**

కాని అసలు సూచన యేమిటంటే రెండు పదవులు ఒకరికే ఉండడం అంగీకరించ కూడదని, మరి యీ 6 మాసాల కాలాన్ని సంవత్సరానికి పొడిగించడం ఉచితంగా కనపడడం లేదు. ఈ లెజిస్లేటర్ల కాలం పొడిగిస్తున్నాము. అది అప్పటి ప్రభుత్వం నిర్ణయంచేశారు. ఇప్పుడు నిర్ధారణ వీరి మీద ఉంది. 6 మాసాల కాలం

సంవత్సరానికి పొడిగించడం సిద్ధాంతరహితంగా కనపడుతోంది. న్యాయంగా కనపడడం లేదు. దీనిని సమర్థించడానికి అవకాశం లేకుండా పోతోంది. ఏమైనా మొత్తం మీద యీ బిల్లు బాగుంది కాబట్టి దీనిని అంగీకరిస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) : అధ్యక్షా, ప్రధానమైన బిల్లులు తీసుకురాకుండా యేదో పంచాయితీ సమితి, జిల్లాపరిషత్తు ఆర్డినెన్స్ తీసుకురావడం జరుగుతోంది. అది యెందుకు తీసుకురావడం జరిగిందంటే చాలామంది గౌరవ సభ్యులు సమితులకు, జిల్లాపరిషత్తులకు యెన్నిక అయినారు. కాబట్టి ఒక విధమైన రాజకీయ సంక్షోభం వస్తుందని గ్రహించి యే విధంగా అయినా పొడిగిస్తూ యీ రాజకీయ సంక్షోభాన్ని తగ్గించేదానికి యీ ఆర్డినెన్స్ తెచ్చుకుంటూ బిల్స్ పాస్ చేసుకుంటున్నారు. ఈ నాడు రాష్ట్రంలో ఉన్న తీవ్రమైన ఆవినీతికరమైన పద్ధతులను అణచే దానికి, లంచగొండితనాన్ని నిర్మూలించడానికి లోకాయుక్త, ఉపలోకాయుక్త బిల్లును యిప్పటికీ తీసుకొని రాలేదు. భూసంస్కరణల చట్టంలో యెన్నో అవకతవకలు ఉండి పేద ప్రజలకు బలహీనవర్గాలకు దొరకవలసిన భూములు దొరకడం లేదు. భూస్వాములు న్యాయస్థానాలకు పోయి స్టేలు తీసుకొని వస్తూ ఉంటే కనీసం భూసంస్కరణల చట్టం చిత్తశుద్ధితో అమలుజరపాలనే ఉద్దేశ్యం, పేద ప్రజలకు భూములు యివ్వాలని ఉద్దేశం యీ ప్రభుత్వానికి ఉంటే భూసంస్కరణల బిల్లును తీసుకొని వచ్చేవారు. అ ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేనేలేదని చెప్పవలసి వస్తోంది. ఈ రాజకీయ సంక్షోభాన్ని పరిష్కారం చేసే దానికి యీ చట్టం తీసుకురావలసి వచ్చింది. ఒక మనిషికి రెండు పదవులు యెందుకు ఉండాలని అడుగుతున్నాను. ఒకటే పదవి ఉండాలి. శాసన సభ్యుడు కాని సమితి ప్రసిడెంటు కాని, జిల్లాపరిషత్తు చైర్మన్ కాని ఒకటే పదవి ఉంటే సమర్థనీయంగా నిర్వహించగల్గుతాడు. కాని మనము యెన్నో కార్పొరేషన్స్ 100 కార్పొరేషన్స్ యేర్పాటు చేసి ఎం.ఎల్.ఏ లను చైర్మన్లుగా పెట్టి వారికి మోటార్లు యింకా యెన్నో సౌకర్యాలు కల్గిస్తున్నాము రెండు పదవులు కలిగించారు. ఒక పదవి నిర్వహిస్తే సరిపోదా? ఈనాడు ఈవిధంగా చట్టాన్ని తీసుకొని వచ్చారు. చట్టములో 7-00 P.M.
వున్న వివరాలు అందరికీ తెలుసు. పూర్వము సమితి ప్రెసిడెంటుగా గాని, లేదా జిల్లా పరిషత్తు చైర్మన్‌గా గాని శాసన సభ్యులు ఎన్నిక అయినట్లయితే 30 రోజులలోగా రాజీనామా యివ్వాలి. లేకపోతే పదవి కోల్పోతారు. ఇది అనాడు చట్టములో వుండినది. దీన్ని మూడు నెలలు చేశారు. కనీసము దాన్ని అయినా అమలు చేయకుండా, మరల ఆరు నెలలు పొడిగించారు. ఇపుడు ఒక సంవత్సరము చేశారు. ఇపుడు ఎన్నికలు జరిపించి, ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ధైర్యము లేదు. అందుచే ఈ ఒక సంవత్సరము పొడిగించారు. శాసన సభ్యులు జెడ్. పి. చైర్మన్‌లు అయ్యారు. మీరు ఎన్నికలు జరిపిస్తే ప్రజాభిప్రాయం స్పష్టంగా మీకు తెలుస్తుంది. మీకు ధైర్యము లేదు మీకు చిత్తశుద్ధి లేదు: అందుచల్ల ఎన్నికలు జరిపించలేదు. ఇందిరాగాంధి మీరు ఏమి చేస్తారో చూస్తూ వున్నారు. ఇందిరాగాంధి చెప్పింది మంచిది—ఇపుడు ఎన్నికలు జరిపితే బాగుండదనే అభిప్రాయము వారి మనసులోవుంది. అందువల్ల ఒక సంవత్సరము పొడిగిస్తే సాధారణ ఎన్నికలు వస్తాయి. అపుడు ఎన్నిక జరిగిపోతుంది. రాజకీయ సంక్షోభములో పందుకు పడిపోవాలి: మంత్రిగా వుండాలో లేదో అనే ఉద్దేశ

ములో వున్నారు. అందుచే ఈ ఆర్డినెన్స్ తెచ్చారు. ఇదొక కపటనాటకముతప్ప వేరే ఏమీ కాదు. ప్రజాస్వామ్యముపై సంపూర్ణ విశ్వాసం లేదు. దీన్ని ఏదో విధంగా మభ్య పెట్టడానికి తెచ్చినందువల్ల దీన్ని సంపూర్ణంగా నేను వ్యతిరేకిస్తున్నాను. పూర్వము 30 రోజులలో రాజీనామా చేయాలనే సవరణ తీసుకొని వచ్చినపుడు, దాన్ని హృదయ పూర్వకంగా బలపరచాము. అపుడు నేను వున్నాను. సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రి గా వున్నపుడు ఆ చట్టాన్ని తీసుకొని వచ్చారు. దానిలో మార్పు తీసుకొని వస్తూ, వస్తూ, ఇపుడొక సంవత్సరము చేశారు. ఇది అభివృద్ధి నిరోధక బిల్లు కాబట్టి, దీన్ని ఉపసంహరించుకోవలెనని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ :—అధ్యక్షా, పంచాయితి సమితి, జిల్లా పరిషత్తు చట్టములో శాసన సభ్యులు సమితి ప్రెసిడెంట్స్‌గా, జిడ్. పి. అధ్యక్షులుగా ఎన్నిక అయిన తరువాత, సంవత్సరము లోపల రాజీనామా చేయవచ్చునన్నే, నిబంధనను పెట్టినందున మంచిది కాదని, ఇది కపటనాటకమని స్వార్థమని గౌరవ ప్రతిపక్ష సభ్యులు చేస్తున్న ఆరోపణలో వాస్తవము లేదు. ఎందుకంటే ఈ జారీ చేసిన ఆర్డినెన్స్ చాలా ప్రధానమైనటువంటిది. ఇదొక పార్టీకి పరిమితమైన వంటిది కాదుఅని మనవి చేస్తున్నాను. లోకసభ, రాజ్యసభ లేదా అసెంబ్లీ, కౌన్సిల్ సభ్యులు గాని వయసుగా మూడు కమిటి మీటింగులకు హాజరు కాకపోయినట్లయితే వారి సభ్యత్వము రద్దు అవుతుంది. అది కాకూడదనే ప్రభుత్వము భావిస్తున్నది. ఎందుకంటే రాజకీయవాదులు అనేక కార్యక్రమాలలో, అనేక కమిటిలలో నిమగ్నమయివుంటారు. ఈ కాల పరిమితిని మించి వుండడంవల్ల సమావేశములకు రాలేని పరిస్థితి ఏర్పడుతున్నది. అందుచే ఈ పరిస్థితిని దారిని మినహాయింపు చేయాలని మరొక సవరణ తేవడం జరిగింది. ఇది సమంజసమైన, వాస్తవమైన ఆచరణయోగ్యమైన సవరణ కాబట్టి దీనిని నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఒక మనిషికి రెండు పదవులు ఎందుకని అన్నారు. తమరు ఈ చట్టాన్ని అవగాహన చేసుకొన్నారు. పరిషత్తు అధ్యక్షులుగా, సమితి ప్రెసిడెంట్స్‌గా ఎన్నిక కావడానికి శాసన సభ్యులుగా, ఎక్స్ అఫిషియో మెంబర్సుగా వున్నారు కాబట్టి ఆ అవకాశము ఏర్పడింది. శాసన సభ్యుడిగా రాజీనామా చేస్తే జెడ్.పి. అధ్యక్షుడిగా లేదా సమితి ప్రెసిడెంట్‌గా ఎన్నిక అయ్యే అవకాశమే వుండదు. 1982కు పూర్వం రాజీనామా ప్రవేశమే లేదు. శాసన సభ్యుడుగా, ఎక్స్ అఫిషియో మెంబరుగా అక్కడ వున్నారు కాబట్టి, ఎన్నిక అవడానికి అవకాశమొచ్చింది. అంటుచే రెండు పదవులు అనేవి ఉన్నవి కాదు. శాసన సభ్యుడు మంత్రి అయితే శాసనసభ్యత్వానికి రాజీనామా చేస్తున్నారా లేదే. అలాగే ఎస్టిమేట్స్ కమిటి లేదా పి.ఎ.సి. చైర్మన్‌గా ఎన్నిక అయితే శాసన సభ్యత్వానికి రాజీనామా చేయవలం లేదే. మరి అది రెండు పదవులుగా భావిస్తామా లేదే. శాసన సభ్యుడు జెడ్. పి.కి అధ్యక్షుడిగా లేదా సమితికి ప్రెసిడెంటుగా ఉండడంవల్ల ఇటు ప్రభుత్వానికేకాకుండా, అటు ప్రజలకు కూడా సేవ చేయుటకు శక్తి వుంటుంది. జెడ్. పి. కి రాజీనామా చేస్తే, ఎన్నికల్లో ఓడిపోతామని ప్రతిపక్ష సభ్యుల భావనగా వుంది. అది మంచిది కాదు. అవన్ని పగటికలలు. ఇపుడు ఎన్నికలు కాదు. మొన్నటే

కదా ఎన్నికలు జరిగాయి. ఏమైంది. గతసంవత్సరము పంచాయితీసమితికి, జెడ్.పి.కి ఎన్నికలు జరిగాయి. లైబ్రరీస్‌కు ఎన్నికలు జరుగుచున్నాయి. ఏ ఎన్నికలో వారో చ్చారో చెప్పమనండి. మీరు ఏదైనా చేయండి మేము చేసి చూపిస్తాము, అంటే, అది అర్థములేనిది. ఎన్నికలు తప్పించుకోవడానికి కాదు ఈ సవరణ తెచ్చింది. ఎం. ఎల్. ఏ జెడ్. పి. చైర్మన్‌కు రాజీనామా చేస్తే జెడ్. పి. లో కంటిన్యూ అవడానికి అరహత వుందా? ఆలోచించండి. ఎలా కంటిన్యూ అవుతాడు. ఇతను రాజీనామా చేసిన తరువాత మరల పోటీ చేయాలి. ఇవన్ని నా యుక్తా స్తి రీత్యా పరిశీలనచేసి ఈ నిర్ణయం జరిగినందువల్ల ఈ కాలాన్ని పొడిగించడం జరిగింది. ఇది సమంజసమైన సవరణ. దీనిని నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఎం. ఓంకార్ : ఇపుడు నాకు అర్థం కానిది ఏమంటే ద్రోణంరాజు సత్యనారాయణగారు అన్నది యిపుడు చైర్‌మెన్‌గా గాని జిల్లాపరిషత్తు అధ్యక్షుడుగా గాని ఉండి ఒక శాసన సభకో ఎం. ఎల్. ఏగా ఎన్నుకోబడితే శాసన సభా సభ్యత్వానికి రాజీనామా యిచ్చి ఎన్నుకోబడిన సమితికి గాని జిల్లా పరిషత్తుకు గాని చైర్‌మెన్‌గా కొనసాగడమా లేక యీ ఎం. ఎల్. ఏ గానే ఉంటూ అధ్యక్షునిగా గాని, చైర్‌మెన్‌గా గాని కొనసాగుతూ మరల యీ శాసన సభ్యత్వము 5 ఏళ్లు ఉండము కాబట్టి యీ మధ్యనే పూర్తి అవుతుంది కాబట్టి అపుడు మరల ఎన్నికలకు నిలబడాలా అనే సమస్య చర్చించడం కోసము యీ బైసు మీరు ఉపయోగించుకుంటున్నారా?

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ: నేను చెప్పినది రైటే.

శ్రీ బి. రామారావు: సభ్యులు ఒకరినొకరు మాట్లాడుకుంటున్నారు. కాని తమద్వారా మాత్రమే ప్రశ్నించుకోవడం సభా సాంప్రదాయం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: డైరెక్టు డిస్కషన్ ఉండకుండా ఉంటేనే బాగుంటుంది.

శ్రీ ఎం. ఓంకార్: నేను చెప్పినదానికి ద్రోణంరాజు సత్యనారాయణ గారు అంగీకరించారు. అటువంటపుడు రెండు పదవులు ఒకే వ్యక్తి ఉండాలనే సూత్రానికి వారు అనుకూలమా? లేక ఒకే పదవికి ఓకే మనిషి ఉండాలనేదానికి అనుకూలమా? దేనికి వారు అనుకూలురు?

డాక్టర్ ఎన్. చంద్రమౌళి: ఈ ఆర్డినెన్సును బిల్లు రూపంలో తెచ్చిన దానిని నేను వ్యతిరేకిస్తున్నాను. దీంలో అనేక సమస్యలకు సంబంధించిన వాటికి చట్టాలు కావలసిన అవసరం ఉంది. ఒక వైపున ధరలు పెరుగుతున్నాయి. మరొకవైపున

అవి నీతి బ్రహ్మరాక్షసిలాగా విజృంభిస్తున్నది. నిత్యావసర వస్తువుల పంపిణీ లోప భూయిష్టంగా ఉంది. ఇక ఇళ్ల స్థలాల విషయంలో కోర్టులకు వెళ్లే పరిస్థితిలో పడి బీద ప్రజలు చాలా బాధలు పడుతున్నారు. గ్రామీణులకు వైద్య సదుపాయాలు కలుగజేస్తామని చెప్పి అది ఏమీ కలుగజేయడంలేదు.

Mr. Deputy Speaker : You please speak on the Bill.

శ్రీ డాక్టర్ చంద్రమౌళి : అందువల్ల అవసరమైన చట్టాలు చాలా చేయవలసి ఉన్నవి. రైతులకు సంబంధించిన ప్రతి, పొగాకు కొనుగోలు ధర విషయంలో; నిరుద్యోగులకు ఉద్యోగములు కల్పించడంలో అన్యాయాలు జరగకుండా చట్టాలు చేయాలి, అటువంటి అవసరమైన చర్యలను ప్రక్కకు నెట్టి కేవలం యీ పంచాయతీ రాజ్ చట్టముచేసి చైర్‌మెన్‌లుగా ఎలక్టు అయిన శాసన సభ్యులు తిష్ట వేసుకొని కూర్చోవడానికి యీ చట్టం చేస్తున్నారు కాని మరొక ఉపయోగం ఏమి యీ చట్టం వల్ల ఉపయోగంలేదు. మొదట ఎలక్షన్లు పంచాయతీలకు చేసేటప్పుడు శాసన సభ్యునిగా ఉన్నవారు చైర్‌మెన్స్‌గా ఎన్నిక అయితే 15 రోజులలో రాజీనామా చేయాలన్నారు. తరువాత 3 నెలలు ఆ కాలాన్ని పెంచారు తరువాత 6 నెలలు చేసారు. ఇప్పుడు మరల సంవత్సరం పరకూ వారు అధికారంలో ఉండేట్లు చేస్తున్నారు. ఒకే మనిషికి ఒకే పదవి ఉండేట్లు చేయకపోతే బాధ్యతలు పెరగడమే కాకుండా, కరప్షన్ కూడా ఎక్కువ అవడానికి దారితీస్తుంది. ఇప్పుడు బిల్లులోని చివరి పేరాలో ఏమి వ్రాసారంటే

It was also found necessary to specifically provide in the Act, that a person elected as a Chairman, Zilla Parishad shall by virtue of his office be a member of the Zilla Parishad for the purpose of this Act. Accordingly Section 37 of the Act was amended through this Ordinance enabling the Legislator elected as Chairman, Zilla Parishad to be ex-officio members of the Zilla Parishad even though they cease to be members of either House of State Legislature or Parliament.

దీనినిబట్టి చూస్తే నాకు అనుమానము యీ శాసన సభ్యుల పెరమ్ ఆయిపోయిన తరువాత కూడా జిల్లా పరిషత్ చైర్‌మెన్‌గా ఎక్స్ ఆఫీషియో మెంబర్లుగా వారిని జిల్లా పరిషత్తులలో చేస్తారా అనేది కూడా ఉన్నది. ఒకే పదవి ఒకే మనిషికి యివ్వాలనే విధానానికి కట్టుబడి ఉంటేనే పంచాయతీరాజ్ వ్యవస్థ కట్టుదిట్టం అవుతుంది. అది యీ బిల్లుద్వారా జరగదు కాబట్టి యీ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. అందువల్ల ఎం.ఎల్.ఏ.గా గాని లేక జిల్లా పరిషత్తు చైర్‌మెన్‌గా గాని ఉండేట్లు ఎదో ఒకటి పదవి వారికి ఉండేట్లు చేయాలని, ఎదో ఒక పదవి చూజ్ చేసుకునే అధికారం వారికి ఉండాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి : అధ్యక్షా యీ మధ్య వినోభా భావేగారితో మినిష్టరు సాహే గారు కలిసినపుడు గోవధ నిషేధము చర్చకు వచ్చినపుడు వినోభా భావే గారు అన్నది ఎమిటంటే యీ మధ్య ఇందిరాగాంధిగారు తమను కలవడంలేదని, ఆమె

కనుక కలిస్తే నీవు ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి గ్రామాలలో సేవ చేస్తే మంచిదని చెప్పేవాడినని వినోభాభావేగారు చెప్పారు. అయితే గ్రామాలలో స్వరాజ్యం వచ్చినపుడే మంచిదని మహాత్మాగాంధీగారు వినోభాభావేగారిని గ్రామాలలో సేవ చేయడానికి నియమించారు. ఆ ప్రకారంగా గ్రామాలకు స్వరాజ్యం వస్తుందని వినోభాభావే భావించారు. అధికార వికేంద్రీకరణ, సామాజిక వికేంద్రీకరణ. ఆరిక వికేంద్రీకరణ జరగాలని పంచాయతీరాజ్ సంస్థ అందుకు ఉపయోగపడుతుందని భావించి ఆ సంస్థను ఏర్పాటు చేసినపుడు దానికి భిన్నంగా కాంగ్రెసు పార్టివారే పంచాయతీరాజ్ సంస్థమీద ఆధిపత్యం వహించాలని యిపుడు యీ బిల్లును తీసుకుని రావడం జరిగింది. కొందరు వాక్ చాతుర్యం గలవారు మంత్రులుగా అయ్యేరు. లేకపోతే యీ శాసన సభలో వారుకూడా స్వంత డబ్బాలు యిపుడు చైర్‌మెన్‌లు అయినవారు కొడుతున్న విధంగా కొట్టేవారు. ఇపుడు ద్రోణంరాజు సత్యనారాయణ రావుగారు చాలా వాక్ చాతుర్యంగా మాట్లాడారు. వారు ఒకే వ్యక్తికి రెండు మూడు పదవులు ఉన్నా అభ్యంతరం లేదన్నారు. మంత్రులనుకూడా పంచాయతీ రాజ్ చైర్‌మెన్‌గా చేయవచ్చును అన్నట్లు వారు మాట్లాడారు. అటువంటి పరిస్థితులే ఉంటే మేము చేసేది ఏమీ లేదు. ఒకప్పుడు గాంధీజీ ఎమి చెప్పారంటే యీ దేశంలో జనాభాకు చాలినంత ధనం ఉంది కాని వారి మెరడుకు దానిఆశకు చాలినంత ధనం మాత్రం లేదన్నారు. అసలు యీ మంత్రులకు ఇబ్రహింఖాన్‌లతో స్నేహం దేనికి? మూడువేల రూపాయలు మంత్రులకు వచ్చే ధనం చాలదా? అందువల్ల ఈ దురాశలకు పోకుండా దేశాన్ని కాపాడాలి. ఇపుడు అయినా పంచాయతీరాజ్ మంత్రిగారిని తప్పుడు దోవలు పట్టించకుండా చూడండి. ఒకేపదవి తీసుకోకుండా ఈ రాజ్యంగంలోని మూడు భాగాలైన ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్, జుడీషియరీస్‌ను వారే ఆధిపత్యంలో పెట్టుకుంటా మంటే అది మంచిది కా . కొన్నిరోజులు పోతే ప్రతిడెంటు పాలన తెద్దాం కొన్నిరోజుల తరువాత ఎలక్షన్స్ వస్తాయికదా అనేఉద్దేశ్యంతో ఈ పంచాయతీరాజ్ సంస్థనుచట్టాన్ని మార్పులు చేయడం మంచిదికాదు ఈ పంచాయతీరాజ్ సంస్థ మూల సూత్రాలకు అనుగుణంగా మీరుయాక్టులు తీసుకురండి ఇపుడు గ్రామాలకుపోతే ఏ ఉందిగ్రామాలకు ఇపుడు పంచాయతీరాజ్‌తోపాటు ఎస్ ఆర్.ఇ.పి. కూడా పంచాయతీరాజ్ మంత్రిగారికే ఇచ్చారు. గ్రామాలకో నీరు, ఉండడానికి ఇళ్ళు, ఏమీలేకుండా చేస్తారు. మా మహబూబ్‌నగర్, కరీంనగర్ ప్రాంతాలలో అయితే అక్కడ కలెక్టర్లు ఏమీ నీరు దొరకదని చెబుతున్నారు. తరువాత మీరు జిల్లా పరిషత్ చైర్‌మెన్స్‌గా ఉంటూ అన్నీ మీరే చేయాలనుకోవడం పొరపాటు. అక్కడ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లను ఇద్దరిని పెట్టారు కదా? వారికి మీరు ఎందుకు పవర్స్ యివ్వరు? మీరు అంతాకూడా పంచాయతీరాజ్‌లో అజమాయిషీ పెట్టుకోవాలనుకుంటున్నారు. కాని అక్కడ పనులు జరగడంలేదు. ఒక టీచర్ ట్రాన్సఫర్ కావాలంటే, ఒక లేడీ నర్స్ ట్రాన్సఫర్ కావాలంటే ఆ అధికారం మీకే కావాలంటే ఏట్లాగు? ఈ పరిస్థితులు చాలా విచారకరంగా ఉన్నాయి. ఈ ట్రాన్స ఫర్స్ వంటి చిన్న విషయాలలోకి మీరు పోకుండా మీరు ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు న్యాయము చేకూర్చడానికి నడ్డి కలిగి మంచి పనులు చేయాలి కాని ఈ బిల్లు ద్వారా పదవులను పొడిగించడం వంటి పనులు మంచిది కాదని మనవి చేస్తూ దీనిని

నేను వ్యతిరేకిస్తున్నాను. ఎం.ఎల్.ఏ. గానో లేక చైర్మెన్, జిల్లా పరిషత్తుగానో ఏదో ఒక పదవిలో ఉండడానికి వీలుగా ఒక దానికి రాజీనామా చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోతిన చిన్న : అధ్యక్షా పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తు అధ్యక్షులకు ఎం.ఎల్.ఏ.గా, చైర్మెన్‌గా రెండు పదవులూ ఉండకూడదనే నినాదంతో గౌరవ సభ్యులు అందరూ కూడా వారి వారి అభిప్రాయాలు చెప్పారు. నేను కూడా నా అభిప్రాయం తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇపుడు రెండు పదవులు ఈ ఎం.ఎల్.ఏ.లు నిర్వహిస్తున్నారు అంటే దాదాపు 1962లో కూడా మునిసిపల్ చైర్మెన్‌గా ఉన్నవారు వారు అసెంబ్లీలో మెంబర్లుగా ఉండడం అనేది ఉంది. అప్పుకు అట్లా ఎందుకు జరిగింది అంటే కాంగ్రెసు పక్షమువారు, ప్రతిపక్షమువారు కూడా అందరూ ఆలోచించి మునిసిపల్ చైర్మెన్‌గానూ, ఎం.ఎల్.ఏ.గానూ కూడా ఒకరే ఉంటే మునిసిపాలిటీలలో ప్రజల స్థితి గతులు తెలుసుకొని అసెంబ్లీలోకి వచ్చి గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు కావలసిన నిధులన్నీ కూడా ఎం.ఎల్ ఏగా ఉంటూ మంజూరు చేయించుకొని ఈ ధనాన్ని తీసుకొని వెళ్ళి ప్రజలకు వెళ్ళి వారి సౌకర్యాలన్ని చేయగలిగిన వీలు ఉంటుందనేది 1962 సంవత్సరంలోనే అనుకోవడం జరిగింది. అదే విధంగా ఇప్పుడు కూడా ఒకే వ్యక్తి రెండు పదవులలో ఉన్నాకూడా ప్రజలకు ఉపయోగంగా ఉంటుందనేదే ముఖ్య ఉద్దేశ్యం. అవి తీసుకోకుండా ప్రతిపక్ష సభ్యులందరూ మంచినీరు లేదనో, ఇళ్ళ స్థలాలు యివ్వడంలేదనో అన్ని సమస్యలనూ కూడా ఈ బిల్లులోనే మాట్లాడడము న్యాయముకాదు. ఇప్పుడు ఈ శాసన సభ్యుని రాజీనామా చేయ్యాలా లేదా అనే విషయం 15 రోజులా 3 నెలలా లేక 6 నెలలా లేక సంవత్సరమా అనేది ఇటు ప్రభుత్వ పక్షము వారూ, అటు ప్రతిపక్షము వారూకూడా ఆలోచనచేసి 4,5 గురు కూర్చొని ఒకనిర్ణయానికి రావచ్చును. స్పీకర్ గదిలో ఈ విషయంలో ఒకనిర్ణయం తీసుకోవచ్చును. అసలు ఎం.ఎల్ ఏ. అయినవాడు చైర్మెన్‌గా ఉండవచ్చా లేదా అనేది తేల్చుకోవచ్చును. ఇవన్నీకూడా 15 నిముషాలతో తేలే సమస్యలు కావు. నా అభిప్రాయం ఏమిటంటే ఎం.ఎల్.ఏ. అయినా, ఎం.పి. అయినా ఎం.ఎల్.సి. అయినా కాని జిల్లా పరిషత్ చైర్మెన్‌గా కూడా రెండు పదవులూ నిర్వహించవచ్చును. ఇప్పుడు విజయవాడ పురపాలక సంఘంలో మేయర్‌గా ఉన్నవారు 1962 సంవత్సరంలో మేము కౌన్సిలర్‌గా ఉన్నపుడు నాయీ బ్రాహ్మణులకు గవర్నమెంటు నుంచి సహాయం యిప్పించి షాపుల వారిమీద వారు ఉపయోగించే కుర్చీకి 5 రూపాయల చొప్పున టాక్సులు వేస్తున్నారు. గర్హం చేసే వారిపద్ద నుంచి యిట్లా టాక్సులు వసూలు చేయడం అన్యాయం. మేయర్ అయినవాడు ప్రజాస్వామ్యంలో యిట్లా బీద ప్రజానీకంపైన టాక్సులువేసి వారిని బాధపెట్టడం న్యాయమా అందుచల్ల ఈ అసెంబ్లీలో సభ్యుడు ఆ చైర్మెన్ పదవిలో కూడా ఉన్నట్లయితే ఇటువంటి అన్యాయాలు చేస్తే ఈ సభలో ఉండగలిగేవాడా లేదా అనేది కూడా ఆలోచించాలి. అందుచల్ల ప్రజల డబ్బు సద్వినియోగం చేయడానికి, దానిని ఇక్కడ నుంచి పొందడానికి గ్రామాల, పట్టణాల సమస్యలు ఇక్కడ విన్నవించడానికి ఈ రెండు పదవులూ ఒక్కరే నిర్వహిస్తే మంచిదని నా అభిప్రాయం. ఇక్కడ ఉన్న

వారు అందరూ కూడా తెలివైనవారే. వారు నల్లరాయి మీద నడిస్తే పగిలిపోతుంది. అట్లాగే పచ్చగడ్డి మీద నడిస్తే ఆ దారికి గడ్డికూడా మొలవదు. అంత తెలివైన వారు ఇక్కడ ఉన్నవారు. అందువల్లనే ఇక్కడ ఎం.ఎల్.ఏ.గా ఉంటూ అక్కడ సమితి ప్రసిడెంటు, జిల్లా పరిషత్తు చైర్మెన్ పదవికూడా వారి చేతులలో పెడితే ధర్మంగా ఉంటుందని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట్): అధ్యక్షా ఇక్కడ రెండు రకాలైన బిల్లు వచ్చాయి. మూడు సార్లు జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరు కాకపోయినా, లేక 6 మాసాలు మీటింగులకు హాజరు కాకపోయినా ఆ చైర్మెన్ సభ్యత్వము కూలిపోయే దానిని, ఇప్పుడు ఎన్నికల రోజున మీటింగుకు పోతే చాలనే అభిప్రాయాన్ని ఈ శాసన ద్వారా తీసుకొని రావడం జరుగుతున్నది. ఖమ్మం జిల్లా పరిషత్‌లో జరిగిన కాంగ్రెసు ఐ వారి కుట్రలో భాగంగా ఇది జరుగుతున్నది. రాజ్యసభ సభ్యులు రోడామేస్త్రీని ఖమ్మంలో దొడ్డిదారి ద్వారా ఆ జిల్లా పరిషత్‌లో బోర్డు మెంబరుగా చేసి ఇప్పుడు ఈ చట్టాన్ని ఇక్కడకు ప్రభుత్వం ఇక్కడకు తీసుకువచ్చింది. ఈ చట్టాన్ని తీసుకొనిరాక ముందుకూడా ఎం ఎల్.ఏ, ఎం.ఎల్ సి. ఎం.పి.లు ఎక్స్ అఫీషియో సభ్యులుగా జిల్లా పరిషత్తులో ఉన్నారు. అప్పుడుకూడా వారు జిల్లాలలోని సబ్ కమిటీలలో ఉన్నారు. ఇప్పుడు అదనంగా ప్రభుత్వం ఏమి ప్రయోజనం ఈ బిల్లుద్వారా చేకూరుస్తున్నదో అర్థం కావడంలేదు. 1962 సంవత్సరంలో కూడా పంచాయతీరాజ్‌లో అక్కడ మీటింగులకు మూడుసార్లు మెంబర్లు హాజరు కాకపోయినా బి.డి.ఓ.లు ఒక ఆర్డర్ తీసుకొని వారి సభ్యత్వమును పునరుద్ధరించేవారు. ఖమ్మం జిల్లా పరిషత్తు ప్రతిపక్షంవారి చేతుల్లోకి పోకుండా చేయడానికి ఢిల్లీలో ఉన్నవారిని, పట్టణాలలో ఉండేవారిని మెంబర్లుగా అందులో వేసి ఒక పన్నాగంపన్ని కాంగ్రెస్ ఐ వారు మీద అవిశ్వాసం తీసుకురప్పిస్తారని భయంతో ఈ దొడ్డిదారి పనులు చేస్తున్నారు. తప్పు వేరు దు. ఇప్పుడు ద్రోణంరాజు సత్యనారాయణగారు అంత వాక్ చాతుర్యంతో మాట్లాడారంటే ఆయన ప్రక్కన శ్యామరావుగారు కూర్చొని అట్లాగు మాట్లాడించారు. వారికి ఉపన్యాసం ఇవ్వడంలో బాగా ట్రయినింగ్ యిచ్చారు. లేకపోతే ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎం.ఎల్.ఏ.గా ఉన్నవాడు వారి సభ్యత్వం కోల్పోయిన తరువాత కూడా అధికారంలో ఉండాలనుకోవడం ఏమిటి? ఇప్పుడు మెదక్ జిల్లా ఎం.ఎల్.సి. జిల్లా పరిషత్ చైర్మెన్‌గా ఉన్న ముత్యంరెడ్డి రేపు ఎం.ఎల్.సి.పదవి అయ్యే లోపల రాజీనామా చేస్తే వారిని జిల్లా పరిషత్ చైర్మెన్‌గా కంటిన్యూ చేసే అధికారం ఉందా? అటువంటి పరిస్థితులు వస్తాయనే ఈ లోపలనే ఇటువంటి బిల్లు తీసుకొని వచ్చారు 1962 ముందు సంవత్సరంలో ఉండే చట్టం ప్రకారం ఎక్స్ అఫీషియోగా ఉన్న సభ్యుడు అతని శాసన మండలి సభ్యత్వం పోయినప్పుడు అతని పదవి కూడా పోయేది. కాని ఇప్పుడు అట్లాగ కాకుండా ఎం.ఎల్.సి., ఎం.ఎల్.ఏ. పదవులు రాజీనామా చేస్తే ఎక్స్ అఫీషియో మెంబర్‌షిప్ పోతుంది కాబట్టి, ఇప్పుడు జిల్లా పరిషత్ చైర్మెన్ పదవి పోవాలా, శాసన సభ్యుని పదవి పోవాలా అనే మీమాంసను లేవదీస్తున్నారు. సమితి అధ్యక్షుడైనవాడు జిల్లా పరిషత్తు చైర్మెన్‌గా

7-30 P.M. ఎన్నిక కాగానే మరుక్షణమే సమితి అధ్యక్షునిగా రాజీనామా ఇచ్చాడు. జిల్లా పరిషత్తు పదవిని మాత్రమే పెట్టుకుంటున్నాడు. సమితి అధ్యక్షుడు కావడం వల్లనే కదా ఎక్స్ అఫిషియోగా జిల్లా పరిషత్తు చైర్మెన్ ఎన్నికలో పాలొన గలిగాడు. సమితి అధ్యక్ష పదవికి రాజీనామా ఇస్తే జిల్లా పరిషత్తు చైర్మెన్‌గా ఎట్లా కంటిన్యూ కాగలుగుతాడని అడుగుతున్నాను. శాసన సభ్యుడు కూడా అక్కడ ఎక్స్ అఫిషియో సభ్యునిగా వ్యవహరిస్తున్నాడు, జిల్లా పరిషత్తు చైర్మెన్ పదవి కూడా శాశ్వతి అవుతుందనే మీమాంస తెచ్చి ఈ విధంగా పొడిగించుకుంటూపోతున్నారు. ఇది సరైనది కాదు. ఇదే సూత్రం సమితి అధ్యక్షునికి ఎందుకు వర్తించదు? సమితికి అధ్యక్షునిగా ఎన్నికై ఆ పదవి కారణంగా ఎక్స్ అఫిషియోగా జిల్లా పరిషత్తు చైర్మెన్‌గా ఎన్నికై తరువాత సమితి అధ్యక్షునిగా రాజీనామా పెట్టినప్పుడు జిల్లా పరిషత్తు చైర్మెన్‌గా ఎట్లా కంటిన్యూ అవుతాడు? రేపు జూన్‌లోనో తరువాతనో శాసన సభ్యత్వం పోతే ఏ రీతిలో దీనిని తీసుకోవాలి? శాసన సభ్యుడు ఏదైనా కమిటీకి సభ్యుడైతే శాసన సభ్యునిగా రాజీనామా ఇస్తున్నాడా అని. ద్రోణంరాజు సత్యనారాయణగారు చెప్పారు. శాసన సభ్యత్వానికి జిల్లా పరిషత్తు చైర్మెన్ సంబంధం లేదు. శాసన సభ్యత్వం రాజ్యాంగ సంబంధమైనది. జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు మన రాష్ట్రంలో చేసుకున్నవి. అవి కూడా రాజ్యాంగ సంబంధమైనవి అయితే ఎలక్షను కమిషను ఎన్నికలు జరిపించేది, ద్రోణంరాజుగారు వాదన కొరకు చెప్పారు తప్ప ఈ మీమాంసలో అంతకంటె ఏమీ లేదు. జిల్లా పరిషత్తు చైర్మెన్, పంచాయతీ సమితి అధ్యక్షుడు ఎజిక్యూటివ్ అధికారాలు కొన్ని ఉన్నాయి. పీపుల్స్ రిప్రెజెంటేషను చట్టం క్రింద ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అయే అవకాశం ఉంది, అందుచల్ల మెంబరుషిప్ పోతుంది అన్నారు ఈ కారణాలన్నీ ఇప్పుడు ఎందుకు వస్తున్నాయి? ఇదంతా కొంతమందిని అధికారంలో కొనసాగేట్లు చేయడానికి చేస్తున్న ప్రయత్నం తప్ప మరేమి కాదు. సమితి ఎన్నికలు జరిగేటప్పుడు జిల్లా పరిషత్తు ఎన్నికలు ఎట్లా జరపాలనే విషయమై ముందు చూపు లేదు. సమితి ఎన్నికలైన తరువాత అందరూ కూర్చుని బేరీజు వేసుకుని డైరెక్టు ఎన్నికలు పెట్టాలా వద్దని నిర్ణయానికి వచ్చారు. సమితి ఎన్నికలతో పాటు జిల్లా పరిషత్తు ఎన్నికల పాలసీ నిర్ణయం కావలసి ఉంది. కాని ఆ విధంగా చేయలేదు. రోజు రోజుకు పద్ధతి మార్చుకుంటూ వచ్చారు. రేపు పదవి పోతుంది అనగా దానికి రాజీనామా ఇచ్చి రెండవ దానిని కంటిన్యూ చేసుకునే ప్రమాదం ఉంది. ప్రస్తుత మంత్రిగారు క్రొత్తగా వచ్చారు. ఈ ఆర్డినెన్సు వాతి కాలంలో వచ్చింది కాదు, శ్రీనివాసులురెడ్డిగారి కాలంలో వచ్చింది దానిని వీరెందుకు మోసుకు రావడం? ఈ మంచి చెడ్డలు ఆలోచించి చేస్తే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటస్వామయ్య :- అధ్యక్షా, అసలు ఒక విషయం మరచిపోతున్నారు ఈ నాడు ప్రవేశ పెట్టిన సవరణ శాశ్వతమైంది కాదు. టెంపరరీ మేజర్ మాత్రమే ఒకరికి రెండు పదవులెందుకు అంటున్నారు. సృష్టిలో అందరూ రెండు కాళ్ళు, రెండు చేతులతో వచ్చారు. రెండు పదవులు మాత్రము నిర్వహించ లేరా? అష్టావధానం, శతావధానం చేసే రోజులలో రెండు పదవులు నిర్వహింప లేరా? కాని ది

కాదు ప్రశ్న. ఈ సవరణ ఒక పరిమితమైన ఉద్దేశంతో తెచ్చినది. ఆరు నెలల టైం బదులు ఒక సంవత్సరం టైం ఇవ్వాలనేది. రాజ్యాంగం ప్రకారం కూడా ఒకరే శాసన సభ్యునిగాను పార్లమెంటు మెంబరుగాను ఎన్నికైతే రెండిటిలోను ఏదో ఒక దానిని ఉంచుకోడానికి కొంత టైం ఇస్తారు అదే విధంగా ఇక్కడ కూడా. ఐదు సంవత్సరాలు రెండు పదవులలోను ఉంటాడని చెప్పడం లేదు కొన్ని కారణాలవల్ల నిర్ణయం చేసుకోడానికి డిఫికల్టీ ఉండవచ్చు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :- ఐదు సంవత్సరాలు కూడా లిమిటెడ్ పీరీడే.

శ్రీ కె. వెంకటరామయ్య :- ఈ నాడు మనం యోచన చేస్తున్నది ఆరు నెలలు బదులు ఒక సంవత్సరం కాని ఐదు సంవత్సరాలు కాదు. ఒక లిమిటెడ్ పర్పస్ కోసం తెచ్చిన సవరణ కనుక దీనిని నేను సమర్థిస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) : అధ్యక్షా, ఈ బిల్లులో ప్రధానమైనవి రెండు అంశాలున్నాయి. ఒకటి పంచాయతీ సమితి అధ్యక్షునిగా ఉన్నవాడు జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ఉన్నవాడు శాసనసభ సభ్యునిగా కొనసాగవచ్చునా, లేదా అనేది. ఉండకూడదనేవారి ఉద్దేశం కూడా. వెంగళరావు కమిటీ సిఫార్సులు చూసినా నరసింహం కమిటీ సూచనలు చూసినా యాక్టులో వున్న ఒరిజినల్ ప్రొవిజను చూసినా, ప్రభుత్వ ధ్యేయం కూడా రెండు పదవులు ఒకరికి ఉండకూడదనే. కాని ఈ ప్రభుత్వానికి ఒక జాడ్యం ఉంది. వారి ధ్యేయానికి చేసే చర్యలకు ఎటు వంటి పొంతన ఉండదు. ఈ జాడ్యం వారిని పీడిస్తున్నది. ఇందువల్లనే ఈ సవరణ వస్తున్నది. చాలామంది సభ్యులు చెప్పారు. సమయం లేదు కనుక నేను తిరిగి వాటిని చెప్పకుండా కొద్దిగా చెబుతాను. ఒక వ్యక్తి శాసనసభ్యునిగా ఉన్నప్పుడు జిల్లా పరిషత్తుకు ఎక్స్ అఫీషియో మెంబరు అవుతాడు. అక్కడ జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా ఎన్నుకోబడతాడు. శాసనసభ్యత్వం టరం అయి పోయిన తరువాత కూడా జిల్లా పరిషత్తుకు చైర్మన్‌గా ఎన్నుకోబడ్డాడు కనుక ఆ పదవిలో కొనసాగుతాడు, శాసనసభ్యునిగా లేనప్పటికి. అంటే ఇంతకంటె ఫ్రాజేజియస్. ఎబ్‌నార్మల్స్, అబ్‌నార్మల్ ఫీచర్ మరొకటి ఉండదు. It is in contravention of all cannons of legislation. శాసనసభ్యునిగా ఉన్నవాడు సినేటు సభ్యుడైతే సిండికేటు సభ్యుడైతే శాసనసభ్యత్వం పోగానే వెంటనే ఆ సభ్యత్వం కూడా పోతుంది. ఇక్కడ శాసనసభ్యత్వం పోయినా అక్కడ చైర్మన్‌గా కంటిన్యూ అవుతాడు. జూనులోనో తరువాతనో ఎన్నికలు వస్తాయి. చాలా మంది ఓడి పోతారు అనుకోండి, వారు ప్రత్యేకించి ఓడిపోతారు అనుకోండి.

7-40 P. M.

Mr. Deputy S peaker : How can you prophecy ?

Sri S. Jaipal Reddy : I am a Cassendra. Cassendra had a gift and curse. She could predict correctly but the curse was nobody was to believe her. So, I am a Cassandra. I have a gift of telling correctly and I have a curse of not being believed.

Sri A. Madan Mohan : Congressman is like lord Apollo.

Sri S. Jaipal Reddy : Mr. Madan Mohan, after he become the Leader of the House, he has developed optical delusions.

In my view, it is a piece of Legislation against all principles of natural justice.

అధ్యక్షా, ఎం. ఎల్. ఏ. గా వున్న ద్రోణంరాజు సత్యనారాయణగారు ఒక వేళ మరల ఎన్నికలలో ఓడిపోయినా పరిషత్తు చైర్మన్‌గా కంటిన్యూ అవుతారు. పంచాయత్ సంస్థలలో వున్న పదవులకు, కాసన సభ సభ్యత్వానికి చాల వ్యత్యాసము వుంది. యానాదిరెడ్డిగారు ఎం.ఎల్.ఏ గా వుండి సమితి అధ్యక్ష పదవికి పోటీచేసి ఓడిపోయారు. అక్కడ ఓడిపోయినా ఎం.ఎల్.ఏ గా వున్నారు కనుక సరిపోయింది. చైర్మన్‌గా వుంటూ ఎం.ఎల్.ఏ గా ఓడిపోయారు అనుకోండి అప్పుడు అంతకంటె ఎట్రాషన్ ఏమి వుంటుంది ? ఇప్పుడు ఎం.ఎల్.ఏ గా 1983 వరకు అంటారు. ఇప్పుడు జిల్లాపరిషత్తు అధ్యక్షుడిగా ఎన్నుకోబడి మరల ఎన్నికలలో ఎం. ఎల్.ఏగా గెలవకపోయినా మిగతా మూడున్నర సంవత్సరాలు చైర్మన్‌గా వుంటారు. అది చాలా ఘోరమైన విషయము. చాలా అన్యాయము. రామ భూపాలరెడ్డిగారు చాల సాత్వికుడు. వారే యింత అన్యాయముగా ఈ బిల్లును ఎందుకు ప్రవేశపెడుతున్నారో అర్థము కావడములేదు. **He has no option n the matter** వారు కాంగ్రెసు (ఐ) లోకి వెళ్ళారు అంటే **he becomes a bonded labour and political beggars; he has no option on choice** నేను ఘంటాపథముగా చెబుతున్నాను. అక్కడ కూర్చొన్న ప్రతివారు మదన్ మోహన్‌గారు కాని, కోన ప్రభాకరరావుకాని వారికి అంతరాత్మ అంటూ వుంటే చెప్పమనండి. **Whether it is illegal or not it is outrageously involved** ఇంతవరకు ఉపన్యాసము చేసిన ద్రోణంరాజు సత్యనారాయణ గారిని సమాధానము చెప్పమనండి. సమాధానము లేదుకనుకనే వెళ్ళిపోయివుంటారు.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి : జైపాల్ రెడ్డిగారు యిటువైపున వున్నపుడు ఆ మాటలు లేవు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి : ఆ వైపున వున్నప్పుడు కూడ సంస్కరించటానికి విఫలుడనై ఇటువైపుకు వచ్చాను.ఎటువైపున వున్నా **I have got a conscious but not as Congress (I) I have got a keen and elean complex.**

శ్రీ కె. బాపిరాజు : అది మేము చెప్పాలి. ఎగ్జామినేషన్ వ్రాసినప్పుడు కరెక్ట్ చేసేవాడు మార్కులు యిస్తాడు. వ్రాసినవారే మార్కులు యిచ్చుకొంటే సెంట్ పర్సెంట్ యిస్తారు.

శ్రీ జైపాల్ రెడ్డి : కేన్స్ అనే శాస్త్రజ్ఞుడు ఎగ్జామినేషన్ ఫెయిల్ అవుతాడు. తాను వ్రాసిన పేపరు ఎగ్జామినర్ చదవలేదు కాబట్టి పరీక్ష ఫెయిల్ అయినట్లు కేన్స్

చెప్పారు. I am like Keynes in the house. What I say is much beyond your compfehension.

శ్రీ కె. బాపిరాజు : క్వాలిఫైడ్ ఎగ్జామినర్‌కి యిచ్చివుంటే.....

శ్రీ ఎం. ఓంకార్ : అసలు పరీక్షలు లేకుండా చేయాలని మన విద్యాశాఖా మాత్యులు అంటున్నారు.

శ్రీ కె. బాపిరాజు : జైపాల్‌రెడ్డిగారు అంటే మాకు గౌరవం వుంది. చంటి పిల్లలతో మాట్లాడినట్లు మాట్లాడవద్దని కోరుతున్నాను; కొంచెము గౌరవముగా మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి : బాపిరాజుగారు స్వతంత్ర సభ్యునిగా ఎన్నికై అస్వతంత్రుడైనందుకు బాధపడుతున్నాను. He was elected as Independent and has become dependent.

శ్రీ కె. బాపిరాజు : నేను ఇండిపెండెంటుగా గెలిచినా అప్పుడు, ఇప్పుడూ ఇందిరాగాంధిగారి విధానాలనే చెబుతున్నాను. మా పార్టికో ఎటువంటి కన్‌ఫ్యూజన్ తీసుకురావద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి: వారి స్పష్టీకరణవల్ల వారు ఎంత డిపెండెంటో తెలిసి పోయింది. అందువల్ల ఎక్స్ ఆఫిషియో కెపాసిటీగా ఈ టరమ్ తరువాత కంటిన్యూ చేయాలనే ప్రొవిజన్‌ని విత్‌డ్రా చేసుకోవాలని మనవిచేస్తున్నాను. ఆ తరువాత పరిషత్సభ్యులతో కాని పంచాయతీ రంగములో వున్న నిపుణులతో గాని మంచి చెడ్డలను సంప్రతించండి. ఇంత తొందరపడి ఇటువంటి బిల్లును ప్రవేశపెట్టడం న్యాయముకాదు. రామభూపాలరెడ్డిగారు నైతికమైన స్థైర్యాన్ని ప్రదర్శించి నిర్ణయము తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. రామారావు : శాసనసభ్యులు 6 మాసాలవరకు పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తు సమావేశాలకు హాజరుకాకపోతే వారి సభ్యత్వము వుండే నిర్ణయము చాల సముచితమైనది. శాసనసభ్యులకు అనేక కార్యక్రమాలు వుంటాయి. అనేక కమిటీలలో సభ్యులుగా వుంటారు. ఆ పరిస్థితులలో పరిషత్తు, సమితి సమావేశాలకు హాజరుకాలేకపోవచ్చును. ఇది చాల మంచిది కాబట్టి నేను ఈ సవరణను బలపరుస్తున్నాను. ఎం.ఎల్.ఏ.గా వున్నవారు జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా ఎన్నికాయిన 15 రోజుల లోపల రాజీనామా చెయ్యాలని చెప్పేది వుంది. శాసన సభ్యులు జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా కొనసాగే అవకాశము వున్నప్పుడు, సమితి అధ్యక్షుడుగా కూడ ఎందుకు కొనసాగకూడదు? సమితి అధ్యక్షుడు జిల్లాపరిషత్తు అధ్యక్షుడైతే సమితి అధ్యక్షుడిగాను, జిల్లా పరిషత్తు అధ్యక్షుడిగాను కొనసాగే అవకాశాన్ని ఎందుకు పొందుపరచ లేదో నాకు అర్థము కావడములేదు. ఈ కారణములవల్ల చాలమంది సమితి చైర్మన్‌లు ఒక పదవికి రాజీనామా చేసిన విషయము వుంది. ద్వంద్వ పద్ధతిగా వుంది. అందువల్ల

దీనిని మరొకసారి పరిశీలిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. పంచాయతీ సంస్థలకు ఎన్నికలు జరిపారు. ప్రతిపక్షాలవారు అనవచ్చు. "మీరు ఎన్నికలంటే భయపడుతున్నారు" అని ఆన్నారు. ఎన్నికలలో గెలిచినవారు అందరూ మా వారు అనడము జరిగింది అనుకోండి. దానిని తప్పు అనడంలేదు. సమితి అధ్యక్షులుగా గెలిచిన తరువాత కాంగ్రెస్ ఐ గెలిచింది కాబట్టి అందరూ మావారు అనడం జరిగింది. అందువల్ల ఎన్నికలంటే కాంగ్రెసువారు భయపడుతున్నారు అని ప్రతిపక్షమువారు అనడము సమంజసము కాదు. శాసనసభ్యుడు జిల్లాపరిషత్తు అధ్యక్షునిగా కొనసాగే అవకాశమును యిచ్చినపుడు సమితి అధ్యక్షులకు కూడ యివ్వాలని, దీనిని ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ వి. రంగారావు: అధ్యక్షా, ఒకసారి జిల్లా పరిషత్తు అధ్యక్షుడిగా ఎన్నికైనపుడు అతనికి 5 సంవత్సరాల లైఫ్ వుంటుంది. వారే ఎం.ఎల్.ఏ గా కంటిన్యూ చేయడమువల్ల 4 X 5 సంవత్సరాలు వుండే అవకాశాన్ని కోల్పోతున్నారు. ప్రభుత్వం ఈ సవరణలు తుంపులు, తుంపులుగా తీసుకొనిరావడం బాగాలేదు. ఒకసారి ఎన్నికయినతరువాత రెండు పదవులు వుంచుకోవచ్చునని అనే నిర్ణయానికి వస్తే రండి, తప్పులేదు. కాని ఎం. ఎల్.ఏ గా వున్న వారు ఆ పదవిపోయినా జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా వుండడము న్యాయముకాదు ఏదో పదవిలోవుండాలంటే అది స్పష్టముగా చెప్పండి. ఈ విధంగా నిర్ణయము తీసుకొనేవానికి సమయాన్ని పొడిగించుకొంటూ పోవడము అర్థము కాకుండావుంది. ఏదైనా స్పష్టముగా తెలియ చేయాలని మనవి చేస్తున్నాను. సమయానుకూలముగా చెప్పవద్దని మనవిచేస్తున్నాను.

7-50 P. M.

శ్రీ సిహెచ్. రామమూపాల్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు 2,3 పాయింట్స్ చెప్పారు. ఈ ఆర్డినెన్సు ఎందుకు జారీ చేశారు? ఎప్పుడుపడితే అప్పుడు ఆర్డినెన్సులు జారీచేస్తున్నారు అన్నారు. నేను ఈ ఆర్డినెన్సువరకు పరిమితమయి చెబుతాను. ఇది జనవరి 7న జారీ చేయబడింది. అప్పుడు శాసనమండలి సమావేశములో లేదు. కనుక ఈ ఆర్డినెన్సు జారీ చేయబడింది. నెలలోపల బిల్లుగా తీసుకుచ్చాము. జనవరి 8వ తేదీతో చైము అయిపోతూవుండుటవల్ల 7వ తేదీన ఆర్డినెన్సును తీసుకురావలసిన అవసరం ఏర్పడింది. ఇష్టము వచ్చినట్లు జారీచేస్తున్నారనే అభిప్రాయము వారికి ఎందుకు కలిగినదో అర్థము కావడములేదు. రాజీనామా చేస్తే ఎన్నికలలోగెలవలేరు, రాజకీయ సంక్షోభము వస్తుందిఅని విఠలరెడ్డిగారు అంటున్నారు. దానికి దీనికి సంబంధములేదు. 6నెలల చైమును ఒక సంవత్సరంపరకు ఎక్స్‌టెండ్ చేయడము వరకే పరిమితమైనది కాని ఎలక్షన్స్‌కి, రాజకీయాలకు సంబంధములేదు. శాసన సభ్యులుగా వున్నవారు నిర్ణయించుకోడానికి అవకాశము యివ్వడం అవసరమని ఈవిధంగా చైమును ఎక్స్‌టెండ్ చేయడము తప్ప రాజకీయదురుద్దేశ్యము ఏమి లేదని మనవిచేస్తున్నాను. ఒకరికి రెండుపదవులు వుండకూడదు అని వారు అంటున్నారు. మా అభిప్రాయము కూడ అదే అందుచేతనే 6 నెలలనుంచి 1 సంవత్సరము వరకు

ఎక్స్‌టెండ్ చేయడంజరిగింది. రెండు పదవులు ఒకరికే యివ్వాలనేది ప్రభుత్వ అభిమతము కాదు. వారు నిర్ణయం తీసుకొనటానికి వ్రాసు యివ్వడమే తప్ప మరొకటి కాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి: ఆలోచన ఒకటి, చెప్పడము ఒకటి, చేయడము ఇంకొకటి.

శ్రీ సిహెచ్. రామభూపాలరెడ్డి: వ్రాసు పొడిగించడము తప్ప వేరే ఆలోచన ఏమీ లేదు. రెండు పదవులు ఒకరికే యివ్వాలనిలేదు. 180మందిలో 11 మంది 2పదవులలో వుంటే మాత్రము ఏమవుతుంది?

శ్రీ ఎం. ఓంకార్: క్లాజు 2లో 6 నెలలకు బదులు 1 సంవత్సరం అన్నారు. కాని క్లాజు 4లో ఒక ప్రొవిజో చేరుస్తున్నారు.

"But a Member of either House of the State Legislature or of Parliament elected as Chairman shall, not withstanding that he ceases to be such Member, be an ex-officio member of the Zilla Parishad for purposes of this Act, by virtue of his office as such Chairman and shall be entitled to vote at the meetings of the Zilla Parishad" దీని భావము ఏమిటి ఈ రెండింటికి పొంతన వున్నదా?

Sri Ch. Ram Bhupal Reddy: It applies only to a particular period.

Sri M. Omkar: Throughout the period of Chairmanship continues to entitle to vote also, and power is conferred in this House.

Sri Ch. Ram Bhupal Reddy: He has been elected and occupying as Chairman..

Sri M. Omkar: By virtue of a Legislator, he has been elected to the post of Chairman of the Z. P., After he ceases to be a Legislator, what is his position? When you are giving the time or extending the life for five years, automatically it applies or it implies that the Legislator, at a time can hold two posts and whichever is higher, whichever is longer period, it is applicable.

స్పష్టముగా వున్న తరువాత వ్యాఖ్యానము యింకొకటి యిస్తే ఏమిచెప్పాలి?

Sri Ch. Ram Bhupal Reddy: Sir, there are two forums here. This amendment is consequential to-ceases to be a M. L. A. either by ..resignation or otherwise.

Sri M. Omkar: Sir, it is clear here..But a Member of either Houses of the State Legislature or of Parliament elected as Chair-

man shall notwithstanding that he ceases to be such Member, be an ex-officio member of the Zilla Parishsd. Here, it is "he ceases to be such member." It is clear. Being an ex-officio member of the Z.P., for purposes of this Act, by virtue of his office as Chairman shall be entitled to vote at the meeting of the Z. P..

Sri Ch. Ram Bhupal Reddy : Sir, it is only a proviso and it is only limited to that particular time.

Sri M. Omkar : Sir, the proviso is the part of the Act..

Sri A. Madan Mohan : Sir, in the emotion that is prevailing in the House, Probably Mr. Omkar, an experienced legislator, is forgetting the whole purpose of this Bill; the purpose is only to extend for a period of 6 months. When it is specific that it is being extended for a particular time, for him to assume that a person even if he ceases to be a Member of either House or Parliament will continue as Chairman of Zilla Parishad or Samithi President, is something inconceivable by any stretch of imagination.

Sri S. Jaipal Reddy : I have caught Mr. Madan Mohan on his right foot - not on the wrong foot ! వారు ప్రవేశపెట్టిన బిల్లును చదువుమని కోరుతున్నాను. For once his conscience came into play by mistake-

దానిలో ఏమేమి వుందంటే ఆరు నెలల నుండి సంవత్సరం పొడిగించటం లేకపోతే సంవత్సరం కాదు, మొత్తం కాలం వుండడం అదొక పద్ధతి

That is one formulation; we are referring to a different formulation contained in this Bill - దేమంటే సంవత్సరం తరువాత అతను ఎం. ఎల్ ఏ. కు రాజీనామాయిచ్చినప్పటికి లేక ఆ సంవత్సరం లోపల ఎన్నికలు జరిగి ఓడిపోయినప్పటికి ఎం. ఎల్ ఏ గా లేనప్పటికీ ఎక్స్ అఫిషియో సభ్యుడిగా లేనప్పటికీ, మిగతాకాలం, మొత్తం చైర్మన్‌గా వుంటాడు. మంత్రిగారు సభానాయకులు చెప్పారు, అనూహ్యం దురూహ్యం ఏమిటీ, ఘోరమైన దురంతాలు యీ ప్రభుత్వం చేస్తున్నట్లు సభానాయకులు ఒప్పుకుంటున్నారు.

శ్రీ యం. ఓంకార్ : నేను అడిగిన దానికి సమాధానం చెప్పలేదు. వారి వైపు కాంగ్రెస్ నాయకులు ఎడ్వోకేట్స్ వున్నారు. వెంకటరామయ్య సమర సింహారెడ్డిగార్లు వున్నారు, ఆ అడ్వోకేట్స్‌ను చెప్పమనండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: మంత్రిగారు మమ్మల్ను కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు, ముఖ్యంగా లీడరు ఆఫ్ ది హౌస్ కన్‌ఫ్యూజన్‌లో పెట్టారు ఆ ప్రొవిజను చదవమనండి క్లియరుగా వుంది. దురదృష్టవశాత్తు జూన్‌లో ఏలక్షన్సు వస్తే సంవత్సరం టర్మ్ వుండదు, అయినా జూన్ అయిన తరువాత కూడ అతను జిల్లా పరిషత్తు చైర్మన్‌గా కంటిన్యూ అవుతాడు

మిట్టరు డిప్యూటీ స్పీకరు : బిల్లులో వుంది ఏమంటే, "కాని, అధ్యక్షుడుగా ఎన్నికైన రాష్ట్ర శాసనమండలి లేక పార్లమెంటు ఉభయ సభలలో ఏదో ఒక సభ సభ్యుడు, అట్టి సభ్యుడుగా వుండుట విరమించినప్పటికిని, అట్టి అధ్యక్షుడుగా తన పదవి మూలముగా యీ చట్టపు కార్యముల నిమిత్తం జిల్లాపరిషత్తు పదవిరీత్యా సభ్యుడుగా వుండవలెను. జిల్లా పరిషత్తు సమావేశములో ఓటు చేయుటకు హక్కు కలిగియుండవలెను."

Sri S. Jaipal Reddy : We are concerned about the fundamental principles of legislation and not about the fate of the 11 legislators belonging to the ruling party. There is a fundamental principle involved here. 8 P. M.

Sri A. Madan Mohan : There is nothing like Mr. Jaipal Reddy catching me on the right foot or wrong foot. I would like to explain - I submit to the House through you that when a Samithi President gets elected ....

(Interruptions)

Sri A. Madan Mohan : I request the members to bear with me.

Sri S. Jaipal Reddy : Provided you allow discussion.

Sri A. Madan Mohan : It is only a statement of fact I will explain. Just as a Samithi President when he gets elected as President, Panchayat Samithi and when he contests to the post of Chairman, Zilla Parishad, the movement he is elected as Chairman, Zilla Parishad he ceases to be the President of Panchayat Samithi – yet he continues as Zilla Parishad Chairman – on the same analogy, if a member of the Legislative Assembly or a member of the Legislative Council or a member of Parliment, when once he gets elected as a Samithi President or Chairman, Zilla Parishad by virtue of his being a member of the Legislative Assembly or Council or member of Parliment, irrespective of the fact whether he continues as member of the Legislative Assembly, he continues as Zilla Parishad Chairman. When this facility is extended in cases or the Samithi President and to his getting elected as Chairman, Zilla Parishad, I don't think there is something extraordinary that is being put here if the same facility is extended to a member of the Legislative Assemble or Council or member of Parliament. He cannot continue in both the posts.

Mr. Deputy Spekar : What Mr. Jaipal Reddy says is when he is not elected as member of the Legislature, then ipso facto he cannot continue.

Sri A. Madan Mohan : But a person when once he gets elected as Chairman, Zilla Parishad, cannot again contest for the post of President, Panchayat Samithi by direct election again; he cannot contest. You try to appreciate the analogy. It is similar;

it is not on a different footing. The Panchayat Samithi President also gets elected directly by the people as much as a member of the Legislative Assembly or Council or Parliament gets elected directly by the people. When the President, Panchayat Samithi contests for the post of Chairman, Zilla Parishad and when once he becomes Chairman, he ceases to be President, Panchayat Samithi. The President, Panchayat Samithi in his position as Chairman, Zilla Parishad is not being asked to go to the people directly again to get himself elected again by the people, So much so, a member of the Legislative Assembly....

Sri S. Jaipal Reddy : As I predicted correctly, the Minister has passed from his right foot to the wrong foot. First of all it was he who said that this position was inconceivable. Now with reference to the position of the Samithi President, he would like to defend the indefensible. He is a clever lawyer, but he is arguing on both sides. We must remember that the office of the Samithi President is an integral part of the institution of Panchayati Raj while the office of a legislator is alien to the organisation of Panchayat Raj. A legislator or a member of Parliament is not an integral part of the institution of Panchayat Raj His is merely accommodated in the Zilla Parishad and Panchayat Samithi as a member. He says – when a Samithi President gets elected as Chairman, he resigns as Samithi President and he would continue to be Chairman and why not the same analogy be made applicable and why not the same facility be extended - that was the crux of his logic. The point is the term of Samithi President and the term of Zilla Parishad Chairman are co-terminous.

Sri B. T. L N. Choudary : It is not co-terminous.

Sri S. Jaipal Reddy: It is 5 years. At any rate the term of the Sumithi President and the term of the Chairman Zilla Parishad almost start at the same time–they are for 5 years. The term of legislators is also 5 years but it does not start at the same time as that of Zilla Parishad Chairman. Therefore this analogy is wrong on two counts. Firstly, the office of the legisiator in not an integral part of the institution or Panchayat Raj as the office of Panchayat Samithi President. Secondly the term of Samithi President is the same and co-terminous with that of Zilla Parishad Chairman. It is not so in the case of a legislator, Therefore the Minister for Law should answer these two points.

8-10 P, M.

శ్రీ ఎం. ఓంకార్ : ఒక విషయం మీ ద్వారా గౌరవనీయులైన మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. కాంగ్రెస్-ఐ పార్టీ వైపున అనుభజ్ఞులైన అడ్వకేట్సు ఉన్నారు. క్లాజు 2, క్లాజు 4 – రెండూ కలిపి చూడాలి. దానితోబాటు ఆబ్జెక్సు అండ్ రీజన్సును కూడా కలిపి చూడండి. క్లాజు 2లో ఏమి అంటున్నారు? చైర్మన్‌గా ఒక శాసనసభ సభ్యుడు కాని పార్లమెంటు సభ్యుడు కాని ఎన్నుకోబడిన తరువాత ఆయన 6 మాసాల లోపల రాజీనామా ఇవ్వాలని ఇదివరకు ఉన్నదానిని ఇప్పుడు ఒక సంవత్సరానికి పొడిగించారు. అది ఒక భాగం. మీరు ఆ తరువాత

ఏమి చేస్తున్నారు ? క్లాజు 4లో ఆ రకంగా పొడిగిస్తూ ఇంకొక మాట అన్నారు. ఆయనకు శాసనసభ సభ్యుడుగా కాని పార్లమెంటు సభ్యుడుగా కాని, ఆ పదవి పోయిన పక్షంలో - సీజెస్ ఉంటున్నారు. సీజెస్ అన్నప్పుడు ఎప్పుడు సీజ్ అవుతాడు. రాజీనామా ఇచ్చినపుడు సీజ్ అవుతాడు ఆయన ఎక్స్ అఫిషియో హోదాలో చైర్మన్‌గా ఎన్నుకోబడ్డాడు కనుక శాసనసభ సభ్యత్వం కాని పార్లమెంటు సభ్యత్వం కాని రద్దు అయినప్పుడు ఎక్స్ అఫిషియో సభ్యత్వం కూడా పోతుంది. శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడమనే సమస్య ఈ కాంటెక్స్టు మొత్తంచూస్తే ఉత్పన్నం కాదు. ఆయన యొక్క శాసనసభ సభ్యత్వం కాని పార్లమెంటు సభ్యత్వంకాని పూర్తి అయిన తరువాత ఆయన ఎక్స్ అఫిషియో మెంబరుగా ఉండకుండా పోతున్నాడు. పోయిన పక్షంలో వెంటనే చైర్మన్‌గా కొనసాగుతాడు అనేది క్లాజు 4లో ఉంది. ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సులో లాస్ట్ బట్ వన్ పేరాలో చూడండి.

"Incidentally it has been decided to continue a Member of either House of the State Legislature or of Parliament elected as Chairman, as an ex-officio member of the Zilla Parishad, by virtue of his office as Chairman." అది ఇక్కడ ఎందుకు పెట్టారు? క్లాజు 4కు అడిషనల్ ప్రోవిజో పెట్టారు. **"but a Member of either House of the State Legislature or of Parliament elected as Chairman shall, notwithstanding that he ceases to be such Member, be an ex-officio member of the Zilla Pariahad for purposes of this Act, by virtue of his office as such chairman and shall be entitled to vote at the meetings of the Zilla Parishad."**

ఈ రెండింటికి అర్థం ఏమిటి ? మీరు ఒకవైపున రాజీనామా ఇచ్చే గడువును 6 మాసాల నుంచి సంవత్సరానికి పొడిగిస్తున్నారు. ఇంకొకవైపున ఆయన సభ్యత్వం కోల్పోయినా కూడా చైర్మన్‌గా కొనసాగవచ్చునని అంటున్నారు. అంతకుముందు శాసనసభ సభ్యుడిగా ఎక్స్ అఫిషియో మెంబరుగా చైర్మన్‌గా ఎలక్టు అవుతున్నాడు. శాసనసభ సభ్యత్వం పోయిన తరువాత చైర్మన్‌గా ఎక్స్ అఫిషియో మెంబరుగా కంటిన్యూ అవుతున్నాడు. దీనికి ఎట్లాగ వాఖ్యానం చెబుతారో చెప్పండి. ఇది పరస్పర విరుద్ధంగా ఉంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు : మిత్రులు తీసుకొనివచ్చిన పాయింటు ఆఫ్ ఆర్డరు మీద నేను మాట్లాడుతున్నాను. ఈ చట్టం ఈ శాసనసభలో ఆమోదిస్తే ఈ శాసనసభయొక్క పొన్నత్వానికి భంగకరమని నా భయం. నాకు తెలిసినంత వరకు గత 30 సంవత్సరాలలో ఇంత అర్థరహితమైన చట్టాన్ని శాసనసభ ఆమోదించి ఉండలేదు. శాసనసభ సభ్యునికి కాని రాజ్యసభ సభ్యునికి కాని పార్లమెంటు సభ్యునికి కాని ఆ హోదాలు, అర్హతలు ఇచ్చి ఉన్నారు. ఆ హోదా ఉన్నంత కాలం ఆ అర్హతలు అనుభవించే అధికారం ఇచ్చారు. కాని ఎప్పుడైతే అది సీజ్ అవుతాడో అప్పుడు ఆటోమాటిక్‌గా ఫీజ్ అయిపోతాడు. చనిపోయిన మనిషిలో తిరిగి ప్రాణాన్ని ప్రసాదింపజేసేటటువంటి లెజిస్లేషను ఇది.

You know, sir, a legislation which is coloured and which is purposefully intended to mislead the whole direction of law against natural justice is a scrap which should be thrown here and now. t is unconstitutional, unnatural and immoral and it should never be allowed to be passed by this House.

ఈ రోజున మేము ఈ శాసనసభలో ఇటువంటి అర్ధరహితమైన, చరిత్రలో ఎక్కడా ఎన్నడూ జరుగనటువంటి శాసనాన్ని ఆమోదిస్తే ఇంతకన్నా దౌర్భాగ్యం మరొకటి ఉండదు. ప్రజలచే ప్రాణం పొందపలసిన వారికి దొంగ ప్రాణం పోసినట్లు చేయడం అవుతుంది. దేశంలోని ఏ న్యాయమూర్తి అయినా దీనిని చూడగానే కొట్టి పారవేస్తారు. అటువంటి శాసనాన్ని చేయడంలో మేము బాధ్యత తీసుకోదలచుకోలేదు. కనుక మంత్రిగారు తిరిగి లా డిపార్టుమెంటుతో సంపదించి, మళ్ళీ పార్టితో ఆలోచించుకొని పార్టి గౌరవాన్ని కాపాడుకునే పద్ధతిలో ప్రయత్నం చేసుకుంటే మేము సమయం ఇస్తాము. దీని అమోదానికి మేము ఇక్కడ కూర్చోదలచుకోలేదు కనుక దీనిని మంత్రిగారు విత్ డ్రా చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు : నేను ఒక మాట చెబుతాను. వారికి రెండు అధికారాలు ఇవ్వాలని మా ఇంటెన్షన్ అని ప్రభుత్వం స్పష్టంగా చెప్పి ఉంటే ఈ తగాదా ఉండేది కాదు. శ్రీ ఓంకార్‌గారు అన్ని విషయాలు సవివరంగా చెప్పారు. ఈ రెండు అధికారాలు ఒకే వ్యక్తికి కట్టబెట్టడం మా ఉద్దేశం అని స్పష్టంగా చెప్పడానికి వారు సిద్ధపడకుండా ఈ విధంగా హౌసును మిస్‌లీడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అందుచేత ఈ రెండు అధికారాలు వానికి కట్టబెట్టడమే మా ఉద్దేశం అని వారు చెప్పి ఉంటే న్యాయంగా ఉండేదని మనవిచేస్తున్నాను. అది అయినా చెప్పండి లేకపోతే దీనిని అయినా విత్ డ్రా చేసుకోండని మనవిచేస్తున్నాను.

Sri S. Jaipal Reddy : It is not correct for the Government to stand on considerations of prestige on a vital, moral and legislative issue like this. The Government can always say that it would take more time to consider the issue and it would again come forward with a Bill. At this stage, Sri Kona Prabhakara Rao who is a seasoned parliamentarian and who is also present in the House may also intervene and help towards a solution. I know his political weight–nobody can have that in the Congress-I.

శ్రీ సి. జంగారెడ్డి : అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో స్పష్టంగా ఉంది. శివ పేరాలో ఉంది. అధ్యక్షుడుగా ఎన్నికయిన రాష్ట్ర శాసన మండలి లేక పార్లమెంటు ఉభయ సభలలో ఏదో ఒక సభ సభ్యుని, అధ్యక్షుడుగా ఆయన పదవి అధికారమునుబట్టి జిల్లా పరిషత్తు పదవి రీత్యా సభ్యుడుగా కొనసాగించుటకు కూడా నిర్ణయించబడింది.

Mr. Deputy Speaker : I want this matter to be examined further and let the Government come forward again after re-examining.

Sri S. Jaipal Reddy : The legislative conscience of this House has been awakened.

Sri K. Venkataramaiah : Sir, clause 4 of the Bill says "In section 37 of the principal Act in sub-section (1) in the first proviso, for the words 'Six months', in the two places where they occur..." So, proviso is amended. When the proviso is amended, the other proviso is also to be amended.

Mr. Deputy Speaker : You say everything is in order, it is perfect and there is no defect in it. It should be re-examined. Though it is not included in the agenda for tomorrow, I will see that it is taken up tomorrow.

Sri A. Madan Mohan : Let us not hustle it. Though from the legislative point it is perfect; from the legal point, to what extent it is reasonoble is the matter. We require sufficient time.

Mr. Deputy Speaker : We will discuss it in the Business Advisory Committee and bring it once again. Now the House stands adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned to meet again at 8.30 a.m. on Thursday, the 18th March, 1982)